PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 58 | విజయవాడ, శనివారం 28 సెప్టెంబర్ 2024 | 6 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 28 September 2024 | Rs

గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు రద్దు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామ, వార్డు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు చేసే విధానాన్ని ప్రభుత్వం రద్దు చేసింది. ఇందుకు సంబంధించి జిఓ ఎంఎస్ నెంబరు 206ను శుక్రవారం విడుదల చేసింది. సచివాలయం ఉద్యోగులను సబ్ రిజిస్ట్రార్లుగా నోటిఫై చేస్తూ గత ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అనేక గ్రామ, వార్డు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ లోప భూయిష్టంగా జరుగుతుందని ప్రభుత్వం భావించింది. ఈ నేపథ్యంలో గత ప్రభుత్వం విడుదల చేసిన, నోటిఫై చేసిన విధానానికి స్వస్తి పలికింది.

ఆడలి వ్యూ పాయింట్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్, ఎమ్మెల్యే జయకృష్ణ

కొత్త ఆదాయ మార్గాలు చెప్పండి

వివిధ శాఖలకు ప్రభుత్వ సూచన

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర ఖజానాకు వస్తున్న ఆదాయం చాలదని, మరిన్ని కొత్త మార్గాలు సూచించాలని వివిధ శాఖలను రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లు తెలిసింది. దీంతో వివిధ ఆదాయ వనరుల శాఖలు ఈ దిశలో కసరత్తు ప్రారంభించాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే రాష్ట్ర డైరక్టరేట్ ఆప్ రెవెన్యూ ఇంటిలిజెన్స్ ఆదాయాన్ని పెంచుకోవడానికి రూపాయికే కిలో బియ్యం పథకం స్థానంలో నగదు బదిలీ పథకాన్ని ప్రవేశపెట్టడంతో పాటు మరికొన్ని సూచనలు చేసింది. ఈ సూచనలు అమలు చేయడం ద్వారా కొంత మేర ఆదాయం పెరుగుతుందని ఆర్థికశాఖ వర్గాలు చెబుతున్నప్పటికీ, రాష్ట్ర అవసరాలకు ఆ మొత్తం కూడా చాలదన్న అభిప్రాయం ఆ శాఖ ఉన్నతాధికారుల్లో వ్యక్తమవుతోంది. ఇదే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడంతో వివిధ ఆదాయ వనరుల శాఖలకు ప్రభుత్వం నుండి తాజాగా ఆదేశాలు అందినట్లు సమాచారం. ఒకటవ తేది నుండి నూతన మద్యం విధానం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైన సంగతి తెలిసిందే. షాపుల సంఖ్య పెంచడంతో మద్యం విక్రయాల ద్వారా ఆదాయం గణనీయంగా పెరగనుంది. అయితే, ఎక్సైజ్ శాఖ ద్వారా సాధ్యమైనంత ఎక్కువ ఆదాయాన్ని ఖజానాకు జమ చేయాలని భావిస్తున్న ప్రభుత్వం ఆ శాఖను కూడా కొత్త మార్గాలపై దృష్టి సారించాలని కోరింది.

వాణిజ్య పన్నులు, రిజిస్ట్రేషన్లు, అటవీ, రవాణా వంటి శాఖలకు కూడా నూతన మార్గాలను అన్వేషించాలంటూ ప్రభుత్వం నుండి ఆదేశాలు అందినట్లు సమాచారం. దీంతో ఆ శాఖల ఉన్నతాధికారులు ఈ దిశలో దృష్టి సారించారు. మరోవైపు రెవెన్యూ ఇంటలిజెన్స్ ఇచ్చిన నివేదికలోని అంశాలతో పాటు, ఆదాయ వనరుల శాఖల నుంచి సూచనలు అందిన తరువాత ఆదాయ వనరులపై పెంపుపై పూర్తి స్థాయి సమీక్ష నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్ణయించినట్లు తెలిసింది. సాధ్యమైనంత త్వరలో ఈ సమావేశం ఉంటుందని భావిస్తున్నారు. ఈ సమావేశంలోనే ఆదాయం పెంపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందన్నది స్పష్టం కానుంది.

టూరిజం హబ్‌గా 'మన్యం'

ఆడలి వ్యూ పాయింట్ ప్రారంభోత్సవంలో కలెక్టర్

ప్రజాశక్తి- సీతంపేట (పార్వతీపురం మన్యం జిల్లా)

పార్వతీపురం మన్యం జిల్లాను టూరిజం హబ్‌గా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ అన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని సీతంపేట మండలంలోని ఆడలి వ్యూ పాయింట్‌ను శుక్రవారం ఆయన స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణతో కలిసి ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తామని, స్థానిక గిరిజన సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను పరిరక్షిస్తామని అన్నారు.

ప్రకృతిని ఆస్వాదించేందుకు ఆడాలి వద్ద ట్రెక్కింగ్, టెలిస్కోప్‌లు ఏర్పాటు చేస్తున్నామని, ఇక్కడ ఉండడానికి ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకోవచ్చని తెలిపారు. వచ్చే ఏడాది ప్రపంచ పర్యాటక దినోత్సవం నాటికి బెన్నరాయి వాటర్ ఫాల్స్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. అనంతరం స్థానిక ఎన్‌టిఆర్ అడ్వెంచర్ పార్క్‌లో ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక సంప్రదాయ ఆహారాలు, గిరిజన వాయిద్యాలు, పర్యాటక ప్రదేశాల ఫొటోలు తదితర ప్రదర్శనలతో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అనంతరం 5డి థియేటర్ ప్రారంభించి వీక్షించారు. గగన విహారయాత్రలో పయనించారు.

డిక్లరేషన్

ఇన్నేళ్లూ లేనిది ఇప్పుడే ఎందుకు?

- తిరుమల పర్యటన వాయిదా
- జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

'తొలిసారి ఎవరైనా వెళ్తుంటే ఇలా అడగొచ్చు. కానీ, జగన్ ఏమైనా కొత్తనా? వైఎస్ రాజశేఖర రెడ్డి ఏమైనా కొత్తనా? నా మతం ఏమిటో, కులం ఏమిటో రాష్ట్రంలో, దేశంలో తెలియదా? రాజశేఖరరెడ్డిగారు వరుసగా ఐదేళ్లు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆయన కొడుకునే కదా నేను. నా పాదయాత్ర మొదలు పెట్టే ముందు దర్శించుకున్నాను. పాదయాత్ర ముగిసిన తరువాతకూడా నడకమార్గంలో స్వామివారిని దర్శించుకున్న తరువాతే ఇంటికి వెళ్లాను. ఆ తరువాత సిఎంగా వరుసగా ఐదేళ్లు పట్టు వస్త్రాలు సమర్పించాను. ఇలా 10,11 సార్లు వెళ్లిన తరువాత, ఈ రోజు డిక్లరేషన్ అడగడం ఏమిటి? అడ్డుకుంటామంటూ నోటీసులు ఇవ్వడమేంటి?' అని వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం సాయంత్రం తాడేపల్లిలోని తన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక మాజీ ముఖ్యమంత్రికే ఇటువంటి పరిస్థితి ఏర్పడితే, సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే డిక్లరేషన్ అంశాన్ని ముందుకు తెచ్చారని చెప్పారు. అయితే, బాబు అనుకున్న విధంగా టాపిక్ డైవర్ట్ కాకూడదన్న ఉద్దేశ్యంతోనే తన తిరుమల పర్యటనను వాయిదా వేసుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. 'మా నాయకులు, ప్రజా ప్రతినిధులకు నోటీసులు ఇస్తున్నారు. హౌస్ అరెస్ట్‌లు చేస్తున్నారు. పక్క రాష్ట్రాల నుండి బిజెపి కార్యకర్తలను రప్పించి గొడవలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. అలా తాను చేసిన తప్పులను కప్పు పుచ్చుకునేందుకు చంద్రబాబు డైవర్ట్ చేస్తున్నారు' అని జగన్ చెప్పారు. తన మతం గురించి వివరణ ఇస్తూ 'నాలుగు గోడల మధ్య నేను బైబిల్ చదువుతాను. బయటకు వస్తే హిందూ సాంప్రదాయాలను అనుసరిస్తాను. గౌరవి స్తాను. ఇస్లాంను అనుసరిస్తాను. గౌరవిస్తాను. సిక్కిజ మ్‌ను అనుసరిస్తాను. గౌరవిస్తాను. నా మిగతా 2లో

జగన్ తిరుమల వెళితే ఇవ్వాల్సిందే

- విలేకరుల సమావేశంలో చంద్రబాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రతిపక్షనాయకుడు జగన్మోహన్‌రెడ్డి తిరుమల వెళ్లితే దేవాలయ సంప్రదాయం ప్రకారం డిక్లరేషన్ ఇవ్వాల్సిందేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శుక్రవారం యంత్రం రాష్ట్ర సచివాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుమల అంశంపై జగన్ చేసిన ఆరోపణలను ఖండించారు. గత ఐదేళ్లలో డిక్లరేషన్ ఇవ్వలేదని జగన్ చెప్పడం సంప్రదాయా లను, చట్టాన్ని ఉల్లం ఘించడమేనని అన్నారు. దీనికి ఆయన సమాధానం చెప్పుకోవాల్సి వస్తుందని తెలిపారు. అన్యమతస్తులు ఎవ్వరు తిరుమలకు వెళ్లినా డిక్లరేషన్ ఇవ్వడం సాంప్రదాయమని అన్నారు. జగన్‌కు కూడా అదే వర్తిస్తుందని చెప్పారు. 'ముఖ్యమంత్రిగా వెళ్తే ఎవ్వరూ ఏమీ అడగరు. అంతమాత్రాన అంగీకరించినట్లు కాదు. నిబంధనల ను పాటించడం బాధ్యత' అని అన్నారు. తనను తిరుమల వెళ్లనీయకుండా అడ్డుకుంటున్నా రన్న జగన్ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ జగన్‌ను తిరుమలకు వెళ్లవద్దని ఎవరూ చెప్పలేదని అన్నారు. ర్యాలీలు, జన సమీకరణలు చేయవద్దని, సాంప్రదాయాలు పాటిం చాలని మాత్రమే చెప్పామని తెలిపారు. తిరుమలకు వెళ్లవద్దంటూ జగన్‌కు పోలీసులు ఏమైనా నోటీసులు ఇచ్చారా? అని ఆయన ప్రశ్నించారు. ఇస్తే చూపిం చాలని అన్నారు. డిక్లరేషన్ ఇవ్వడం ఇష్టం లేకే జగన్ వెళ్లడం లేదన్నారు. గతంలో జమ్మూకాశ్మీర్ సిఎం వచ్చినప్పుడు డిక్లరేషన్ ఇచ్చివ వెళ్లారని పేర్కొన్నారు. 'మనది సెక్యులర్ దేశం. మత సామరస్యాన్ని కాపాడేందుకు కృషి చేయాలిగాని మనో భావాలు దెబ్బతీసేందుకు కాదు.' అని చంద్రబాబు అన్నారు.



మీరు ఎలా చెబుతారు?

. 'ఎఆర్ డెయిరి ఎనిమిది ట్యాంకర్లు పంపింది. వాటిలో నాలుగింటిని వాడారు. ఎక్కడ వాడారన్నది తరువాత. మిగిలిన నాలుగింటిలో నెయ్యిని టెస్ట్‌కు పంపారు. కల్తీ జరిగినట్లు వచ్చింది. వాటిని వెనక్కి పంపారు. నివేదిక ఇచ్చింది ఎన్‌డిడిబి, మేం కాదు. అంటే అర్థం ఏమిటి? వాడిన నెయ్యిలో మిగతా 5లో

వాచ్‌మెన్లపైకి రోడ్డు రోలర్

- అక్కడికక్కడే ఇద్దరూ మృతి

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి (చిత్తూరు జిల్లా)

కడు పేదరికంలో ఉన్న కుటుంబాలకు చెందిన ఇద్దరు యువకులు తమ ఊరికి సమీపంలోని రహదారి నిర్మాణ పని చేస్తున్న కంపెనీలో రాత్రి వాచ్‌మెన్‌గా పనికి చేరారు. పగటిపూట వారిలో ఒకరు వ్యవసాయ పనులు, ఇంకొకరు స్కూటర్ మెకానిక్ పనిచేస్తున్నారు. తమ కుటుంబాలకు ఆసరాగా ఉంటున్నారు. పని ప్రదేశంలో వారిని రోడ్ రోలర్ రూపంలో మృత్యువు కబళించింది. ఇందుకు సంబంధించి పోలీసుల కథనం ప్రకారం... చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలం తీర్థం గ్రామం వద్ద ఓ కంపెనీ రోడ్డు నిర్మాణ పనులు చేస్తోంది. అదే గ్రామానికి చెందిన అవివాహితులైన అష్రఫ్ (24), సాదిక్ (26) ఆ పనుల వద్ద నైట్ వాచ్‌మెన్లుగా ఏడాదిన్నరగా పనిచేస్తున్నారు. గురువారం రాత్రి ఎప్పటిలానే విధులకు వెళ్లారు. అర్ధరాత్రి రెండు గంటల వరకూ అక్కడి పరికరాలు, యంత్రాలు, పనులకు కాపలా ఉన్నారు. ఆ తర్వాత వారికి రెప్పలు వాలడంతో సమీపంలోని మట్టి దిబ్బ ప్రదేశంలో కునుకుతీశారు. లైట్ వెలుతురులో రోడ్డు పనులు చేస్తున్న రోడ్ రోలర్ అటుగా వచ్చింది. నిద్రిస్తున్న యువకులను గుర్తించని రోలర్ డ్రైవర్ వారిపైకి దూసుకెళ్లాడు. దీంతో, యువకులిద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. ఈ సమాచారం తెలుసుకున్న గ్రామస్తులు అక్కడకు చేరుకొని ఇద్దరి మృతదేహాలను చూసి గుండెలవిసేలా విలపించారు. కుటుంబాలకు చేదోడువాదోడు నిలిస్తూ అందరితో సఖ్యతగా ఉంటున్న యువకుల మృతితో గ్రామం శోకసంద్రమైంది. సంఘటనా స్థలానికి చేరుకున్న సిఐ మురళీమోహన్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదానికి కారణమైన రోడ్డు రోలర్

అష్రఫ్ (ఫైల్ పొటో)



సాదిక్ (ఫైల్ పొటో)

టిటిడి హైజాక్‌కు కేంద్రం కుట్ర

- మత రాజకీయాలను బిజెపి రెచ్చగొడుతోంది
- సిఎం, డిప్యూటీ సిఎం ప్రజా సమస్యలపై దృష్టిపెట్టాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

రాష్ట్ర స్థాయి రైతు సదస్సులో మాట్లాడుతున్న వి శ్రీనివాసరావు, వేదికపై వడ్డే శోభనాద్రీశ్వరరావు తదితరులు

ప్రజాశక్తి- ఏలూరు ప్రతినిధి

తిరుమల తిరుపతి దేవస్థానాన్ని (టిటిడిని) హైజాక్ చేసి తన గుప్పెట్లోకి తెచ్చుకునేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని, దీన్ని అడ్డుకోకపోతే భవిష్యత్తులో శ్రీశైలం, ద్వారకాతిరుమల, విజయవాడ కనకదుర్గ ఆలయాలతోపాటు రాష్ట్రంలోని అన్ని దేవాలయాలనూ తన వశం చేసుకుని పెత్తనం చేస్తుందని ఎపి రైతు సంఘం పూర్వ రాష్ట్ర కార్యదర్శి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.సూర్యనారాయణ అధ్యక్షతన ఏలూరు జిల్లా ద్వారకాతిరుమలలో రాష్ట్ర స్థాయి రైతు సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తొలిరోజు వి.శ్రీనివాసరావు హాజరై మాట్లాడారు. టిటిడిలో నెలకొన్న లడ్డూ సమస్య మతం రంగు పులుముకుని ఉన్మాదంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రులు తమ ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతుండగా, బిజెపి నాయకులు సిబిఐకి అప్పగించాలంటూ రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారని అన్నారు. రూ.వేల కోట్లు ఆదాయం వచ్చే టిటిడిని లాగేసుకోవాలని చూస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో కుంపటి రగిలించి మత రాజకీయాలు చేయాలని బిజెపి చూస్తోందన్నారు. పార్టీల మధ్య గొడవ మత రాజకీయాల కుట్రకు దారి తీస్తోందని, ఇది దేశానికి మంచిది కాదని తెలిపారు. సనాతన ధర్మం గురించి పవన్ కల్యాణ్ ఏ ఉద్దేశంతో చెబుతున్నారో అర్థం కావట్లేదన్నారు. సంప్రదాయాలను అందరూ గౌరవించాలని, అదే క్రమంలో వర్ణాశ్రమం, అంటరానితనం, స్త్రీల పట్ల వివక్ష వంటి వాటిని వ్యతిరేకించాలని పేర్కొన్నారు. అంతేతప్ప, 'మేము శాసిస్తాం. మీరు అమలు చేయండి' అనే రీతిన ఉండకూడదన్నారు. రాష్ట్రంలోని నాయకులు కేంద్రానికి అవకాశం ఇచ్చే విధంగా మాట్లాడవద్దని హితవు పలికారు. దీన్ని పవన్‌కల్యాణ్, ఆయన అనుచరులు గుర్తించాలని, రాష్ట్రాన్ని యుపిగా మార్చే అవకాశం ఇవ్వకూడదని అన్నారు. రాష్ట్రంలో ప్రజల మధ్య శాంతి, సామరస్యాలు ఉన్నాయని తెలిపారు. వాటిని చెడగొట్టి మిగతా 5లో

అక్టోబర్ 10 వరకు వెంకటరెడ్డికి రిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గనుల శాఖలో కొందరికి ఆయాచిత లబ్ధి కలిగించారనే కేసులో అరెస్టయిన గనులశాఖ మాజీ డైరెక్టరు వెంకటరెడ్డికి అక్టోబరు 10 వరకూ రిమాండ్ విధించారు. గురువారం రాత్రి హైదరాబాద్‌లో వెంకటరెడ్డిని అరెస్టు చేసిన పోలీసులు శుక్రవారం ఉదయం సిఐడి కోర్టులో హాజరుపరిచారు. విచారించిన న్యాయమూర్తి అక్టోబరు 10 వరకు రిమాండ్ విధించారు. గనులశాఖ ఎమ్‌డిగా వెంకటరెడ్డి.. జెపివిఎల్, జెసికెసి, ప్రతిమ అనే సంస్థలకు లబ్ధి కలిగించారని సిఐడి కేసు నమోదు చేసింది. గనులశాఖ కార్యాలయంలో పెద్దయెత్తున ఫైళ్లను స్వాధీనం చేసుకుంది. కేసు నమోదు చేసినప్పటి నుండి పరారీలో ఉన్న వెంకటరెడ్డిని సిఐడి అధికారులు గురువారం ఆయన ఇంట్లోనే అదుపులోకి తీసుకున్నారు. అక్కడ నుండి నేరుగా విజయవాడ సిఐడి కోర్టుకు తీసు కొచ్చారు. గనులశాఖలో సూపర్‌పవర్‌గా వ్యవహరించిన వెంకటరెడ్డి సుమారు రూ.15 వేల కోట్ల విలువైన ఖనిజాన్ని అప్పనంగా కొంతమంది వ్యక్తులకు కట్టబెట్టారనే విమర్శల ను ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో అతనిపై సిఐడి అధికారులు కేసు నమోదు చేశారు.

4 వేల మంది కాంట్రాక్టు కార్మికులపై వేటు

- గేట్ పాస్‌లు వెనక్కి తీసుకోవాలని 'ఉక్కు' యాజమాన్యం ఆదేశం
- 30న భారీ పాదయాత్రకు కార్మికుల పిలుపు

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో, విశాఖ కలెక్టరేట్

స్టీల్ కార్మికులు భయపడినంత పనీ 'ఉక్కు యాజమాన్యం' చేసింది. 4 వేల మంది కాంట్రాక్టు కార్మికుల గేట్‌పాస్‌లను వెనక్కి తీసుకోవాలంటూ హెచ్‌ఒడిలకు శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. దీంతో కాంట్రాక్టు కార్మికులు నిర్ఘాంతపోయారు. ఇది తొలగింపు చర్యేనంటూ ఆందోళన వ్యక్తంచేశారు. కేంద్రం ఆదేశాల ప్రకారం ఒక క్రమ పద్ధతిలో కార్మికుల తగ్గింపు ప్రక్రియను స్టీల్‌ప్లాంట్ వేగవంతం చేస్తోంది. ఓ పక్క ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి లోకేష్ మొదలుకొని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, విశాఖ ఎంపీ శ్రీభరత్ ప్రైవేటీకరణ జరగదని చెబుతున్నా.. దానికి భిన్నంగా కేంద్ర ప్రభుత్వ చర్యలున్నాయి. జనరల్ షిఫ్టుల్లో ఉండే ఇంజనీరింగ్ ఇన్‌ఛార్జులు అందరితోనూ యాజమాన్యం సమావేశం నిర్వహించింది. 30 శాతం కాంట్రాక్టు కార్మికులను తక్షణం విధుల నుంచి వెనక్కి పంపాలని ఆదేశించింది. వారి గేట్‌పాస్‌లను వెనక్కి తీసుకోవాలని ప్లాంట్‌లోని వివిధ విభాగాల్లోని కాంట్రాక్టర్లకు, సూపర్‌వైజర్లకు హుకుం జారీ చేసింది. ఢిల్లీ నుంచి వచ్చిన ఆదేశాల ప్రకారం తక్షణమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కాంట్రాక్టు కార్మికులంతా తమ గేట్ పాస్‌లను ఇవ్వకూడదని నిర్ణయించినట్లు స్టీల్ ప్లాంట్ కాంట్రాక్టు వర్కర్స్ (సిఐటియు) నాయకులు శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. ఇప్పటికే బ్లాస్ట్ ఫర్నేస్‌లు మూడింటిలో రెండింటిని మూసేసి ఉత్పత్తిని రోజుకు 4 వేల టన్నులకు యాజమాన్యం దిగజార్చింది. ఛత్తీస్‌గఢ్‌లోని నాగర్‌నార్ ప్లాంట్‌కు 500 మందిని పంపే ఏర్పాట్లను వేగవంతం చేసింది. ఇప్పుడు కార్మికులపై వేటు పడింది.

మెడికల్ చెకప్ పేర తొలగింపు

మరోవైపు 50 ఏళ్లు దాటిన కాంట్రాక్టు కార్మికులందరికీ మెడికల్ చెకప్‌లు నిర్వహించి అన్‌ఫిట్ సర్టిఫికెట్ చూపి తొలగించే చర్యలవైపు యాజమాన్యం ఆలోచిస్తోంది. స్టీల్‌ప్లాంట్ భవిష్యత్తుపై యావత్ కార్మికవర్గం, ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఆందోళనతో ఉన్న సమయంలో పెద్ద ఎత్తున తొలగింపునకు యాజమాన్యం ఉత్తర్వులు ఇవ్వడం పట్ల కాంట్రాక్టు, రెగ్యులర్ కార్మికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక్క కాంట్రాక్టు కార్మికుడిని తొలగించినా ఊరుకునేది లేదంటూ ముక్తకంఠంతో హెచ్చరిస్తున్నారు. ఈ నెల 30న ప్లాంట్ నుంచి గాజువాక వరకూ భారీ పాదయాత్రకు స్టీల్ కార్మికవర్గం పిలుపునిచ్చింది.

నేడు నిరసనకు సిఐటియు పిలుపు

వైజాగ్ స్టీల్ ప్లాంట్‌లో నాలుగు వేల మంది కాంట్రాక్టు కార్మికులను తొలగించాలని యాజమాన్యం ఏకపక్షంగా నిర్ణయించడం దారుణమని, కేంద్ర బిజెపి ప్రభుత్వం చేసిన ఈ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు డిమాండ్ చేశారు. రెండు రోజుల నుంచి స్టీల్ జాయింట్ సెక్రటరీ స్వయంగా హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంట్లు అన్ని శాఖలను బలవంతంగా లిస్టులు తయారు చేయించి కాంట్రాక్టర్లపై ఒత్తిడి తెచ్చి శనివారం ఉదయం నుంచి సెక్యూరిటీ పాసులు రద్దు చేసి లోపలికి రాకుండా అడ్డుకోవాలని నిర్ణయించినట్టు పేర్కొన్నారు. దీన్ని అధికారులు, కాంట్రాక్టర్లు వ్యతిరేకించారని, పనులు ఆగిపోతాయని చెప్పారని, అయినా మేనేజ్‌మెంట్ వినలేదని తెలిపారు. పనులు ఆగిపోయినా పర్వాలేదని, 4000 మందిని ఆపాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని జాయింట్ సెక్రటరీ వెల్లడించినట్టు నర్సింగరావు పేర్కొన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం ఇటువంటి తప్పుడు పనులు విరమించుకోవాలని డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్ చరిత్రలోనే ఇంతమందిని ఒకేసారి ఆపడం అతి దుర్మార్గ చర్యని, తొలగింపు విషయాన్ని పక్కదారి పట్టించేందుకు సెయిల్‌లో ఆర్‌ఐఎన్‌ఎల్‌ను విలీనం చేస్తున్నట్లు తప్పుడు ప్రచారం చేశారని పేర్కొన్నారు. సెయిల్‌లో విలీనం చేసేందుకు ఎటువంటి చర్యలూ చేపట్టలేదని తెలిపారు.

యుపిలో నరబలి

- రెండవ తరగతి బాలుడి హత్య

లక్నో: ఉత్తర ప్రదేశ్‌లోని హత్రాస్‌లో మరో ఘోరం జరిగింది. క్షుద్ర పూజల పేరుతో రెండో తరగతి చదువుతున్న ఏడేళ్ల బాలుడ్ని పాఠశాల ఉపాధ్యాయులే వారం క్రితం దారుణంగా హత్య చేసిన ఉదంతం తాజాగా వెలుగులోకి వచ్చింది. విద్యార్థిని బలి ఇస్తే పాఠశాల మంచి విజయాలు సాధిస్తుందన్న మూఢ విశ్వాసంతో ఉపాధ్యాయులే ఈ ఘాతుకానికి ఒడిగట్టడం దారుణం. బాధిత విద్యార్థి తండి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పాఠశాల యజమాని జసోదన్ సింగ్, ఆయన కుమారుడు దినేష్ బఘేల్‌తో బాటు మరో ముగ్గురు ఉపాధ్యాయులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఏడేళ్ల కృతార్థ్ హత్రాస్‌లోని రంగవాన్‌లోని డిఎల్ పబ్లిక్ స్కూల్లో చదువుతున్నాడు. గత వారం తన కొడుకు ఆరోగ్యం బాగులేదని సోమవారం ఆయనకు కాల్ వచ్చింది. తండ్రి అక్కడికి వెళ్లగా బాలుడ్ని పాఠశాల డైరక్టర్ తన కారులో ఆస్పత్రికి తీసుకెళ్లారని వార్డెన్ చెప్పాడు. దీంతో హాస్టల్ వద్ద ఆయన వేచిఉన్నాడు. కాసేపటికే మీ కొడుకు చనిపోయాడంటూ కారులో ఉన్న ఆ బాలుడి మృతదేహాన్ని అతనికి స్కూల్ యజమాని కుమారుడు బఘేల్ అప్పగించాడు. ఆ బాలుడ్ని స్కూల్ దగ్గర ఉన్న గొట్టపు బావి దగ్గర మొదట చంపాలని భావించారు. కానీ, హాస్టల్ నుండి బయటకు తీసుకొస్తున్న సమయంలో బాలుడు అరవడంతో అక్కడే అతని గొంతునులిమి చంపేశారు. స్కూల్ యజమాని క్షుద్రపూజలు చేస్తుంటాడని పోలీసులు తెలిపారు.

ఇజ్రాయిల్‌తో సంబంధాలు తెగదెంపులు చేసుకోండి

ముస్లిం దేశాలను కోరిన ఇరాన్

టెహరాన్ : గాజా, లెబనాన్‌లపై విచక్షణారహితంగా దాడులకు దిగుతూ వేలాదిమంది అమాయకులను పొట్టన బెట్టుకుంటున్న ఇజ్రాయిల్‌తో దౌత్య సంబంధాలను తెగతెంపులు చేసుకోవాలని ముస్లిం దేశాలకు ఇరాన్ విజ్ఞప్తి చేసింది. ఇజ్రాయిల్ రాయబారులను బహిష్కరించి, ఇజ్రాయిల్ దేశంపై ఆంక్షలు విధించాలని కోరింది. ఈ మేరకు ఇరాన్ రక్షణ మంత్రి బ్రిగేడియర్ జనరల్ అజీజ్ నజిర్‌జదాహ్ లెబనాన్ దాడుల్లో గాయపడిన వారిని పరామర్శించినపుడు ఈ వ్యాఖ్యలు చేశారు. లెబనాన్‌లో దాడుల్లో తీవ్రంగా గాయపడిన వారిని మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం టెహరాన్ తరలించారు. కేవలం ఇజ్రాయిల్ చేస్తున్న నేరాలను నిరసిస్తే సరిపోదు, ఈ ఊచకోతను ఆపేలా ఆ దేశంపై ఒత్తిడి తీసుకురావాలంటే మరిన్ని చర్యలు తీసుకోవాల్సి వుంటుంది. ఆ దేశంతో రాజకీయ సంబంధాలను తెగతెంపులు చేసుకోవాలని, రాయబారులను బహిష్కరించాలని, పరస్పర ఆర్థిక లావాదేవీలను ఆపాలని కోరారు. బాంబు దాడులతో, మూకుమ్మడి హత్యలతో ప్రతిఘటనా శక్తిని అణచివేయలేరని వ్యాఖ్యానించారు. అమెరికా, యూరప్ దేశాల మద్దతుతో ఇజ్రాయిల్ యూదు ప్రభుత్వం ఇటువంటి అమానుష చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. ఇటీవల లెబనాన్‌లో పేజర్, ఎలక్ట్రానిక్ పరికరాల దాడులను ప్రస్తావిస్తూ, ఇలాంటి పద్ధతుల వల్ల దేశాల మధ్య వాణిజ్య సంబంధాలు దెబ్బతింటాయన్నారు. కమ్యూనికేషన్‌కు ప్రాథమికంగా అవసరమైన ఇటువంటి పరికరాలను బాంబులుగా మార్చి దాడులకు దిగడాన్ని అస్సలు జీర్ణించుకోలేమన్నారు.

5 పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు

- ఎన్‌హెచ్‌పిసితో ఒప్పందం కుదుర్చుకున్న జెన్‌కో
- సిఎం చంద్రబాబు సమక్షంలో ఎంఒయు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఐదు చోట్ల పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు ఏర్పాటుకు ఎపి విద్యుత్ ఉత్పత్తి సంస్థ (ఎపి జెన్‌కో), నేషనల్ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ (ఎన్‌హెచ్‌పిసి)ల మధ్య ఒప్పందం కుదిరింది. 5,070 మెగావాట్ల సామర్థ్యంతో ఈ ప్రాజెక్టులు ఏర్పాటుకానున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో ఈ ఒప్పంద పత్రాలపై ఎన్‌హెచ్‌పిసి సిఎమ్‌డి రాజ్‌కుమార్ చౌదరి, జెన్‌కో ఎమ్‌డి కెవిఎన్ చక్రధర్‌బాబు సచివాలయంలో సంతకాలు చేశారు. రానున్న ఐదేళ్లలో ఈ ప్రాజెక్టులు ప్రారంభించేలా ఒప్పందం కుదిరింది. పునరుత్పాదక ఇంధన లక్ష్యాన్ని చేరుకోవడంలో ఎన్‌హెచ్‌పిసి, జెన్‌కో మధ్య జరిగిన ఈ ఒప్పందం కీలకమని సిఎం చంద్రబాబు అన్నారు. పునరుత్పాదక విద్యుత్ లక్ష్యాలను అభివృద్ధి చేసే విధంగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. వాతావరణ మార్పులు, ప్రపంచ స్థాయిలో పెరుగుతున్న కాలుష్యం వంటి సవాళ్లను ఎదుర్కోవడంలో పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులు ఆవశ్యకత ఉందన్నారు. విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర భవిష్యత్తును భద్రపరిచే గొప్ప మార్గదర్శకమని చెప్పారు. ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ మాట్లాడుతూ.. ఇతర రాష్ట్రాలకు ఒక మోడల్‌గా ఈ ఒప్పందం పనిచేస్తుందన్నారు. దేశ, రాష్ట్ర విద్యుత్ అవసరాలను సుస్థిరంగా తీర్చడానికి సహాయపడుతుందని తెలిపారు. జెన్‌కో ఎమ్‌డి చక్రధర్ బాబు మాట్లాడుతూ.. ఎగువ సీలేరు (1,350 మెవా) కమలపాడు (950 మెవా) పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు త్వరలో అందుబాటులోకి వస్తాయని తెలిపారు. పునరుత్పాదక విద్యుత్ రంగంలో పూర్తి సహకారం జెన్‌కో అందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో జెఎమ్‌డి సిహెచ్ కీర్తి, సిపిడిసిఎల్ సిఎమ్‌డి రవి సుభాష్ పటాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టులు ఏర్పాటు చేసే ప్రాంతాలు

జిల్లా	ప్రాంతం	సామర్థ్యం(మెవా)
నంద్యాల	యాగంటి	1000
ప్రకాశం	రాజుపాలెం	800
కడప	అరవేటిపల్లి	1320
కడప	గండికోటల	1200
కడప	జిన్నెపల్లి	750

ఆలయాల్లో నిబంధనలు, ప్రొటోకాల్‌పై ఉత్తర్వులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల్లో నిబంధనలు, ప్రొటోకాల్‌పై ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆలయాల్లో పట్టు వస్త్రాల సమర్పణ సమయంలో అనుసరించాల్సిన నిబంధనలు, ప్రొటోకాల్ గురించి ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. దేవాదాయశాఖ మంత్రి లేదా సీనియర్ మంత్రి లేదా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రినే పట్టు వస్త్రాలు సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. పట్టు వస్త్రాల సమర్పణ, ఆలయాల్లో రాష్ట్ర పండగల నిర్వహణకు అయ్యే ఖర్చును సిజిఎఫ్ నుంచి వాడుకోవాలని, ఖర్చులకు సంబంధించి యుసిలను సమర్పించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

ఉద్దేశపూర్వకంగానే గిట్టుబాటు ధరపై నిర్లక్ష్యం

- వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే విధానాలు అవసరం
- ఎపి రైతుసంఘం రాష్ట్ర స్థాయి రైతు సదస్సులో వడ్డే శోభనాద్రీశ్వరరావు

సదస్సులో మాట్లాడుతున్న వడ్డే శోభనాద్రీశ్వరరావు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

రైతులు పండించిన పంటలకు కేంద్రంలోని మోడీ సర్కార్ ఉద్దేశపూర్వకంగానే గిట్టుబాటు ధర కల్పించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, వ్యవసాయ సంక్షోభానికి ప్రభుత్వాల విధానాలే కారణమని మాజీ మంత్రి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు అన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే ప్రత్యామ్నాయ విధానాలు అవసరమని పేర్కొన్నారు. ఏలూరు జిల్లా ద్వారకా తిరుమలలోని శ్రీకృష్ణ యాదవ కల్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర రైతు సదస్సు శుక్రవారం జరిగింది. సదస్సుకు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రాపు సూర్యనారాయణ అధ్యక్షత వహించారు. రైతు సంఘం జెండావిష్కరణ అనంతరం సదస్సులో వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ రైతుల న్యాయమైన డిమాండ్ల కోసం పోరాటం అవసరమన్నారు. వ్యవసాయంపై వచ్చే ఆదాయంతో రైతులు కనీస అవసరాలు కూడా తీర్చుకునే పరిస్థితి లేదని తెలిపారు. చీడపీడలు, కల్తీ విత్తనాలు, అధిక వడ్డీలకు అప్పులు, ప్రభుత్వాలు అనుసరించే విధానాలు రైతులను కుంగదీస్తున్నాయని అన్నారు. పారిశ్రామికవేత్తలకు లాభాలు సమకూర్చాలన్న ఉద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 35 ఏళ్లలో మద్దతు ధర 22 రెట్లు పెరిగితే ఇతర రంగాల్లో పనిచేసే వారి ఆదాయం 90 నుంచి 120 రెట్లు పెరిగిందన్నారు. మూడు లక్షల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. చనిపోయిన వారిలో కౌలు రైతులు, ఎస్‌సి, ఎస్‌టి, బిసి రైతులే ఉన్నారన్నారు. పెట్టుబడికి అదనంగా 50 శాతం ధర ఉండాలని స్వామినాథన్ సూచించినా అమలు చేయకపోవడం దారుణమన్నారు. ఢిల్లీలో రైతులు 13 నెలలపాటు చారిత్రాత్మక పోరాటం చేసి వ్యవసాయ నల్ల చట్టాలను అడ్డుకున్నారని తెలిపారు. ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.కేశవరావు మాట్లాడుతూ రైతాంగ సమస్యలపై దేశవ్యాప్త ఉద్యమం త్వరలో నిర్వహిస్తామని తెలిపారు. నవంబర్ 26న ఢిల్లీలో జరగబోయే కార్యక్రమంలో రైతు సంఘాలతోపాటు కార్మిక సంఘాలు పాల్గొంటాయని వెల్లడించారు. రైతులకు మద్దతు ధర చట్టం చేయాలని, రుణ విమోచన చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. సదస్సులో నేతలు మొగతడకల శ్రీనివాసరావు, తూంపాటి సత్యనారాయణ, కె.శ్రీనివాస్, జొన్నా శివశంకరరావు, పివి.ఆంజనేయులు, కె.మోహనరావు, కట్టా భాస్కరరావు, చింతకాయల బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

లడ్డూ వివాదంలో రాజకీయ కోణం : వడ్డే

లడ్డూపై జరుగుతున్న వివాదంలో రాజకీయ కోణం ఉందని, ప్రజలను విభజించి దాని ద్వారా లబ్ధిపొందాలని బిజెపి చూస్తోందని వడ్డే శోభనాద్రీశ్వరరావు తెలిపారు. ద్వారకా తిరుమలలో ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ సామాన్య ప్రజానీకం పడుతున్న సమస్యలను వదిలేసి లడ్డూ విషయం రచ్చ చేయడం, దానికి మీడియా సహకరిస్తున్న తీరు బాధాకరమన్నారు. గడిచిన పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బిజెపికి గట్టిగా బుద్ధి చెప్పారని, ఇప్పుడు జరుగుతున్న కశ్మీర్, హర్యానా ఎన్నికల్లోనూ ప్రజలు బిజెపికి గుణపాఠం చెబుతారన్నారు. లడ్డూ విషయంలో పవన్ కల్యాణ్ వ్యవహరిస్తున్న తీరు బిజెపికి దగ్గర అవ్వాలని ఆయన ప్రయత్నిస్తున్నట్లు ఉందన్నారు. మోడీని గొప్ప నాయకుడు అంటూ చంద్రబాబు పొగుడుతున్నారన్నారు. ఎవరి ఎజెండా వారికి ఉందని తెలిపారు. పదేళ్ల మోడీ పాలన అత్యంత దారుణంగా ఉందన్నారు.

14 నుంచి 20 వరకు గ్రామాల్లో పండగలా అభివృద్ధి పనులు

- డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అక్టోబరు 14 నుంచి 20 వరకు గ్రామాల్లో అభివృద్ధి పనులను పండగలా మొదలుపెట్టాలని అధికారులకు డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ ఆదేశించారు. పంచాయతీల్లో పనుల ప్రారంభానికి సంబంధించిన కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఎమ్మెల్సీలను భాగస్వామ్యులను చేయాలన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు, ఉపాధి హామీ పథకం నిధులు సద్వినియోగం కావాలన్నారు. మంగళగిరిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులలతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ.. 15వ ఆర్థిక సంఘం నుంచి రూ.1,987 కోట్లు, ఎన్‌ఆర్‌ఇజిఎస్ ద్వారా రూ.4,500 కోట్లు నిధులు రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అందించడంతో నిధుల సమస్య ఉత్పన్నం కాదన్నారు. గ్రామ సభల్లో ఆమోదించిన పనులు, 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టే పనులు ప్రారంభం గురించి ఈ సమావేశంలో చర్చించారు. 13,326 పంచాయతీల్లోనూ ఉపాధి హామీ పనులకు తీర్మానాలు చేశారని, ఆ మేరకు చేపట్టే పనులు, పని దినాల వివరాలను అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం వెబ్‌సైట్, డ్యాష్‌బోర్డును ప్రారంభించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనరు కృష్ణతేజ పాల్గొన్నారు.

కాకినాడ జిల్లా వైసిపి అధ్యక్షులుగా కన్నబాబు

- రాష్ట్ర అధికార ప్రతినిధిగా మార్గాని భరత్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మరో రెండు జిల్లాలకు వైసిపి నూతన అధ్యక్షులను నియమించింది. కాకినాడ జిల్లా అధ్యక్షులుగా మాజీ మంత్రి కురసాల కన్నబాబు, అంబేద్కర్ కోనసీమ జిల్లాకు మాజీ మంత్రి పినెపి విశ్వరూప్‌ను నియమించింది. అలాగే వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధిగా మాజీ ఎంపి మార్గాని భరత్ నియమితులయ్యారు. అలాగే విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తగా మల్లాది విష్ణు, విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్, జగ్గయ్యపేట నియోజకవర్గానికి తన్నీరు నాగేశ్వరరావు నియమితులయ్యారు. ఈ మేరకు వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆ పార్టీ కేంద్ర కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది.

తిరుపతిలో టెన్షన్... టెన్షన్

- జగన్ పర్యటనను అడ్డుకుంటామన్న బిజెపి, జనసేన
- భారీగా పోలీసుల మోహరింపు
- డిక్లరేషన్ పేరుతో తిరుపతిలో వెలిసిన బోర్డులు
- పర్యటన రద్దుతో ఊపిరిపీల్చుకున్న పోలీసులు

పోలీసు బందోబస్తు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుపతిలో శుక్రవారం ఉదయం నుంచి టెన్షన్ వాతావరణం నెలకొంది. ఒకవైపు తిరుమల దర్శనానికి మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వస్తున్నారని ప్రకటించడం, మరోవైపు ఆయన పర్యటనను అడ్డుకుంటామని ఇది వరకే బిజెపి, జనసేన నాయకులు హెచ్చరించడంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో పోలీసులు భారీగా తిరుపతికి చేరుకున్నారు. తిరుమలలో 1000, అలిపిరి వద్ద 1500, ఎయిర్‌పోర్టు వద్ద 1500 మంది మోహరించారు. చివరి నిమిషంలో జగన్ పర్యటను రద్దుకావడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

'శుక్రవారం ఉదయం శ్రీవారి దర్శనానికి వస్తున్నాను.. వైసిపి శ్రేణులు ఎవ్వరూ హడావిడి చేయొద్దు' అని ట్విట్టర్‌లో జగన్‌హన్‌రెడ్డి ట్వీట్ చేయడంతో టిడిపి కూటమి నాయకులు అత్యవసరంగా సమావేశమై శ్రీవారి దర్శనానికి వస్తున్న జగన్‌ను అడ్డుకోరాదని, శ్రీవారి లడ్డూ కల్తీపై శాంతియుతంగా నిరసన తెలుపుతామని మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, టిడిపి తిరుపతి నియోజకవర్గ ఇన్‌ఛార్జి నరసింహయాదవ్, జనసేన నగర ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు. అన్యమతస్తులు శ్రీవారిని దర్శించుకోవాలంటే దేవాదాయ శాఖ యాక్ట్ 311 ప్రకారం డిక్లరేషన్ ఇవ్వాలని టిటిడి ఇఒ శ్యామలరావు పేరుతో శుక్రవారం బోర్డులు వెలిశాయి. చివరికి జగన్ పర్యటన రద్దు కావడంతో టిటిడి ఈ బోర్డులను తొలగించింది. వైసిపి మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, వైసిపి కార్యకర్తలకు పోలీసులు ముందుగానే నోటీసులు పంపారు. జిల్లావ్యాప్తంగా 30 యాక్ట్ అమల్లో ఉందని, వచ్చే నెల 29 వరకూ ఎవరూ ర్యాలీలు, బహిరంగసభలు నిర్వహించరాదని, నలుగురైదుగురి కన్నా గుమిగూడి ఉండరాదని నోటీసులో పేర్కొన్నారు.

ఓ భక్తుడిలా జగన్ వస్తుంటే అడ్డుకుంటున్నారు : కరుణాకర్‌రెడ్డి

శ్రీవారిని దర్శించుకునేందుకు ఓ భక్తుడిగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వస్తుంటే టిడిపి కూటమి నేతలు అడుగడుగునా అడ్డుకుంటున్నారని టిటిడి బోర్డు మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. పద్మావతిపురంలోని తన నివాసంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. పోలీసులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉసిగొల్పి మాజీ మంత్రులను, ఎమ్మెల్యేలను, వైసిపి కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేస్తూ నోటీసులు ఇస్తున్నారన్నారు. ఐదుసార్లు శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన జగన్‌ను డిక్లరేషన్ ఎలా అడుగుతారని ప్రశ్నించారు. సోనియాగాంధీ కూడా డిక్లరేషన్‌పై సంతకం చేయలేదని, దానికి సాక్ష్యం తానేనన్నారు. నిన్నటి వరకూ కల్తీ లడ్డూతో రాజకీయం చేశారని, ప్రస్తుతం డిక్లరేషన్ రాజకీయం చేస్తున్నారని విమర్శించారు.

సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేయాలి : శ్రీనివాసానంత సరస్వతి

'సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేయాలి' అని స్వామీజీలు డిమాండ్ చేశారు. 'సేవ్ తిరుమల.. సేవ్ టిటిడి' పేరుతో తిరుపతిలోని ఓ ప్రైవేట్ హోటల్లో స్వామీజీలు సమావేశమయ్యారు. శ్రీకాకుళం ఆనంద ఆశ్రమ పీఠాధిపతి స్వామి శ్రీనివాసానంద సరస్వతి మాట్లాడుతూ.. గత ఐదేళ్ల సిఎం పదవిలో ఉండి జగన్‌మోహన్‌రెడ్డి డిక్లరేషన్ ఇవ్వలేదని, తిరుమలకు వచ్చి మరో డ్రామాకు తెరదీసే అవకాశం ఉందన్నారు. జనసేన తిరుపతి ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్ మాట్లాడుతూ.. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకే తిరుమలకు జగన్ వస్తున్నారని విమర్శించారు.

సిఎం సహాయ నిధికి విరాళాల వెల్లువ

- రిలయన్స్ నుంచి రూ.20 కోట్లు
- మోహన్‌బాబు రూ.25 లక్షలు

ముఖ్యమంత్రి చంద్రబాబుకు చెక్‌ను అందజేస్తున్న మోహన్‌బాబు, విష్ణు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాలు, వరదల వల్ల నష్టపోయిన వరద బాధితులకు ఆపన్న హస్తం అందించడానికి పలువురు దాతలు ముందుకొస్తున్నారు. శుక్రవారం సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును పలువురు కలిసి సిఎం సహాయ నిధికి విరాళాలకు సంబంధించిన చెక్కులను అందజేశారు. నీతా అంబానీ రిలయన్స్ ఫౌండేషన్ తరపున రిలయన్స్ ఇండస్ట్రీస్ బోర్డు సభ్యులు ఎంపిఎస్ ప్రసాద్, ఆ సంస్థ రెండు తెలుగు రాష్ట్రాల మెంటార్ పివిఎల్ మాధవరావు రూ.20 కోట్ల చెక్కును అందజేశారు. ఐటిసి గ్రూప్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టరు తరపున రూ.2 కోట్లు, ఎల్‌జి పాలిమర్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ ప్రతినిధి కె రాణా రూ.2 కోట్లు చెక్కును అందజేశారు. అలాగే సాగర్ గ్రంధి ఎక్స్‌పోర్టు ప్రైవేటు లిమిటెడ్, చెన్నై ఎమ్‌డి జి గ్రంధి చెల్లారావ్ రూ.కోటి, ఆర్కియన్ ఫౌండేషన్ (ఆర్కియన్ కెమికల్ ఇండస్ట్రీస్) నిర్వాహకులు పెందుర్తి ప్రమీల, ఆమె తనయుడు పెందుర్తి రంజిత్ రూ. కోటి, ఉంగటూరు నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తల తరపున ఎమ్మెల్యే పి ధర్మరాజు రూ.84.83 లక్షలు, బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన, మాజీ మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు రూ.71.50 లక్షలు, శ్రీవిద్యానికేతన్ ఎడ్యుకేషనల్ ట్రస్టు తరపున సినీ నటుడు మంచు మోహన్‌బాబు, మంచు విష్ణు రూ.25 లక్షల చెక్కును అందజేశారు. అలాగే ఎమ్ రాంప్రసాద్ రూ.8 లక్షలు, వి వెంకటేశ్వరరావు రూ.8 లక్షలు, మండల సమాఖ్య, బాపట్ల రూ.6.20 లక్షలు, మహాప్రస్తాన్ సేవా సమితి రూ.6.10 లక్షలు, ఎన్ శ్రీనివాసరావు, డిసిసిబి శ్రీకాకుళం, శ్రీ ఇందూ కన్‌స్ట్రక్షన్స్ రూ.5 లక్షల చొప్పున ఇచ్చారు. లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రూ.4 లక్షలు, మండల సమాఖ్య, పిట్లవానిపాలెం, బాపట్ల రూ.2.92 లక్షలు, జి ప్రవీణ్ కుమార్ రెడ్డి రూ.2.50 లక్షలు, రవి గోపాలకృష్ణ రూ.2.30 లక్షలు, మైనేని మాధవి చౌదరి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్, పి అరుణ్ కుమార్, కృష్ణారావు మైనేని, జి బసంత్, టి నవీన్‌లు రూ.2 లక్షలు చొప్పున చెక్కులు అందజేశారు. జి రామతీర్థ రూ.1.55 లక్షలు, సీతారాం చౌదరీ దేవి రూ.1.50 లక్షలు, ఎమ్ శారద రూ.1.11 లక్షలు, అలాగే కొప్పుల వెలమ సేవా సంఘం, ఎమ్ కృష్ణ కిశోర్, ఎపి కేబుల్ ఆపరేటర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ, పి కృష్ణ సూర్యకుమార్, ఎమ్‌కె కిశోర్, ఎస్‌ఎల్‌వి అసోసియేట్స్, మునిశేఖర్ రెడ్డి, పి శివమ్మ, బి నరసింహమూర్తి, సి రామకృష్ణ, డాక్టర్ థామస్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ట్రస్ట్, ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ రూ.లక్ష చొప్పున సిఎం చంద్రబాబుకు అందజేశారు.

మత ఘర్షణలకు ఆజ్యం పోస్తున్న అధికార, ప్రతిపక్ష పార్టీలు

- లడ్డూ వివాదంపై సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌కు లేఖ
- పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో మత ఘర్షణలకు ఆజ్యం పోసేలా అధికార, ప్రతిపక్ష పార్టీలు వ్యవహరిస్తున్నాయని పిసిసి రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. తిరుమల లడ్డూ వివాదాన్ని సుమోటోగా తీసుకోవాలని కోరుతూ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌కు లేఖ రాసినట్లు షర్మిల వెల్లడించారు. జగన్ సర్కారు లడ్డూలో జంతువుల కొవ్వు కలిపితే కూటమి సర్కార్ లడ్డూలో మత రాజకీయాలు కలుపుతోందన్నారు. విజయవాడ ఆంధ్రరత్న భవన్‌లో ఆమె శుక్రవారం మీడియాతో మాట్లాడారు. ఎన్‌డిడిబి రిపోర్టు కూడా సాక్ష్యాలు ఉన్నాయని, అన్ని ఆధారాలు పెట్టుకున్నా చర్యలు లేవని, చర్యలు లేకుండా మత రాజకీయాలు చేస్తున్నారన్నారు. హిందూ మత అంతానికి కుట్ర అని కేంద్ర మంత్రులు అంటున్నారని ఆమె పేర్కొన్నారు. మత ఘర్షణలు జరగాలని హిడెన్ అజెండా పెట్టుకున్నారని, బిజెపి డైరెక్షన్‌లో పవన్ నడుస్తున్నారని ఆరోపించారు.

మోడీ డైరెక్షన్‌లో బాబు సర్కార్ మతాల మధ్య చిచ్చుపెట్టాలని చూస్తోందన్నారు. అధికారంలో ఉండి బాధ్యత లేని మాటలు మాట్లాడుతున్నారని ఆమె వ్యాఖ్యానించారు. తిరుపతి డిక్లరేషన్‌పై అక్కడున్న నిబంధనలు అందరికీ వర్తిస్తాయన్నారు. జగన్ డిక్లరేషన్ ఇవ్వాలా లేదా అనేది ఆయన ఇష్టమని, రూల్స్ అందరికీ వర్తించాలని, అందరూ రూల్ ప్రకారమే నడవాలని అన్నారు. గత పదేళ్లుగా రాష్ట్రాభివృద్ధి, అటకెక్కిందని, 10 కొత్త పరిశ్రమలు కూడా రాలేదన్నారు.

పరిహారం చెల్లించకుండానే పెట్రో పైప్‌లైన్ పనులు

- అడ్డుకున్న సిపిఎం నేతలు
- అరెస్ట్, విడుదల

సిపిఎం నాయకులు టివివి ప్రసాద్‌ను బలవంతంగా అరెస్టు చేస్తున్న పోలీసులు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బిపిసిఎల్) సంస్థ చేపట్టిన పెట్రో పైప్‌లైన్ పనులను సిపిఎం నేతలు అడ్డుకున్నారు. కృష్ణపట్నం పోర్టు నుంచి హైదరాబాద్ సమీపంలోని మాధవరం వరకు రూ.1962 కోట్లతో బిపిసిఎల్ భారీ పెట్రో పైప్‌లైన్ ఏర్పాటు చేస్తోంది. ఇందులో భాగంగా ఇందుకూరుపేట మండలంలో కొందరు రైతులకు పరిహారం చెల్లించకుండా ఆ సంస్థ సిబ్బంది శుక్రవారం పైప్‌లైన్ పనులు చేపట్టింది. పైప్‌లైన్ పనులను బాధిత రైతులతో కలిసి సిపిఎం జిల్లా నాయకులు టివివి ప్రసాద్‌తోపాటు పలువురు నేతలు అడ్డుకున్నారు. నష్టపరిహారం చెల్లించిన తర్వాతే పనులు ప్రారంభించాలని పట్టుబట్టారు. అప్పటి వరకు పనులు చేపట్టవద్దంటూ అక్కడే భీష్మించారు. సంస్థ సిబ్బంది వెంటనే వెళ్లిపోవాలని డిమాండ్ చేశారు. దీంతో అధికారులు పనులు నిలిపివేశారు. ఆందోళన చేస్తున్న సిపిఎం నాయకులు, రైతులను పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి ఇందుకూరుపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సాయంత్రం వారిని విడుదల చేశారు. అక్రమ అరెస్టులను సిపిఎం, సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు.

పురస్కారం అందుకుంటున్న గంటేడ గౌరునాయుడు, గుమ్మాసాంబశివరావు

పద్యాన్ని ప్రజాస్వామ్యీకరించిన జాషువా

- మాజీ ఎమ్మెల్సీ బాలసుబ్రహ్మణ్యం
- సాంబశివరావు, గౌరునాయుడుకు పురస్కారాలు

ప్రజాశక్తి-గుంటూరు

పద్యాన్ని సరళమైన తెలుగులో ప్రజలకు అర్థమయ్యే విధంగా ప్రజాస్వామ్యీకరించిన కవి గుర్రం జాషువా అని మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం అన్నారు. జాషువా జయంతిని పురస్కరించుకొని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో గుంటూరు బ్రాడీపేటలో కవితా పురస్కార సభ నిర్వహించారు. ముఖ్య అతిథి బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. 1917-1966 మధ్య జాతీయోద్యమం, పునరుజ్జీవ ఉద్యమం, వర్గపోరాటాలు, ప్రపంచ యుద్ధాలు, సామాజిక అంశాలు ఇలా అన్ని అంశాలల్లో తన భావాలను జాషువా వెల్లడించారన్నారు. ప్రముఖ సాహితీవేత్త గుమ్మా సాంబశివరావు, అభ్యుదయ కవి గంటేడ గౌరునాయుడులకు జాషువా పురస్కారాలను అందజేశారు. పురస్కార గ్రహీత గంటేడ గౌరు నాయుడు మాట్లాడుతూ.. జాషువా స్ఫూర్తితో తాను కవి అయ్యానన్నారు. వ్యవసాయం చేయడంతో రైతుల సమస్యలు అర్థమయ్యాయని, ఆ సామాజిక స్పృహతోనే 'పాడుదమా స్వేచ్ఛా గీతం' గేయాలను రాయగలిగానని తెలిపారు. జాషువా పుట్టినడయాడిన చోట సాహిత్య పురస్కారాన్ని అందుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. గుమ్మా సాంబశివరావు మాట్లాడుతూ.. కుల, మత, ప్రాంతీయ తత్వాలకు, మూఢనమ్మకాలకు, విగ్రహారాధనకు వ్యతిరేకంగా కలాన్ని, గళాన్ని జాషువా ఎక్కుపెట్టారని చెప్పారు. దేశంలో కొన్ని శక్తులు మతోన్మాదాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నాయని, ఈ స్థితిలో జాషువా సాహిత్యాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ.. సామాజిక అంతరాలు నేటికీ కొనసాగుతున్న నేపథ్యంలో జాషువా సాహిత్యాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్, జాషువా విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ పాశం రామారావు, కార్యదర్శి ఎన్.కాళిదాసు తదితరులు పాల్గొన్నారు. తొలుత జాషువా విగ్రహానికి వక్తలు, సాహితీవేత్తలు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

రాష్ట్రానికి కుంకీ ఏనుగులు

- ఎపి, కర్నాటక మధ్య ఎంఓయూ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పంట పొలాలను ధ్వంసం చేసి, మనుష్యలపై దాడులు చేస్తున్న మదపుటేనుగులను నియంత్రించి, అడవిలోకి తిరిగిపంపేందుకు ఉపయోగపడే కుంకీ ఏనుగులను రాష్ట్రానికి పంపడానికి కర్నాటక ప్రభుత్వం ఒప్పుకుంది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్రాల మధ్య ఒప్పందం కుదిరింది. ఇరు రాష్ట్రాల అటవీ శాఖ ఉన్నతాధికారులు ఎంఓయూలపై శుక్రవారం సంతకాలు చేశారు కుంకీ ఏనుగులతో పాటు సమాచార మార్పిడి, గిరిజనులకు శిక్షణ, స్మగ్లర్లపై నిఘా, ఎకో టూరిజం, ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు పై కూడా రెండు రాష్ట్రాలు కలిసి పనిచేయాలని ఒప్పందంలో పేర్కొన్నారు. విజయవాడలో శుక్రవారం డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్, కర్నాటక అటవీశాఖ మంత్రి ఈశ్వర్ బి.ఖండ్రేల సమక్షంలో అధికారులు ఎంఒయులు మార్చుకున్నారు. అనంతరం డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్, మాట్లాడుతూ ఇరు రాష్ట్రాల మధ్య జరిగిన ఒప్పందం చారిత్రాత్మకమన్నారు. ఏనుగులు గుంపులు చిత్తూరు, శ్రీకాకుళం, పార్వతీపురంమన్యం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలో పంట పొలల మీద పడి ఆస్తి నష్టం చేస్తున్నాయన్నారు . ఈ సమస్యను పరిష్కరించేందుకు తాను బెంగుళూరుకు వెళ్లి సిఎం సిద్ధరామయ్య, అటవీశాఖ మంత్రి ఆశ్వర్ బి, ఖండ్రేను కలిసి సహకరించమని కోరినట్లు చెప్పారు. రాష్ట్రంలో ఎర్రచందనం సమస్య ఉందని, అదే సమయంలో కర్నాటకలో శ్రీ గంధం చెట్ల కొట్టివేత సమస్య అధికంగా ఉందన్నారు. రెండు రాష్ట్రాలు ఒకరి కొకరు సహకరించుకుంటూ ముందుకు వెళ్లే అత్యధిక సమస్యలు పరిష్కారమవు తాయన్నారు. కుంకీ ఏనుగులను మనకివ్వడమే కాకుండా శిక్షణ కోసం మావటీలను పంపనుందని, శిక్షణకు ప్రత్యేకంగా ఓ శిబిరం ఏర్పాటు చేయనుందన్నారు. కర్నాటక అటవీశాఖ మంత్రి ఈశ్వర్ బి ఖండ్రే మాట్లాడుతూ విజ్ఞాన మార్పిడి, సమాచార పెంపు, సిబ్బంది శిక్షణ, గిరిజనులకు బతుకుదెరువు, స్మగ్లర్ల ఆటకట్టించే విషయంలో రెండు రాష్ట్రాలు సమన్వయంతో ముందుకు వెళ్లేవందుకు ఈ ఎంఓయూ మార్గం చూపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతరాము, అటవీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ హెచ్ఓఎఫ్ చిరంజీవి చౌదరి, కర్నాటక అటవీశాఖ అడిషనల్ చీఫ్ సెక్రటరీ మంజేనాథ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఇనేళ్లూ గుర్తుకు రాని డిక్లరేషన్ ఇప్పుడే ఎందుకు?

మొదటిపేజీ తరువాయి

మతం మానవత్వం. రాసుకోండి ఇదే నా డిక్లరేషన్' అని అన్నారు.

బాబు హయంలో ఇలా...

'చంద్రబాబు హయంలో 2014 నుండి 19 మధ్య 14 నుండి 15 ట్యాంకర్లను వెనక్కు పంపారు. ఏ సరుకైనా క్వాలిటీ టెస్టులో ఫెయిల్ అయితే వెనక్కి పంపుతారు. అక్కడ ఉండే విధానమే అంత!' అని జగన్ చెప్పారు. 2015లో కిలో నెయ్యిని రూ.276కి కొన్నారని, 2019 జనవరిలో రూ. 324కి కొన్నారని, తాము రూ. 320కి కొన్నామని చెప్పారు. నందిని బ్రాండ్‌ను ఎందుకు వాడలేదని కొందరు ప్రశ్నిస్తున్నారని బాబు హయంలో కూడా 2015 నుండి 2018 వరకు నందిని బ్రాండ్ నెయ్యి లేదని చెప్పారు. 'వారికి ఇష్టమైతే టెండర్లలో పాల్గొంటారు. లేకుంటే లేదు.' అని అన్నారు. సాధారణంగా శ్యాంపిల్స్‌ను మైసూర్‌లోని సిఎఫ్‌ఆర్‌టిఐకి పంపుతారని, ఇప్పుడు మాత్రం గుజరాత్‌లోని ఎన్‌డిడిబికి పంపారని చెప్పారు. 'ఇది టిటిడి చరిత్రలో తొలిసారి. వారు జులై 23న పంపిన నివేదికలో నెయ్యిలో కల్తీ అయినట్లు చెప్పారు. ఆవుల ఆరోగ్యం, వాటికి పెట్టే దాణా సరిగా లేకపోయినా ఇటువంటి ఫలితాలు ఇస్తారని నివేదికలో పేర్కొన్నారని తెలిపారు. రెండు నెలల తరువాత చంద్రబాబు ఆ నివేదికను అడ్డుపెట్టుకుని అబద్ధాలు ఆడుతున్నారని అన్నారు.తిరుమల విశిష్టతను, ప్రసాదం పవిత్రతను రాజకీయ ప్రయోజనాల కోసం దెబ్బతీస్తున్న చంద్రబాబునాయుడిని బిజెపి వెనకేసుకు రావడం సరైంది కాదన్నారు.

HDB FINANCIAL SERVICES

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
రిజిష్టర్డు ఆఫీసు: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవ్‌రంగ్‌పుర, అహ్మదాబాద్-09.
బ్రాంచి: 76-8-10/1, ఫ్లాట్ నం.4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన, భవానీపురం, విజయవాడ-520012

సవరణ
అభ్యర్థి & సహ-అభ్యర్థి: శ్రీ దుర్గ కేబుల్ & స్టార్ నెట్‌వర్క్, లోన్ ఖాతా నం.లు: 21364081-6076079-15393536కు సంబంధించిన వేలం అమ్మకం ప్రకటన కొరకు తేది: 26.09.2024 నాటి ఇ-వేలం అమ్మకం ప్రకటనను 26.09.2024న ఈ దినపత్రికలో ప్రచురించబడినది. ఈ నోటీసులో **"రిజర్వు ధరను** రూ.95,49,828/-"కు బదులుగా **రూ.1,09,20,440/-** మరియు **"ధరావత్తును** రూ.9,54,983/-"కు బదులుగా **రూ. 10,92,044/- లుగా చదువుకోగలరు.** అమ్మకం యొక్క అన్ని ఇతర నియమాలు& షరతుల్లో మార్పులేదు.

తేది: 27.09.2024,
ప్రదేశం: విజయవాడ.
సం/- అధీకృత అధికారి,
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్
మీ కుటుంబ బ్యాంక్, యావత్ దేశం
గుంటూరు మెయిన్ శాఖ
పి బి నం.191, జిటి రోడ్డు, హిందూ కాలేజి వెనుక, జి టి రోడ్డు, గుంటూరు-522003, ఎ.పి.,
ఫోన్:9985202444,9676444469

సేఫ్ డిపాజిట్ లాకర్ హైరర్స్‌కు నోటీసు
లాకర్‌తో ఉన్న సేఫ్ డిపాజిట్ లాకర్ అద్దెదారుల సమాచారం కొరకు ఇది తెలియజేయబడుతుంది. సేఫ్ డిపాజిట్ లాకర్ల వార్షిక అద్దె ఛార్జీల చెల్లింపులో కొన్ని సంవత్సరాలు డిఫాల్ట్, వారి పేర్లకు వ్యతిరేకంగా పేర్కొన్న సంఖ్యలు వారు కలిగి ఉన్న దిగువ ఆకృతిలో ఇవ్వబడ్డాయి. నోటీసుల డిపాజిట్ మరియు రిమైండర్లు మరియు సేఫ్ డిపాజిట్ లాకర్లు ఉన్నప్పటికీ గత మూడు సంవత్సరాల నుండి నిర్వహణలో లేవు. సేఫ్ డిపాజిట్ లాకర్ల ఒప్పందం క్రింద బ్యాంకు లీజు నిబంధనను అమలు చేస్తుంది మరియు కిరాయి బకాయిలు చెల్లించినట్లయితే లాకర్లు తెరవబడును మొత్తంగా ఈ నోటీసు ప్రచురించబడిన 7 రోజుల నుండి రిస్క్ మరియు కిరాయిదారుల ఖర్చు బ్యాంకుకు చెల్లించబడదు.

క్రసం.	లాకర్ నంబరు	పేరు
1	30	శ్రీ.రేనిశెట్టి మాణిక్యరావు
2	48	శ్రీ.అక్బర్ ఖాన్ పఠాన్
3	138	శ్రీమతి. పవిత్ర కొండబోలు
4	146	శ్రీ.గ్రాంధీ వెంకటేశ్వరరావు
5	155	శ్రీ.అమర్‌నాథ్ తవిడి శెట్టి

తేది:27.09.2024
శాఖ మేనేజర్ కర్నాటక బ్యాంక్

ఫారం-B
బహిరంగ ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్టసీ (లిక్విడేషన్ ప్రొసెస్) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ 12 క్రింద)
M/s.మాత ఎనర్జీ లిమిటెడ్ యొక్క స్టేక్ హోల్డర్స్‌కి గమనిక

వ.నెం.	వివరములు	వివరములు
1.	కార్పొరేట్ డెటార్ పేరు	M/s. మాత ఎనర్జీ లిమిటెడ్
2.	కార్పొరేట్ డెటార్ కంపెనీ నమోదు తేది	11-02-2002
3.	కార్పొరేట్ డెటార్ నమోదు కాబడిన / రిజిస్టర్ కాబడిన అథారిటీ	ఆర్‌ఓసి-విజయవాడ
4.	కార్పొరేట్ డెటార్ యొక్క కార్పొరేట్ ఐడెంటిటీ నెంబరు / లిమిటెడ్ లయబిలిటీ ఐడెంటిఫికేషన్ నెంబరు	U40109AP2002PLC038483
5.	కార్పొరేట్ డెటార్ యొక్క నమోదిత కార్యాలయం మరియు ప్రిన్సిపల్ ఆఫీస్ (ఏదేని) చిరునామా :	503, టోపాజ్ బిల్డింగ్, పంజాగుట్ట, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా, 500082.
6.	ఇన్‌సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ముగింపు తేది	18-09-2024
7.	కార్పొరేట్ డెటార్‌కు సంబంధించి లిక్విడేషన్ ప్రారంభ తేది	18-09-2024 (NCLT ఆర్డర్ తేది) (ఆర్డర్ యొక్క ధృవీకరించబడిన కాపీ 26-09-2024 తేదీన లిక్విడేటర్ ద్వారా స్వీకరించబడినది)
8.	ఐబిబిఐతో రిజిస్టర్డ్ అయి లిక్విడేటర్ గా వ్యవహరిస్తున్న ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్ పేరు మరియు రిజిస్ట్రేషన్ నెంబరు	కాశి శ్రీనివాస్ IBBI/IPA-003/IPA-ICAI-N-00237/2019 -2020/12840
9.	ఐబిబిఐతో నమోదైన ప్రకారం లిక్విడేటర్ యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	1-2-37/4B, ఫ్లాట్ నెం-4బి, జైన్స్ భవానీ రెసిడెన్సీ, స్ట్రీట్ నెం.3, కాకతీయనగర్, హబ్సీగూడ, హైదరాబాద్-500007. E-Mail: Srinivaskashyap111080@gmail.com
10.	లిక్విడేటర్ తో సంప్రదించుటకు వినియోగించే చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం.104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరి హిల్స్, హైదరాబాద్-500033, తెలంగాణ. E-Mail : rp.mataenergy@gmail.com
11.	క్లెయిమ్‌లు దాఖలు కొరకు చివరి తేది	26-10-2024 (26-09-2024 నుండి 30 రోజులు)

నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్, IBC, 2016 యొక్క సెక్షన్ 33 క్రింద **18-09-2024**న **M/s. మాత ఎనర్జీ లిమిటెడ్** యొక్క లిక్విడేషన్ ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారని ఇందుమూలంగా తెలియజేయడమైనది. **సదరు ఆర్డర్ కాపీ 18-09-2024 (NCLT ఆర్డర్ తేది)** ఆర్డర్ యొక్క ధృవీకరించబడిన కాపీ **26-09-2024 తేదీన లిక్విడేటర్ గారికి అందజేయబడినది.** ఎంట్రీ నెం.10 వద్ద తెలిపిన చిరునామా వద్ద లిక్విడేటర్‌కు **26-10-2024**న లేదా ఆలోగా రుజువుతో తమ క్లెయిమ్‌లను దాఖలు చేయవల్సిందిగా M/s. **మాత ఎనర్జీ లిమిటెడ్** యొక్క స్టేక్‌హోల్డర్స్‌ను ఇందుమూలంగా కోరడమైనది. ఆర్థిక రుణదాతలు ఎలక్ట్రానిక్ విధానం ద్వారా మాత్రమే రుజువుతో సహా తమ క్లెయిమ్‌లు దాఖలు చేయాలి. ఇతర రుణదాతలు అందరూ స్వయంగా, తపాలా ద్వారా లేదా ఎలక్ట్రానిక్ విధానం ద్వారా రుజువుతో సహా క్లెయిమ్‌లు దాఖలు చేయవచ్చును. **తప్పుదోవ పట్టించే లేదా తప్పుడు రుజువులతో క్లెయిమ్‌లు సమర్పించినచో జరిమానాలు విధించబడును.** లిక్విడేషన్ ప్రక్రియలో ఒక వాటాదారు తన క్లెయిమ్‌లను సమర్పించని పక్షంలో, కార్పొరేట్ ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్‌లో అటువంటి వాటాదారు సమర్పించిన కెయిమ్‌లు ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016 సెక్షన్ 38 క్రింద సమర్పించబడినట్లు పరిగణించబడుతుంది. క్లెయిమ్ ఫామ్స్‌ను లిక్విడేషన్ ప్రొసెస్ ఫారమ్‌ల డౌన్‌లోడ్ విభాగం నుండి https://ibbi.gov.in/home/downloads నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

తేది : 28-09-2024
ప్రదేశం : హైదరాబాద్
కాశి శ్రీనివాస్
Regd. No: IBBI/IPA-003/IPA-ICAI-N-00237/2019 -2020/12840
M/s. మాత ఎనర్జీ లిమిటెడ్ కొరకు లిక్విడేటర్

kotak
కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్
రిజిష్టర్డు ఆఫీసు: 27బికెసి, సి-27, జి-బ్లాక్, బంద్ర కుర్ల, కాంప్లెక్స్, బంద్ర (ఈస్ట్), ముంబయి-400051.
బ్రాంచి ఆఫీసు: 6-3-1109/1, 2వ అంతస్తు, నవభారత్ చాంబర్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082.

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
(ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(1)తో చదువబడే అనుబంధం-4 ప్రకారం)
ఏదైతే, క్రింది సంతకందారు, **కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్,** ఒక బ్యాంకింగ్ కంపెనీ అనగా., బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్, 1949తో దీని రిజిష్టర్డు ఆఫీసు: 27బికెసి, సి-27, జి-బ్లాక్, బంద్ర కుర్ల, కాంప్లెక్స్, బంద్ర (ఈస్ట్), ముంబయి-400051 మరియు బ్రాంచి ఆఫీసు: 6-3-1109/1, 2వ అంతస్తు, నవభారత్ చాంబర్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082 యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, **తేది: 26 జనవరి, 2024 నాటి డిమాండ్ నోటీసు** జారీచేసి, మరియు **లోన్ ఖాతా నం. హెచ్‌ఎఫ్38827165 (సిఎన్ఆర్ నం.109159965) & ఓడి లోన్ ఖాతా నం. 2512675127 సిఆర్ఎన్ (225978884)**తో రుణగ్రహీతలు/పార్టీలు **1) శ్రీ షేక్ మహబూబ్ సుభాని, తండ్రి శ్రీ షేక్ ప్యారెజాన్ షేక్,** డోర్ నం.23-12-10, 1వ లెఫ్ట్, ఓగిరాల వారి వీధి, సత్యనారాయణపురం, విజయవాడ-520011 **మరియు: శ్రీ షేక్ మహబూబ్ సుభాని,** 27-7-69, స్వర్ణ ప్యాలేస్ ప్రక్కన, గవర్నర్‌పేట్, విజయవాడ-520 002, **మరియు: 1. శ్రీ షేక్ మహబూబ్ సుభాని,** తండ్రి శ్రీ షేక్ ప్యారెజాన్ షేక్, డోర్ నం.23-2-35, భగత్‌సింగ్ రోడ్, సత్యనారాయణపురం, విజయవాడ-520011 **(రుణగ్రహీత), 2. శ్రీమతి షేక్ ముస్తారి బేగం,** భర్త షేక్ మహబూబ్ సుభాని, డోర్ నం. 28-24-29, హుసేన్ వీధి, అరుండల్‌పేట, విజయవాడ-520002. **మరియు: 2. శ్రీమతి షేక్ ముస్తారి బేగం,** భర్త షేక్ మహబూబ్ సుభాని,డోర్ నం.23-2-35, భగత్‌సింగ్ రోడ్, సత్యనారాయణపురం, విజయవాడ-520011 **(సహ-రుణగ్రహీత), 3. స్టాండర్డ్ ఎంటర్‌ప్రైజెస్,** ప్రతినిధియైన దీని యజమాని **శ్రీ షేక్ మహబూబ్ సుభాని,** 27-7-69, స్వర్ణ ప్యాలేస్ ప్రక్కన, గవర్నర్‌పేట్, విజయవాడ-520 002, **(హామీదారు)** అనువారిని సదరు నోటీసు స్వీకరణ తేది నుండి **60 రోజుల్లోగా 25.06.2024** నాటికిగల నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు **హోమ్ లోన్ అగ్రిమెంట్ నం. హెచ్‌ఎఫ్38827165 లోన్-1** కొరకు **రూ.1,34,14,559.86 పై.లు (రూపాయలు ఒక కోటి ముప్పై నాలుగు లక్షల పద్నాలుగు వేల ఐదు వందల యాభై తొమ్మిది మరియు ఎనభై ఆరు పైసలు మాత్రమే) & ఓవర్‌డ్రాఫ్ట్ లోన్ అగ్రిమెంట్ నం. 2512675127 లోన్-2** కొరకు **రూ.24,91,960/- (రూపాయలు ఇరువై నాలుగు లక్షల తొంబై ఒక వేల తొమ్మిది వందల అరవై మాత్రమే),** ఏదైతే సరాసరి మొత్తాలు **రూ.1,59,06,519.86 పై.లు (రూపాయలు ఒక కోటి యాభై తొమ్మిది లక్షల ఆరు వేల ఐదు వందల పందొమ్మిది మరియు ఎనభై ఆరు పైసలు మాత్రమే)**లను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.
కావున పేర్కొన్న రుణగ్రహీత/లు/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు/ తాకట్టుదారు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/తాకట్టుదారుకు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, సదరు రూల్స్ యొక్క రూల్ 9తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని క్రింది సంతకందారు ఇందు దిగువ వివరించిన ఆస్తిని **24 సెప్టెంబర్-2024న స్వాధీనంచేసుకున్నారు.**
ప్రత్యేకించి ఇందు పై పేర్కొన్న రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు/తాకట్టుదారు మరియు సర్వజనులను ఇందుమలూంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, **కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్**కు **25.06.2024** నాటికిగల మొత్తాలు **హోమ్ లోన్ అగ్రిమెంట్ నం. హెచ్‌ఎఫ్38827165 లోన్-1** కొరకు **రూ.1,34,14,559.86 పై.లు (రూపాయలు ఒక కోటి ముప్పై నాలుగు లక్షల పద్నాలుగు వేల ఐదు వందల యాభై తొమ్మిది మరియు ఎనభై ఆరు పైసలు మాత్రమే) & ఓవర్‌డ్రాఫ్ట్ లోన్ అగ్రిమెంట్ నం. 2512675127 లోన్-2** కొరకు **రూ.24,91,960/- (రూపాయలు ఇరువై నాలుగు లక్షల తొంబై ఒక వేల తొమ్మిది వందల అరవై మాత్రమే),** ఏదైతే సరాసరి మొత్తాలు **రూ.1,59,06,519.86 పై.లు (రూపాయలు ఒక కోటి యాభై తొమ్మిది లక్షల ఆరు వేల ఐదు వందల పందొమ్మిది మరియు ఎనభై ఆరు పైసలు మాత్రమే)**లను మరియు **26.06.2024** నుండి రియలైజేషన్/ పూర్తి చెల్లింపు తేదీకి వరకు కాంట్రాక్ట్యువల్ రేటున తదుపరి వడ్డీ మరియు సబ్సిట్యూట్ వడ్డీ, ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు మరియు చార్జీలు మొ॥వాటిని చెల్లించుటకులోబడి ఉంటుంది.
తదుపరి, రుణగ్రహీత సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.
కెఎంబిఎల్‌కు తాకట్టుపెట్టిన స్థిరాస్తుల వివరణాత్మక వివరణ: ఆస్తి-1: సేల్ డీడ్ డాక్యుమెంట్ నం.11472/2017 తేది: 17.10.2017 క్రింద కవరైన ఆస్తి యొక్క షెడ్యూలు: విజయవాడ గ్రామ భాగం, సత్యనారాయణపురం, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ జిల్లా-రిజిస్ట్రీ, విజయవాడ, కృష్ణా జిల్లా వద్దగల భగత్‌సింగ్ రోడ్, ఆర్ఎస్ నం.126/2, మున్సిపల్ వార్డు నం.23, కొత్త వార్డు నం.47, ప్రస్తుత అసెస్మెంట్ నం. 435495, కొత్త అసెస్మెంట్ నం.125312, పాత అసెస్మెంట్ నం.17768, పర్యావసాన అసెస్మెంట్ నం.17768/1, డోర్ నం.23-2-35తో దానిలో గ్రౌండ్ మరియు మొదటి అంతస్తుల ఆర్‌సిసి భవనముతోపాటు 243.77చ.గ.లు (203.82చ.మీ.)ల విస్తీర్ణపు సైటు. **సరిహద్దులు: ల్యాండ్‌కు సరిహద్దులు: తూర్పు: కాలిదండి వెంకటపతి రాజుచేత ఇతరులకు విక్రయించిన ఆస్తి, దక్షిణం: ములుగు శ్రీనివాస్ ఆస్తి, పడమర: మున్సిపల్ రోడ్, ఉత్తరం: కడియాల వేంకటేశ్వర్ రావుచేత ఇతరులకు విక్రయించిన ఆస్తి.**
ఆస్తి-2: సేల్ డీడ్ డాక్యుమెంట్ నం.11473/2017 తేది: 17.10.2017 క్రింద కవరైన ఆస్తి యొక్క షెడ్యూలు: విజయవాడ గ్రామ భాగం, సత్యనారాయణపురం, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ జిల్లా-రిజిస్ట్రీ, విజయవాడ, కృష్ణా జిల్లా వద్దగల భగత్‌సింగ్ రోడ్, ఆర్ఎస్ నం.126/2, మున్సిపల్ వార్డు నం.23, కొత్త వార్డు నం.47, కొత్త అసెస్మెంట్ నం.125312, పాత అసెస్మెంట్ నం.17768, పర్యావసాన అసెస్మెంట్ నం.17768/1, డోర్ నం.23-2-35తో దానిలో గ్రౌండ్ మరియు మొదటి అంతస్తుల ఆర్‌సిసి భవనముతోపాటు 257.23చ.గ.లు (215చ.మీ.)ల విస్తీర్ణపు సైటు. **సరిహద్దులు: ల్యాండ్‌కు సరిహద్దులు: తూర్పు: కాలిదండి వెంకటపతి రాజుచేత ఇతరులకు విక్రయించిన ఆస్తి, దక్షిణం: సాగి భగవాన్ ఆస్తి, పడమర: మున్సిపల్ రోడ్, ఉత్తరం: వెండీకు చెందిన ఆస్తి.**
అన్ని ప్రస్తుత భవనాలు& దానిపై నిర్మానాలతోసహా మరియు సదరు తాకట్టు తేది నుండి/ తరువాత ఏ సమయమునైనా నిలిపి/నిర్మాణాల భవనాలు& నిర్మానాలు మరియు దానికి అదనంగా ఉన్నవన్నీ మరియు ఫిక్షర్స్& ఫర్నీచర్స్ మరియు నేలకు అటాచ్‌చేయబడిన లేదా పర్మినెంట్ ఏవేని నేలకు అటాచ్‌చేయబడిన, ప్రస్తుత& భవిష్యత్ రెండింటి ఫాస్టెనెడ్ ప్లాంట్& మిషనరీతోసహా.

తేది: 28.09.2024
ప్రదేశం: విజయవాడ
కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ తరపున,
అధీకృత అధికారి.

ఆశయ సాధనకు అంకితమవుదాం

బర్ధన్ శత జయంతి సభలో వక్తల పిలుపు

సభలో మాట్లాడుతున్న కె రామకృష్ణ, వేదికపై వి శ్రీనివాసరావు తదితరులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో
పేద ప్రజలకు అండగా ఉంటూ సామాజిక న్యాయం సాధించటానికి ఎబి బర్ధన్, సీతారాం ఏచూరి వంటి కమ్యూనిస్టు యోధుల ఆశయ సాధనకు నేతలంతా కంకణబద్ధులు కావాల్సి ఉందని వక్తలు పేర్కొన్నారు. సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి ఎబి బర్ధన్ శత జయంతి సభ శుక్రవారం దాసరి భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ బర్ధన్ తొలితరం కమ్యూనిస్టు మేధావని, బహుభాషా కోవిదుడని కొనియాడారు. యుపిఎ 1 ప్రభుత్వాన్ని సమన్వయ కమిటీ ద్వారా నడిపించిన నేత అన్నారు. బర్ధన్ విలువలకు సిద్ధాంతానికి కట్టుబడి పని చేశారని తన యావదాస్తిని పార్టీకి ఇచ్చేశారని చెప్పారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఇతర పార్టీలపై ఆధారపడినట్లు అనిపించటం లేదన్నారు. మంత్రివర్గంలో కీలక శాఖలు బిజెపి వద్దే ఉన్నాయని ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను ఇతర పార్టీలకు తెలియనీయటం లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రతిష్ఠతను దెబ్బతీస్తున్నారని విమర్శించారు. ఇష్టం ఉన్నా లేకున్నా మతాన్ని రాజకీయాల్లోకి లాక్కువస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు మాట్లాడుతూ వామపక్ష ఐక్యతకు బర్ధన్ విశేష కృషి చేశారన్నారు. బిజెపికి వ్యతిరేకంగా లౌకిక శక్తుల ఐక్యత కోసం ముఖ్యపాత్ర పోషించారని కొనియాడారు. తమ ఉనికికే ప్రమాదం వస్తుందని భయంతో టిడిపి, జనసేన పార్టీలు బిజెపితో అంటకాగుతున్నాయని విమర్శించారు. వెంకటేశ్వరస్వామి లౌకికదేవుడు అన్నారు. రాష్ట్రంలో మత ఘర్షణలు సృష్టించి ప్రజలను మతాల వారీగా విభజించి అధికారం చేజిక్కించుకోవాలని బిజెపి ప్రయత్నిస్తున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానాన్ని కేంద్రం తన ఆధీనంలోకి తీసుకునేందుకు కుట్ర చేస్తుందన్నారు. లడ్డూ కల్తీ చాటున మతోన్మాదం ఉందని, దీనిని చూస్తు ఊరుకోకూడదన్నారు. మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడటమే బర్ధన్‌కి నిజమైన నివాళి అన్నారు. సభకు అధ్యక్షత వహించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ మాట్లాడుతూ 2004లో దేశంలో వచ్చిన మార్పు వల్ల యుపిఎ 1 కాలంలో ప్రభుత్వాన్ని నడపటంలో ఎబి బర్ధన్ చాకచక్యంగా వ్యవహరించారని చెప్పారు. గ్రామీణ ప్రజల కోసం ఉపాధి హామీ పథకం, కనీస ఉమ్మడి ప్రణాళిక, సమాచార హక్కు చట్టం రూపొందించటంలో బర్ధన్ కీలకపాత్ర పోషించారని చెప్పారు. సిపిఐ(ఎంఎల్) రాష్ట్ర నాయకులు జాస్తి కిషోర్ బాబు మాట్లాడుతూ అవినీతి పాలకులు ప్రజల్ని కూడా అవినీతి దారిలోకి తెస్తున్నారని చెప్పారు. వర్గ రాజకీయాలపై ప్రజలకు అవగాహన కలిగించాలని సూచించారు. సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర నాయకులు డి.హరినాథ్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం బర్ధన్ కమ్యూనిస్టు ఉద్యమాన్ని నడిపిన మహారాష్ట్ర కేంద్రంగా కోరేగావ్ అంశాన్ని ముందుకు తీసుకువచ్చి వరవరరావు లాంటి వామపక్షవాదుల్ని జైల్లో పెట్టారని చెప్పారు. ఎంసిపిఐ రాష్ట్ర నాయకులు ఎన్.కె.భదరీనారాయణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో వామపక్షాల ప్రభావం అధికంగా ఉండటం వల్ల ఏపీలో మత ఘర్షణలు జరుగుతున్నాయని అన్నారు. ఆర్‌ఎస్‌పి ఉభయ తెలుగు రాష్ట్రాల నాయకుడు జానకిరామ్ మాట్లాడుతూ ఢిల్లీలో జరిగే వామపక్ష ఉద్యమాల్లో తెలుగు వారే అధికంగా ఉంటారని చెప్పారు. గతంలో ప్రధాన మంత్రి అయ్యే అవకాశాలు వచ్చిన ప్రజా పక్షాన నిలబడిన వామపక్షాల నాయకులు తిరస్కరించారని గుర్తు చేశారు. బర్ధన్, సీతారాం ఏచూరి వంటి నేతల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఇంకా ఈ సభలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, మరో సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణ మూర్తి, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ తదితరులు మాట్లాడారు. అంతకు ముందు ఎబి బర్ధన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.



సంతాప సభలో మాట్లాడుతున్న ఎం.ఎ.గఫూర్, పక్కన తులసిరెడ్డి, బి.నారాయణ తదితరులు

ఏచూరి ఆశయ సాధనకు కృషి

- సంతాప సభలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్
- సంకీర్ణ సర్కార్ల ఏర్పాట్లలో క్రియాశీలక పాత్ర : తులసిరెడ్డి

ప్రజాశక్తి - కడప ప్రతినిధి
సీతారాం ఏచూరి ఆశయ సాధనకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్ అన్నారు. సీతారాం ఏచూరి సంతాప సభను కడప ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం నిర్వహించారు. సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గఫూర్ మాట్లాడుతూ.. రాజ్యాంగం, లౌకిక, ప్రజాస్వామ్య మౌలిక విలువల పరిరక్షణ కోసం అహర్నిశలు శ్రమించిన గొప్ప నాయకుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. పార్లమెంటుకు దారిదీపం లాంటి నాయకుడిని దేశం కోల్పోయిందని తెలిపారు. సిపిఎంలో అగ్రగణ్యులైన పుచ్చలపల్లి సుందరయ్య, బసవపున్నయ్య, హరికిషన్‌సింగ్ సుర్జీత్ వంటి ఉద్దండుల సహచర్యంలో సీతారాం ఏచూరి ఎదిగారన్నారు. ప్రపంచంలో సోషలిస్టు దేశాలు కూలుతున్న సమయంలో సోషలిజం ప్రపంచానికి శరణ్యమని తీర్మానాన్ని ప్రవేశపెట్టారని కొనియాడారు. పిసిసి అధికార ప్రతినిధి ఎన్.తులసిరెడ్డి మాట్లాడుతూ.. విలక్షణ, విశిష్ట వ్యక్తిత్వం కలిగిన నాయకుడిగా ఏచూరి నిలిచిపోయారన్నారు. రాజ్యసభలో ఉత్తమ పార్లమెంటేరియన్‌గా నిలవడంతో పాటు దేశంలోని ఫాసిస్ట్ శక్తులకు వ్యతిరేకంగా ఏర్పడిన కూటములను ఐకమత్యంగా నిలపడంలో కృషి చేశారన్నారు. ప్రజాస్వామ్య, లౌకిక, రాజ్యాంగ పరిరక్షణ వాదిగా ఏచూరి కీర్తి గడించారన్నారు. సిపిఐ జిల్లా పూర్వ కార్యదర్శి బి.నారాయణ మాట్లాడుతూ.. సోషలిజం పరివర్తన దశకు చేరుకోవాలంటే మతతత్వ శక్తులను పారదోలాలని ఏచూరి చెప్పారని గుర్తు చేసుకున్నారు. మున్సిపల్ మాజీ చైర్మన్ హరినాథ్ మాట్లాడుతూ.. యునైటెడ్ ఫ్రంట్, యుపిఎ, ఇండియా వేదిక ఏర్పాటులో ఏచూరి క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, సిపిఐ (ఎంఎల్) జిల్లా నాయకులు డబ్ల్యు.రాము, రమణయ్య, ఆర్‌ఎస్‌పి, ఫార్వర్డ్ బ్లాక్, బిఎస్‌పి, ఆమ్ ఆద్మీ, మహాజన పార్టీ, లోక్‌సత్తా నాయకులు, మేధావులు తదితరులు పాల్గొన్నారు.

1 నాటికి నూతన కల్లు విధానం ప్రకటించాలి

- గీత కార్పొరేషన్‌ను తక్షణం పునరుద్ధరించాలి
- ఎపి కల్లుగీత కార్మిక సంఘం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో
రాష్ట్రంలో కేరళ తరహా కల్లుగీత కార్మికులకు ఒక సమగ్ర విధానాన్ని తీసుకురావాలని ఎపి కల్లుగీత కార్మిక సంఘం డిమాండ్ చేసింది. సంక్షోభం, సవాళ్లను ఎదుర్కొంటున్న గీత వృత్తిలో ఉపాధి అవకాశాలు పెంచేలా నూతన కల్లు విధానాన్ని అక్టోబరు ఒకటిలోపు ప్రకటించాలన్నారు. కల్లుగీత కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా పెద్దయెత్తున ఆందోళనలు చేపడతామని పేర్కొంది. శుక్రవారం విజయవాడలోని బాలోత్సవ్ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఎపి కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుత్తిగ నరసింహమూర్తి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం స్వదేశీ, విదేశీ మద్యం పేరుతో కార్పొరేట్‌లకు మేలు చేసేందుకు కల్లుగీత వృత్తిని నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. ఆదాయమే ప్రధానాంశంగా కాకుండా కేరళ తరహాలో పరిమిత సంఖ్యలో మద్యం షాపులను ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. పక్క రాష్ట్రాలు గీత వృత్తిని కాపాడేందుకు అనేక రకాల చర్యలు తీసుకుంటుండగా, రాష్ట్ర ప్రభుత్వం మద్యం అమ్మకాలను పెంచేందుకు చర్యలు తీసుకోవడం సరైంది కాదన్నారు. కేరళ రాష్ట్రంలో తాటి, ఈత, కొబ్బరి ఉత్పత్తుల తయారీని పరిశ్రమగా గుర్తించి 26 రకాల ఉత్పత్తులను చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోనూ కల్లు విధానాన్ని రూపొందించాలని డిమాండ్ చేశారు. గీత వృత్తి చేస్తూ మృతిచెందిన కార్మికులకు రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేసియాను ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతి గీత కార్మికుడికీ మూడెకరాల భూమిని కేటాయించాలన్నారు. గీత కార్పొరేషన్‌ను తక్షణమే పునరుద్ధరించాలన్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాకా రామచంద్రారావు మాట్లాడుతూ.. ప్రతి చెట్టుకూ రూ.10 చొప్పున పన్ను కట్టించుకుని ఆ చెట్టుపై వృత్తిదారునికి హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. నీర, ఇతర ఉత్పత్తుల పరిశ్రమలు ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయాలని కోరారు. గీత వృత్తిని ఆధునీకరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే కల్లును శీతల పానీయంగా అభివృద్ధి చేయాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం తరహాలో వృత్తిదారులకు సేఫ్టీ మోకులు ఇవ్వాలని, కల్లు నిల్వ వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. తూర్పుగోదావరిలోని నిడదవోలులో వున్న రాష్ట్ర తాటిబెల్లం ఫెడరేషన్‌కు నిధులు కేటాయించి, బెల్లానికి మార్కెట్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఎపి చేతి వృత్తి సంఘాల రాష్ట్ర కన్వీనర్ ఎం భాస్కరయ్య మాటాడుతూ.. టిడిపి కూటమి ఎన్నికలకు ముందు వృత్తిదారులకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. వృత్తిదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందించాలని అన్నారు. వృత్తిదారులందరికీ 50 ఏళ్లకే పెన్షన్ ఇవ్వాలన్నారు. గీత కార్మికులకు నిధులు కేటాయించి వృత్తి నైపున్యత పెంచేందుకు చర్యలు తీసుకోవాల న్నారు. ఈ సమావేశంలో ఎపి కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చంటి, బి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి కె మునిస్వామి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షంగా వైసిపి వైఫల్యం

- టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు యనమల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో
ప్రతిపక్షంగా వైసిపి 100 రోజుల్లో వైఫల్యం చెందిందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్సీ యనమల రామకృష్ణుడు విమర్శించారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల సంక్షేమం జగన్‌కు పట్టదన్న విషయం వంద రోజుల తన వైఖరిని చూస్తే అర్థమవుతుందన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

కళకళలాడుతున్న నీటిపారుదల వ్యవస్థ : శ్రీనివాసులురెడ్డి
చంద్రబాబు అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో పాలనలో నీటిపారుదల వ్యవస్థ కళకళలాడుతుందని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వైసిపి హయాంలో నీటిపారుదల ప్రాజెక్టులను గాలికొదిలేశారని విమర్శించారు. ప్రాజెక్టులపై అవగాహన లేకపోవడం వల్లే గత ఐదేళ్లలో నీటి ప్రాజెక్టులు మూలన పడ్డాయని పేర్కొన్నారు.

తిరుపతిలో అనస్థీషియోలాజిస్టుల 33వ రాష్ట్ర సదస్సు ప్రారంభం

ప్రజాశక్తి- తిరుపతి
ఇండియన్ సొసైటీ ఆఫ్ అనస్థీషియోలాజిస్ట్‌ల 33వ రాష్ట్ర స్థాయి సదస్సు తిరుపతిలోని ఓ ప్రైవేటు కన్వెన్షన్ సెంటర్‌లో శుక్రవారం ప్రారంభమైంది. ఈ సదస్సులో 'మెకానికల్ వెంటిలాషన్ డిఫికల్ట్ ఎయిర్‌వే ఆల్ట్రాసౌండ్ గైడెడ్ నర్వ్ బ్లాక్స్ ' అనే అంశంపై వర్క్‌షాపును నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వర్క్‌షాప్‌లను నిర్వహించగా దాదాపు 300 మంది ప్రతినిధులు హాజరై సుదీర్ఘంగా పలు కీలక అంశాలపై చర్చించారు. నేషనల్ అకడమిక్ చైర్మన్ డాక్టర్ ఎంవి భీమేశ్వర్, ఐఆర్‌సిఎఫ్ చైర్మన్ ఉన్‌ఎస్పి చక్రరావు హాజరై సదస్సులో కీలకోపన్యాసం చేశారు. ఈ సదస్సులో డాక్టర్ అచ్యుత్, డాక్టర్లు కామేశ్వరరావు, ఠాగోర్, కుచేలబాబు, సూరిశెట్టి, రాధ, ప్రదీప్, జిసి మెంబర్ డాక్టర్ కృష్ణారెడ్డి హాజరై వివిధ అంశాలపై ప్రసంగించారు. శనివారం ఉదయం కాన్ఫరెన్స్‌ను నిర్వహిస్తున్నామని, దాదాపు 1000 మందికి పైగా ప్రతినిధులు ఈ సదస్సులో భాగస్వామ్యమై వివిధ అంశాల పై సమగ్రంగా చర్చించనున్నట్లు అనస్థీషియా డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఉప్పులేటి తారక ప్రసాద్ తెలిపారు.

హమాలీలకు దసరా బోనస్ రూ.15 వేలకు పెంచాలి

- ఎపి పౌర సరఫరాల సంస్థ హమాలీల రాష్ట్ర యూనియన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో
దసరా బోనస్ రూ.600 నుంచి రూ.15 వేలకు పెంచి తక్షణమే జిఓ కూడా ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఎపి పౌర సరఫరాల సంస్థ హమాలీల రాష్ట్ర యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు యూనియన్ గౌరవాధ్యక్షులు, అధ్యక్ష, కార్యదర్శులు కె ఉమామహేశ్వరరావు, ఆర్ కృష్ణ, ఎస్ ఉదయభాస్కరరావు.. ఎమ్‌డి మరజీర్ జిలాని సమూల్‌ను శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. హమాలీల కూలి రేట్లు గత ఒప్పందం 31.12.2023తో ముగుస్తుందని, కూలిరేట్లు పెంచి 01.01.2024 నుంచి క్వింటాలుకు రూ.25 నుంచి రూ.40లకు పెంచాలని నేతలు విజ్ఞప్తి చేశారు. 12.10.24న దసరా పండగ నేపథ్యంలో బోనస్ హమాలీలందరికీ ఇవ్వాల్సి ఉందన్నారు.

రమ్య హత్య కేసులో ఉరిశిక్ష తీర్పుపై విచారణ

ప్రజాశక్తి-అమరావతి: గుంటూరులో బిటెక్ విద్యార్థిని నల్లపు రమ్య హత్య కేసులో కింది కోర్టు ఉరిశిక్ష విధించిన దోషి కుంచాల శశికృష్ణ మానసిక పరిస్థితిపై నివేదిక సమర్పించాలని గుంటూరు జిల్లా కలెక్టరు, డిఎస్‌పి, రాజమండ్రి కేంద్ర కారాగార సూపరింటెండెంట్లను హైకోర్టు ఆదేశించింది. రెండు వారాల్లో ఈ వివరాలతో నివేదికలు ఇవ్వాలంది. విచారణను అక్టోబరు 22కు వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ కంచిరెడ్డి సురేష్ రెడ్డి, జస్టిస్ కొనకంటి శ్రీనివాసరెడ్డితో కూడిన డివిజన్ బెంచ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. శశికృష్ణ మానసిక పరిస్థితి, జైల్లో ఉన్నప్పుడు అతని వ్యవహార శైలి, కుటుంబ నేపథ్యం, సామాజిక-ఆర్థిక నేపథ్యం, నేర చరిత్ర, విద్య, కుటుంబ పరిస్థితి, ఆర్థిక స్థితిగతులపై రెండు వారాల్లోగా నివేదిక ఇవ్వాలంది. వట్టిచెరుకూరుకు చెందిన శశికృష్ణ ప్రేమ పేరుతో బిటెక్ విద్యార్థిని నల్లపు రమ్య వెంటపడి వేధించేవాడు. ప్రేమను ఆమె తిరస్కరించడంతో 2021 ఆగస్టు 15న కత్తితో 8 సార్లు పొడిచి హత మార్చాడు. ఈ కేసులో స్పెషల్ ఫాస్ట్ ట్రాక్ కోర్టు 2022 ఏప్రిల్ 29న శశికృష్ణకు ఉరిశిక్ష విధిస్తూ తీర్పు చెప్పింది. ఆ తీర్పును ఖరారు చేయాలని కింది కోర్టు రాసిన లేఖపైన, ఆ తీర్పును రద్దు చేయాలని శశికృష్ణ దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్ పైన హైకోర్టు విచారణలో భాగంగా ధర్మాసనం పై వివరాలు కోరింది.

నందిగం సురేష్‌కు బెయిల్ ఇవ్వొద్దు

- హైకోర్టులో పోలీసుల వాదన

ప్రజాశక్తి-అమరావతి
టిడిపి ప్రధాన కార్యాలయంపై దాడి కేసు నిందితుడైన వైసిపికి చెందిన మాజీ ఎంపి నందిగం సురేష్‌కు బెయిల్ మంజూరు చేయొద్దని పోలీసులు శుక్రవారం హైకోర్టులో వాదించారు. బెయిల్ ఇవ్వాలంటూ నందిగం వేసిన పిటిషన్‌లో హైకోర్టు ఆదేశాల మేరకు పోలీసులు కౌంటర్ దాఖలు చేశారు. దాడి ఘటనా స్థలంలో నందిగం ఉన్నారని, పలువురు సాక్ష్యాలే కాకుండా ఇతర నిందితులు కూడా ఆ మేరకు చెప్పారని తెలిపారు. ఈ మేరకు గూగుల్ టైమ్‌ను కూడా సేకరించామన్నారు. ఐఫోన్లు పోయాయని చెబుతున్న నందిగం ఆ మేరకు ఫిర్యాదు చేయలేదన్నారు. దీనిపై అక్టోబరు ఒకటిన హైకోర్టు విచారణ చేయనుంది.

JM FINANCIAL
జెఎం ఫైనాన్షియల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ గుర్తింపు నెంబరు : U67190MH2007PLC74287
రిజిస్టర్డు ఆఫీసు చిరునామా : 7వ అంతస్తు, సినెర్జీ, అప్పాసాహెబ్ మరాటే మార్గ్, ప్రభావతి దేవి, ముంబయి-400 025
T : +91 22 6630 3030 F : +91 1 22 6630 3223. www.Jmfinancialarc.com

అనుబంధం 4 స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
ఏదైతే, జెఎం ఫైనాన్సియల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్, దీని ఆరణ్య-ట్రస్ట్ (ఇకమీదట "జెఎంఎఫ్ఏఆర్‌సి"గాపేర్కొనబడును)యొక్కట్రస్టీగా దీని సామర్థ్యంలో వ్యవహరిస్తున్న యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్‌రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్‌సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (ఇకమీదట "సర్ఫేసి చట్టం"గా పేర్కొనబడును) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (ఇకమీదట "సదరు రూల్స్"గా పేర్కొబడును)లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ పిరమల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో దీవాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌గా తెలిసినది) నుండి అన్ని హక్కులు, టైటిల్ & దానిపై ఇంట్రెస్ట్‌తోపాటుగా క్రియేట్‌చేసిన అంతర్లీన సెక్యూరిటి ఇంట్రెస్ట్‌తోసహా సులోచన గుర్రాల (ఇకమీదట "రుణగ్రహీత(లు)గా పేర్కొనుబడును)కు సంబంధించిన ఫైనాన్సియల్స్ అసెట్స్‌ను పొందినది, సదరు నోటీసు స్వీకరణ తేదినుండి 60 రోజుల్లోపు సదరు నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగిచెల్లించమని రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలను కోరుతూ సంబంధిత తేది నాటి డిమాండ్ నోటీసు జారీచేయబడినది.
రుణగ్రహీతలు / సహ-రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలంచెందిన కారణాంగా, ఇందుమూలంగా రుణగ్రహీతల/సహ-రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు ప్రకటన ఇవ్వడమేమనగా సదరు రూల్స్‌లోని రూల్స్8తో చదువబడే సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (4) క్రిందఅతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ షెడ్యూలు (ఇకమీదట "సదరు ఆస్తి"గా పేర్కొనబడును)లో వివరించిన ఆస్తిని జెఎంఎఫ్ఏఆర్‌సి యొక్క అధీకృత అధికారి స్వాధీనంలోకి తీసుకున్నారు.
ప్రత్యేకించి రుణగ్రహీతలు / సహ-రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకాన్నీ హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో లావాదేవీలు జరపదలచినవారు జెఎంఎఫ్ఏఆర్‌సి వారికి దిగువ పేర్కొన్న మొత్తాలు మరియు చెల్లింపు తేది వరకు దానిపై వడ్డీతోసహా లోబడి ఉంటాయని తెలపడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుటకు అందుబాటులో ఉన్న సమయాన్నిబట్టి, చట్టం, 2002లోని సెక్షన్ 13 యొక్క సబ్‌సెక్షన్ (8) నిబంధనలకు రుణగ్రహీతల/సహ-రుణగ్రహీతల యొక్క దృష్టిని ఆహ్వానించబడుతుంది.

క్ర సం.	రుణగ్రహీత(ల), సహ-రుణగ్రహీత(ల) / హామీదారు(లు), రుణ నెం.	సెక్యుర్డు అసెట్ (స్థిరాస్తి) వివరణ	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం & ఎన్‌పిఏ తేది	స్వాధీనతా తేది
1	రుణ ఖాతా నెంబరు : 02400005819 బ్రాంచ్ పేరు-విజయవాడ **సింహాచలం తాతపూడి & మంగ తాతపూడి,** ఇరువురు : ఫ్లాట్ నెం.ఎఫ్ఎఫ్ 1, 1వ అంతస్తు, శ్రీ లక్ష్మీ సాయి టవర్స్, ప్రసాదం పాడు, శ్రీ శక్తి ఫంక్షన్ హోల్, ప్రసాదంపాడు, కృష్ణా, ఆంధ్రప్రదేశ్-521 108. **ఆఫీస్ చిరునామా :** 59ఏ-20-30ఏ, శ్రీ కాంప్లెక్స్, టీచర్ & నెం.39; స్ కాలనీ, గురునానక్ కాలనీ, ఇడ్లీ & ఇడ్లీ హోటల్ పక్కన, విజయవాడ, కృష్ణా, ఆంధ్రప్రదేశ్-520 008.	ఫ్లాట్ నెం.ఎఫ్ఎఫ్ 1, శ్రీ లక్ష్మి సాయి టవర్స్, మొదటి అంతస్తు, డి.నెం.6-64, ఆర్ఎస్ నెం.88/1, కోళ్లఫామ్ రోడ్, దేవి ప్లాజా దగ్గర, ప్రసాదంపాడు, కృష్ణా, ఆంధ్రప్రదేశ్-521 108.	1) 28.05.2024 2) 24.05.2024 నాటికి రూ. 2,73,763/- (రూపాయలు రెండులక్షల డెబ్బైమూడువేల ఏడువందల అరవైమూడు మాత్రమే) 3) ఎన్‌పిఏ తేది : 28 ఫిబ్రవరి, 2021	24.09.2024

తేది : 28-09-2024
ప్రదేశం : క్రిష్ణా
అధీకృత అధికారి, జెఎం ఫైనాన్సియల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
ఆరణ్య-ట్రస్టు యొక్క ట్రస్టీగా దీని సామర్థ్యంలో వ్యవహరిస్తున్నది

HINDUJA HOUSING FINANCE
హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
సిఐఎన్: U65922TN2015PLC10093, www.hindujahousingfinance.com
కార్పొరేట్ కార్యాలయం : 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సాయిదాపేట, చెన్నై-600015.
రీజినల్ కార్యాలయం : హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, 54-20-10/1ఎ, ఫ్లాట్ నం.43, 3వ అంతస్తు, ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురు, మెయిన్ రోడ్డు, గురునానాక్ కాలనీ, విజయవాడ-520 008.

అనుబంధం-IV స్వాధీనత నోటీసు (స్థిరాస్తి)
ఏదైతే, దిగువసంతకందారు అయిన హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002, క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద తనకు అందించిన అధికారాలను ఉపయోగించుకుంటూ డిమాండ్ నోటీసును జారీ చేయడం జరిగింది. రుణగ్రహీతలు/హామీదారులకు పేర్కొన్న నోటీసు రసీదు తేదీ నుండి 60 రోజులలోపు మొత్తాన్ని చెల్లించాలని పిలువడమైనది. రుణగ్రహీతలు/హామీదారులు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువుతూ సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద అధీకృత అధికారి తనకు అకు ందించిన అధికారాలను వినియోగించుకుంటూ క్రింద వివరించిన ఆస్తిని దిగువసంతకందారుడు స్వాధీనం చేసుకోవడం జరిగింది. రుణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది. ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తికి సంబంధించిన ఏదైనా లావాదేవీలు దానిపై వడ్డీతో పాటు ఇక్కడ పేర్కొన్న మొత్తానికి హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్ చార్జీకి లోబడి ఉంటాయని తెలియజేస్తున్నారు.

క్ర సం.	రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	స్వాధీనతా తేది
1	**1. శ్రీ.కరీమ్ బేగ్, (రుణగ్రహీత) 2. శ్రీ. హాజీ బేగ్ (సహ రుణగ్రహీత) 3. శ్రీ. అహ్మద్ బేగ్ (సహ రుణగ్రహీత) 4. శ్రీ. నసీర్ బేగ్ (సహ రుణగ్రహీత)** ఇరువురి నివాసం : హౌ.నం.1-283, నైజాంపేట, గుడివాడ, గుడివాడ, ఆంధ్రప్రదేశ్-521301. లోన్ అకౌంట్ నం.: **AP/HDB/HYDB/A000000013.**	11.07.2024 రూ.22,30,355/- (ఇరవైరెండు లక్షల ముప్పై వేల మూడు వందల యాభై ఐదు రూపాయలు మాత్రమే)	24-09-2024
	సెక్యూర్డ్ అసెట్ (స్థిరాస్తి) వివరణ : అంశం నం.1 : కృష్ణాజిల్లా, గుడివాడ, 1వ వార్డు వద్ద ఆర్.ఎస్.నం.88 భాగం, ఇంటి బేరింగ్ డో.నం.1/283 / సైట్ వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ మూల్యాంకనం నం.1068002262, సైట్ 262 చ.గ.లు.లేదా 65.1/2 చ.మీ.లు. లేదా 54.76 చ.మీ.లు. మరియు ఉన్న హద్దులు : తూర్పు : ఇ షెడ్యూల్ ఆస్తి, దక్షిణం : అమరున్నిసా ఆస్తి, పడమర : సి షెడ్యూల్ ఆస్తి, ఉత్తరం : మున్సిపల్ రోడ్డు. **అంశం నం.2 :** కృష్ణాజిల్లా, గుడివాడ సబ్ రిజిస్ట్రారర్ పై ఫైల్, 1వ వార్డు వద్ద ఆర్.ఎస్.నం.88 భాగం, ఇంటి బేరింగ్ డో.నం.1/283 / సైట్ వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ మూల్యాంకనం నం.1068002262, సైట్ 262 చ.గ.లు. లేదా 65.1/2 చ.గ.లు. లేదా 54.76 చ.మీ.లు. మరియు ఉన్న హద్దులు : తూర్పు : ఇ షెడ్యూల్ ఆస్తి, దక్షిణం : అమరున్నిసా ఆస్తి, పడమర : సి షెడ్యూల్ ఆస్తి, ఉత్తరం : మున్సిపల్ రోడ్డు. **అంశం నం.3 :** కృష్ణాజిల్లా, గుడివాడ, 1వ వార్డు వద్ద ఆర్.ఎస్.నం.88 భాగం, ఇంటి బేరింగ్ డో.నం.1/283 / సైట్ వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ మూల్యాంకనం నం.1068002262, సైట్ 262 చ.గ.లు.లేదా 65.1/2 చ.మీ.లు. లేదా 54.76 చ.మీ.లు. మరియు ఉన్న హద్దులు : తూర్పు : మున్సిపల్ రోడ్డు, దక్షిణం : అమరున్నిసా ఆస్తి, పడమర : డి షెడ్యూల్ ఆస్తి, ఉత్తరం : మున్సిపల్ రోడ్డు. **అంశం నం.4 :** కృష్ణాజిల్లా, గుడివాడ, 1వ వార్డు వద్ద ఆర్.ఎస్.నం.88 భాగం, ఇంటి బేరింగ్ డో.నం.1/283 / సైట్ వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ మూల్యాంకనం నం.1068002262, సైట్ 262 చ.గ.లు.లేదా 65.1/2 చ.మీ.లు. లేదా 54.76 చ.మీ.లు. మరియు ఉన్న హద్దులు : తూర్పు : డి షెడ్యూల్ ఆస్తి, దక్షిణం : అమరున్నిసా ఆస్తి, పడమర : బి షెడ్యూల్ ఆస్తి, ఉత్తరం : మున్సిపల్ రోడ్డు.		

ప్రదేశం: విజయవాడ, తేది: 28.09.2024
సం/- (అధీకృత అధికారి) హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

AUTHUM
ఆథమ్ ఇన్వెస్ట్‌మెంట్ & ఇన్‌ఫ్రాస్ట్రక్షర్ లిమిటెడ్
రిజిష్టర్డు ఆఫీసు: 707, రహేజా సెంటర్, ఫ్రీ ప్రెస్ జర్నల్ రోడ్, నారిమన్ పాయింట్, ముంబయి-400 021.
ఫోన్: (022) 6747 2117, ఫ్యాక్స్: (022) 6747 2118, ఇ-మెయిల్: info@authum.com

అనుబంధం-4-ఎ (రూల్ 8(6)కు నియమాలను చూడండి) ఇ-వేలం & అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన (అనుబంధం-4ఎ)(రూల్ 8(6)
గౌరవ సుప్రీమ్ కోర్ట్ ఆఫ్ ఇండియా తేది మార్చి 3, 2023 యొక్క ఆదేశం మరియు మార్చి 25, 2023న వాటాదారులచేత చేసిన ప్రత్యేక తీర్మాణం అనుసరించి, రీసొల్యూషన్ ఆఫ్ స్ట్రెస్డ్ అసెట్స్ కొరకు ప్రుడెన్షియల్ ఫ్రేమ్ వర్క్ పై ఆర్‌బిఐ సర్క్యులర్ నం. ఆర్‌బిఐ/2018-19/203, డిబిఆర్ నం. బిపి, బిసి, 45/21.04.048/2018-19 తేది: జూన్ 7, 2019 యొక్క నియమాలలో దీని లెండర్స్‌చేత రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఆర్‌హెచ్‌ఎఫ్ఎల్) యొక్క ఆమోదిత రీసొల్యూషన్ ప్లాన్ అనుసరించి) ఆథం ఇన్వెస్ట్‌మెంట్ & ఇన్‌ఫ్రాస్ట్రక్షర్ లిమిటెడ్ ("ఎఐఐఎల్")కు తాకట్టుపెట్టబడిన స్థిరాస్తి అమ్మకం, ఆర్‌హెచ్‌ఎఫ్ఎల్ రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇందు తదుపరి "ఆర్‌సిఎఫ్ఎల్"గా పేర్కొనబడుతుంది)కు సంబంధిత ప్రాతిపదికన స్లంప్‌సేల్ రూపేనా దీని వ్యాపారాన్ని బదిలీచేయుటలో ఒప్పందంలోకి ప్రవేశించింది మరియు ది **సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002** (ఇందు తదుపరి "చట్టం"గా పేర్కొనబడును) క్రింద, రుణగ్రహీత యొక్క రుణ ఖాతా(లు)కు సంబంధించిన ఏవైతే బకాయిలు మరియు అన్ని హక్కులు ఆర్‌సిఎఫ్ఎల్‌కు బదిలీచేయబడినవి కూడా. మరియు రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్ ("ఆర్‌సిఎఫ్ఎల్") నుండి ఎఐఐఎల్‌కు ఎన్‌సిఎల్‌టి ఆర్డర్ తేది 10.05.2024 ఆధారంగా, దాని కార్పొరేట్ ఆఫీసు: ది రూబీ, 11వ అంతస్తు, నార్త్-వెస్ట్ వింగ్, ప్లాట్ నం.29, సేనాపతి బాపట్ మార్గ్, దాదర్ (వెస్ట్), ముంబయి-400028 మరియు బ్రాంచి ఆఫీసు: 3వ అంతస్తు, ధృవ్ ఆర్కెడ్, నం.6-3-248/బి/1, నవీన్ నగర్, రోడ్ నం.1, బంజారాహిల్స్, హైదరాబాద్-500034 వద్ద కలిగియుంది. ఏదైతే, ఆథం ఇన్వెస్ట్‌మెంట్ & ఇన్‌ఫ్రాస్ట్రక్షర్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడిన ప్రకటన అనుసరించి దిగువ ఆస్తులను స్వాధీనంచేసుకొని, దిగువ రుణ ఖాతాలు/సదరు నం.లలో ఆథం ఇన్వెస్ట్‌మెంట్ & ఇన్‌ఫ్రాస్ట్రక్షర్ లిమిటెడ్ బకాయిలను రియలైజ్‌చేయుట కొరకు **"ఏది ఎక్కడ ఎలా ఉన్నది, అది అక్కడ అలాగే ఉంటుంది"** ప్రాతిపదికన దానిని విక్రయించుటకు క్రింది సంతకందారుచేత వెబ్‌సైట్ **:www.bankeauctions.com..**వద్ద ఇవ్వబడిన ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా విక్రయించబడుతుంది.:

రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)	డిమాండ్ నోటీసు తేది& మొత్తాలు	భౌతిక స్వాధీనతా తేది / పూర్తి బకాయి	రిజర్వు ధర, ధరావత్తు/ బిడ్ పెంపుదల మొత్తాలు
(లోన్ ఖాతా నం. **RHHLVIJ000007749**) బ్రాంచి: హైదరాబాద్ **1) సాంబశివ రావు వుల్చి,** చిరునామా: ప్లాట్ నం.47, బ్లాక్ నం.10, 2వ క్రాస్ రోడ్, 5వ రోడ్డు, ఆటో నగర్, విజయవాడ-520007. **2) వి. వనజ,** చిరునామా: ఫ్లాట్ నం.జిఎఫ్-2, గ్రౌండ్ ఫ్లోర్, సాయి గనేష్ టవర్స్, ఉమాశంకర్ నగర్, కానూరు, విజయవాడ.	30.07.2016 & రూ.27,64,219/- (రూపాయలు ఇరువై ఏడు లక్షల అరవై నాలుగు వేల రెండు వందల పందొమ్మిది మాత్రమే)	06.02.2018, 18 సెప్టెంబర్, 2024 నాటికి పూర్తి బకాయి రూ.90,51,493/- (రూపాయలు తొంబై లక్షల యాభై ఒక వేల నాలుగు వందల తొంబై మూడు మాత్రమే)	రూ.32,00,000/- (రూపాయలుముప్పై రెండు లక్షలు మాత్రమే) ధరావత్తు (ఇఎండి): రూ.3,20,000/- (రూపాయలు మూడు లక్షల ఇరువై వేలు మాత్రమే) బిడ్ పెంపుదల: 25,000/- (రూపాయలు ఇరువై ఐదు వేలు మాత్రమే)

స్థిరాస్తి/ సెక్యూర్డ్ అసెట్ వివరణ: ఫ్లాట్ నం.జిఎఫ్-2, గ్రౌండ్ ఫ్లోర్, సాయి గనేష్ టవర్స్, ఉమాశంకర్ నగర్, కానూరు, విజయవాడ వద్దగల నివాస ఆస్తి యొక్క మొత్తం భాగం.

ఆస్తి పరిశీలన తేది	ధరావత్తుకు చివరి తేది	ఇ-వేలం తేది/ సమయం
21 అక్టోబర్ 24, ఉ॥ 11:00గం.ల నుండి మ॥ 3:00గం.లు	29 అక్టోబర్ 2024 సా॥ 5:00గం.లు	30 అక్టోబర్ 2024 ఉ॥11:00గం.లు- 13:00గం.లు.

చెల్లించు విధానం: చెల్లింపులన్నీ కూడా హైదరాబాద్ వద్ద చెల్లబడు నట్లుగా "ఆథం ఇన్వెస్ట్‌మెంట్ & ఇన్‌ఫ్రాస్ట్రక్షర్ లిమిటెడ్" పేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా కాని ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి ద్వారా చేయవలెను. ఖాతా వివరాలు: ఎ) ఖాతా పేరు: ఆథం ఇన్వెస్ట్‌మెంట్ & ఇన్‌ఫ్రాస్ట్రక్షర్ లిమిటెడ్ సిహెచ్‌డి ఖాతా, బి) బ్యాంకు పేరు: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, సి) ఖాతా నం.: 99999917071983, డి) ఐఎఫ్ఎస్‌సి కోడ్: హెచ్‌డిఎఫ్‌సి0001119.

ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకపు నియయమాలు& నిబంధనలు:
1. ఆస్తిని "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది" ప్రాతిపదికన విక్రయించబడుతుంది. అట్టి అమ్మకానికి ఏదేని విధంగా వ్యారంటీస్& ఇండెమినిటీస్ ఉండవు.
2. వివరాలు, సహాయం, విధానం మరియు ఇ-వేలం పై ఆన్‌లైన్ బిడ్డింగ్ కొరకు, ఆసక్తిగల బిడ్డరుదారులు సంప్రదించండి: సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నం.-68, 3వ అంతస్తు, సెక్టార్-44, గుర్గాం, హర్యాన-122003 (సంప్రదించు నం. 729181124, 25, 26) సపోర్ట్ ఇమెయిల్-Support@bankeauctions., శ్రీ భావిక్ పాండ్య, మొబైల్: 8866682937, ఇ-మెయిల్:Gujarat@c1india.com.
3. తదుపరి వివరాలు& సందేహాల కొరకు, సంప్రదించండి: అధీకృత అధికారి: శ్రీ దశరథరాము మల్లెపుడి-(మొబైల్: 8886842299/ 9052003980)
4. పై పేర్కొన్న తేది/ ప్రదేశం వద్ద వేలం అమ్మకం నిర్వహించుటకు సంబంధించి, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)కు అనుసరించి పై సదరు రుణ ఖాతా యొక్క రుణగ్రహీత/ తాకట్టుదారు/ హామీదారులకు 30(ముప్పై) రోజుల నోటీసుగా కూడా ఈ ప్రచురణను భావించగలరు. వివరణాత్మక నియమ& నిబంధనలకు దయచేసి (యూజ్ కోడ్: 178272 మరియు ఎన్ఐటి డాక్యుమెంట్‌ను చూడండి)(https://www.bankeauctions.com) వెబ్‌సైట్‌ను పరిశీలించండి.

ప్రదేశం: విజయవాడ (హైదరాబాద్)
తేది: 28.09.2024
సం/-
అధీకృత అధికారి.

సంపాదకీయం

నాణ్యత లేని మందులు

అధిక రక్తపోటు, మధుమేహం వంటి జబ్బులకు మార్కెట్‌లో దొరికే 50కి పైగా మందులలో నాణ్యత లేదని సెంట్రల్ డ్రగ్ స్టాండర్డ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (సిడిఎస్‌సిఒ) తన తాజా సర్వేలో వెల్లడించడం ఆందోళన కలిగిస్తోంది. దేశంలో కొత్త మందులు, క్లినికల్ ట్రయల్స్ ఆమోదానికి బాధ్యత వహించే ప్రభుత్వ ఉన్నత సంస్థ సిడిఎస్‌సిఒ. అలాంటి సంస్థ నాణ్యత లేని మందులు ఇప్పటికే మార్కెట్‌లో విరివిగా అమ్ముడవుతున్నాయని హెచ్చరించిందంటే వ్యాపార వర్గాలు ఎంతకు తెగించాయో విదితమవుతోంది. వీటిలో అత్యధికం సన్ ఫార్మా, హెటెరో డ్రగ్స్ వంటి ప్రముఖ కంపెనీలవి కావడం గమనార్హం. సన్ ఫార్మాస్యూటికల్స్ తయారు చేసిన పల్మోసిల్ (సిల్డెనాఫిల్ ఇంజెక్షన్) నిర్దిష్ట బ్యాచ్ నాణ్యత లేనిదిగా నిర్ధారణయ్యింది. అయితే ఆ నాణ్యతలేని ఉత్పత్తిని తాము తయారు చేయలేదనీ, అది నకిలీదని సన్‌ఫార్మా పేర్కొంది. ఇదే కంపెనీ తయారు చేసిన పాంటోసిడ్, దీంతో పాటు గ్లెన్‌మార్క్ ఫార్మాస్యూటికల్స్ ద్వారా తయారైన రక్తపోటును నియంత్రించటం కోసం ఉపయోగించే రెండు మందుల కలయిక అయిన టెల్మా హెచ్ లోనూ నాణ్యత లేదని వెల్లడైంది. గ్లెన్‌మార్క్ సైతం నిర్దిష్ట బ్యాచ్‌ను తాము తయారు చేయలేదని వివరణ ఇచ్చింది. ఇలా ప్రైవేటు కంపెనీల మందుల విషయంలో ఆయా బ్యాచ్ నెంబర్ల ఉత్పత్తి తమది కాదంటూ వెంటవెంటనే ప్రకటనలిచ్చి మార్కెట్‌లోనూ వినియోగదారుల్లోనూ తమ ప్రతిష్టకు భంగం కలగకుండా చూసుకుంటున్నాయి. మరి మార్కెట్ లోకి ఇవెలా వచ్చాయి? ఇప్పటికే ఆయా మందులు వాడిన రోగుల సంగతి ఏమిటి? వాటి దుష్ప్రభావం పడి జరిగిన నష్టమేమిటి అన్నది ఎవరికీ తెలియదు. వాటిలో చాలా మందులు దీర్ఘకాలంపాటు వాడుతారు కనుక జరిగే నష్టమూ ఎక్కువగానే ఉంటుంది. మరి దాన్ని భర్తీ చేసేదెవరు? తప్పుడు మందులు కట్టబెట్టిన దోషులపై చర్యలేమిటి? ఇలాంటివన్నీ సమాధానంలేని లేదా రాని ప్రశ్నలే!

గ్రామీణ ప్రజలకు ముఖ్యంగా గిరిజన ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో లేవు. మిగతా ప్రాంతాల్లో ఉన్న ఆ మాత్రం సేవలు కూడా పేదలకు దూరమే! బాగా డబ్బున్న బాబులకు ఏ జబ్బు వచ్చినా ఫర్వాలేదు కానీ నానాటికీ వైద్యం ఖరీదైపోయి సామాన్యులకు అందడం లేదు. నిలకడైన ఆదాయం కలిగిన వారు హెల్త్ ఇన్సూరెన్స్ చేసుకుంటే వారికి మాత్రం ఒకమేరకు అవకాశం కలుగుతోంది. ఇక మిగతా వారెవరైనా వైద్యం కోసం కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్తే ఏదో ఒక స్థిరాస్తికి చెల్లు చీటీ రాసుకోవాల్సిందే! ఏ ఆస్తీ లేనివారి ప్రాణాలు గాల్లో దీపాలు. ఇదీ నేడున్న దుస్థితి. ఇటువంటి నేపథ్యంలో జబ్బు తగ్గించవలసిన మందులు కూడా నాణ్యత లేనివైతే ప్రజల పరిస్థితి ఏమిటి? నాణ్యతా ప్రమాణాల మేరకు మందులు అందజేయని కంపెనీలను నియంత్రించకుండా విచ్చలవిడి దోపిడీకి కంపెనీలకు అవకాశం కల్పిస్తున్న కేంద్ర ప్రభుత్వానిదే ఇందుకు బాధ్యత కాదా? ఇందులోనూ కేంద్రం కొన్ని కార్పొరేట్ కంపెనీలకు కొమ్ము కాసేలా వ్యవహరించడం మరీ దారుణం. ఆధ్యాత్మిక గురువుగా చెప్పబడే బాబా రామ్‌దేవ్ 'పతంజలి' వ్యాపార సామ్రాజ్య విస్తరణకు కేంద్ర ప్రభుత్వ వత్తాసే ముఖ్య కారణమన్నది జగమెరిగిన సత్యం. మందులుగా చలామణీ అవుతున్న కొన్ని పతంజలి ఉత్పత్తులు అసలు మందులే కావనీ సాక్షాత్తూ కేంద్ర ప్రభుత్వ పరిశోధనా సంస్థలు తేల్చినా వాటిని నిషేధించలేదు. కనీసం కట్టడి చేయలేదు. చివరికి దేశ సర్వోన్నత న్యాయస్థానం పతంజలికి ముకుతాడు వేయవలసి వచ్చింది. ఇటువంటి వారేగాక తమ స్వార్థం కోసం నాసి రకం మందులు చలామణీ చేసే సంఘ వ్యతిరేక శక్తులూ ఉన్నాయి.

మందుల నాణ్యత పట్ల ఎటువంటి రాజీ పడినా ప్రజల ఆరోగ్యానికి సామూహికంగా ముప్పు వాటిల్లుతుంది. కనుక అన్ని ప్రమాణాలూ పాటించిన మందులు మాత్రమే మార్కెట్‌లోకి వచ్చేలా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. ప్రమాణాలు తప్పినవి, నకిలీ మందులను చలామణీ చేసేవారిని కఠినంగా శిక్షించాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, ఉన్నతాధికార యంత్రాంగం ప్రజల ఆరోగ్యంపట్ల నిబద్ధతతో వ్యవహరించాలి. లేకపోతే ఆరోగ్యమనే మహా భాగ్యం ప్రజలకు పూర్తిగా దూరమైపోతుంది.

మహనీయుల మాట

అందమైన బాహ్యరూపం
ఎప్పుడైనా మోసం చెయ్యవచ్చు.
కానీ విప్లవం పట్ల నిబద్ధత గల
ఆత్మసౌందర్యం
ఏనాటికీ మోసం చెయ్యదు.
- మావో జెడాంగ్

సందర్భం

నిఖార్సైన కమ్యూనిస్టు భగత్‌సింగ్

నేడు భగత్‌సింగ్ జయంతి

ఎస్. వినయ కుమార్

విశ్వమానవ సౌభ్రాతృత్వం ఏర్పడాలని కోరుకుంటూ 1924 లోనే భగత్‌సింగ్ ఒక ప్రామాణిక వ్యాసం ప్రచురించారు. అప్పటికి ఆయన వయస్సు 17 ఏళ్లు మాత్రమే. ఆ వ్యాసంలో 'మానవులందరూ ఒకటే. మనుషుల్లో పరాయివాడు అనే మాట ఉండని సమాజం కావాల'న్నాడు. ఆ భావనలోనే ఆయన గొప్పతనమేమిటో తెలుస్తుంది. ఇరుగు పొరుగును కూడా పరాయివారిగా చూపెట్టే పనిలో నిమగ్నమై ఉన్న నేటి రాజకీయ వాదులు భగత్ ఆశయాలకు పూర్తిగా వ్యతిరేకులు నలుపు-తెలుపు, నాగరికులు-అనాగరికులు, పాలకులు-పాలితులు, ధనిక-పేద, సవర్ణుడు-అంటరాని వాడు వంటి పదాలు ఉనికిలో ఉండరాదన్నారు భగత్‌సింగ్. "సమానత్వం, సమాన వాటా కోసం మనం ఆందోళన చేయాలి. అలాంటి ప్రపంచ ఏర్పాటును వ్యతిరేకించే వారిని శిక్షించాలి." అని ఘంటాపథంగా చెప్పారు.

షహీద్ భగత్‌సింగ్‌పై వచ్చిన రచనలు, సినిమాలు చాలా వరకు ఆ త్యాగశీలి రాజకీయ సిద్ధాంతాలను పట్టించుకోవు. ఆయన కమ్యూనిస్టు అన్న వాస్తవాన్ని దాచేస్తాయి. భగత్‌సింగ్ దేశానికి స్వాతంత్ర్యం వస్తే చాలని భావించలేదు. తెల్ల దొరలు పోయి నల్ల దొరలు గద్దెలెక్కితే ప్రయోజనం ఏమిటి? అని ఆయన ప్రశ్నించారు. రష్యాలో మాదిరిగా భారత దేశంలో కూడా సోషలిస్టు రాజ్యం, సమ సమాజం ఏర్పడాలని భావించారు. జైలుకు వెళ్లడానికి ముందు, జైల్లో ఉరిశిక్ష కోసం ఎదురు చూస్తూ ఆయన విస్తృతంగా మార్క్సిస్టు సాహిత్యాన్ని అధ్యయనం చేశారు. మారు పేర్లతో పత్రికలకు రహస్యంగా వ్యాసాలు రాసి పంపారు. మార్క్స్, ఎంగెల్స్, లెనిన్, ట్రాట్స్కీల రచనలే కాదు. అనార్కిస్టుల, నిహిలిస్టుల రచనలను, యూరోపులోని ఉద్యమాలను అధ్యయనం చేశారు. రవీంద్రనాథ్ టాగూర్, మాక్సిం గోర్కీ, లియో టాల్‌స్టాయి, బెట్రండ్ రసెల్, థామస్ పెయిన్, బుఖారిన్ వంటి ప్రపంచ స్థాయి చింతనాపరుల రచనల నుండి కూడా ఆయన ముఖ్యమైన అంశాలను తన జైలు నోటుబుక్‌లో రాసుకున్నారు. మిర్జా గాలిబ్ నుండి మొదలెట్టి విలియం వర్డ్స్‌వర్త్ వరకు అంతర్జాతీయ స్థాయి కవుల కవిత్వాన్ని చదివి తన ముఖ్యమైన అంశాలను జైలు నోటుబుక్‌లో రాసుకొన్నారు.

తన వ్యాసాల్లో ఆయన మతతత్వ ప్రమాదం గురించి దూరదృష్టితో కచ్చితమైన హెచ్చరిక చేశారు. మత వాదుల పట్ల ఉదాసీనత ప్రమాదకరం అని బోధించారు. ఈ రోజు ఆ వాదన చేస్తున్న వారి వెనక యువకులు లేరు కదా అన్న ధీమాతో ఉండరాదని చెప్పారు. తనకు గురుతుల్యుడు, పితృ సమానులైన లాలా లజపత్ రాయ్ హిందూ మహాసభకు అనుకూలంగా మారినప్పుడు ఆయన ఘాటుగా విమర్శించారు. భగత్‌సింగ్ కార్యకలాపాలపై లాలా కూడా విరుచుకు పడ్డారు. నన్ను లెనిన్‌లా మార్చడానికి భగత్‌సింగ్ ప్రయత్నిస్తున్నాడని, అతను రష్యన్ ఏజెంట్ అని నిందించారు. అయినప్పటికీ లాలాను బ్రిటిష్ పోలీసులు కొట్టి చంపడాన్ని భగత్‌సింగ్ సహించలేదు. ప్రతిగా బ్రిటిష్ పోలీస్ అధికారిని తుపాకీతో కాల్చి చంపారు. మతతత్వం పట్ల కాంగ్రెస్ అనుసరిస్తున్న విధానాల పట్ల అసమ్మతి వ్యక్తం చేశారు. మూఢనమ్మకాలను ఆయన తీవ్రంగా ఖండించారు. మతం దోపిడీదారుల చేతుల్లోని ఒక సాధనమన్నారు. మతం వల్ల ఆకలి మంట ఆగిపోదు అంటూ హూరెస్ ఫ్రీలీ చెప్పిన మాటలను భగత్‌సింగ్ తన జైలు నోటుబుక్‌లో రాసుకున్నారు.

స్వాతంత్ర్య పోరాటం కోసం తన జీవితాన్ని అర్పించిన మరో యోధుడు చంద్రశేఖర్ ఆజాద్. ఆయన 1924లో హిందుస్తాన్ రిపబ్లిక్ అసోసియేషన్‌ను స్థాపించారు. దేశం లోని వివిధ ప్రాంతాల నుండి దేశం కోసం ప్రాణాలివ్వడానికి, తీసుకోవడానికి సిద్ధపడిన యువకులను సమీకరించారు. ఆ రోజుల్లో లాహోర్ కళాశాలలో ఒక అధ్యాపకుడు ఉండేవారు. ఆయనే భగత్‌సింగ్‌కు మార్క్సిస్టు సాహిత్యాన్ని పరిచయం చేశారు. ఆ తర్వాత భగత్‌సింగ్‌ను ఆజాద్ దగ్గరికి పంపారు. ఆజాద్ ఆదేశాలపై భగత్‌సింగ్ కొన్ని ప్రత్యక్ష చర్యల్లో పాల్గొన్నారు. ఆజాద్‌ను, ఇతర కామ్రేడ్‌ను ఒప్పించి 1928లో హిదుస్తాన్ రిపబ్లిక్ అసోషియేషన్ పేరును హిందుస్తాన్ సోషలిస్టు రిపబ్లిక్ అసోసియేషన్ (హెచ్.ఆర్.ఎస్.ఎ)గా మార్చారు. స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో సోషలిస్టు సమాజ స్థాపన అసోషియేషన్ లక్ష్యంగా ప్రకటించారు.

అంటరానితనంపై కూడా ఘాటైన వ్యాసాలు రాశారు. మదన్ మోహన్ మాలవ్య, లాలా లజపతి రాయ్, అలాగే కొందరు నాయకులు, మొల్లాలు దళితులతో పూల దండలు వేసుకోవాల్సి వస్తే ఇంటికెళ్లాక వేసుకొన్న బట్టలు విప్పకుండానే బిందెలతో నెత్తి మీద నీళ్లు గుమ్మరించుకోకుండా లోపలికి వెళ్లరని విమర్శించారు. "మన వంటి దేశం మరెక్కడా లేదు. ఇక్కడ 6 కోట్ల మంది (నాటి జనాభా లెక్కల ప్రకారం) ప్రజలు అంటరానివారట. వారిని ముట్టుకుంటే చాలు పై కులాలవారు మైలబడి పోతారాట. వారు గుడుల్లోకి వస్తే దేవుళ్లకు కోపం వస్తుందంట. మనది ఆధ్యాత్మిక దేశమని గొప్పగా చెప్పుకుంటాం. కాని మనుషులంతా ఒక్కటే అని చెప్పలేం. విదేశాల్లో భారతీయుల పట్ల వివక్ష చూపుతారని బాధ పడ్తుంటాం. కాని మన దేశంలో మాత్రం పౌరులందరికీ సమాన హక్కులివ్వం. అలాంటప్పుడు విదేశాల్లో మనల్ని తక్కువ చేసి చూస్తున్నారని ఎలా ఫిర్యాదు చేయగలం? అని ప్రశ్నించారు.

ఆయన నాస్తికుడు కూడా. నాస్తికత్వంపై కూడా వ్యాసాలు రాశారు. విస్తృత అధ్యయనం, పరిశీలన ఆయనను నాస్తికుడిగా, కమ్యూనిస్టుగా భారతీయ సామాజిక వ్యవస్థపై పోరాడే యోధుడిగా మార్చాయి. పదిహేడేళ్ల వయస్సు నుండే ఆయన వ్యాసాలు రాయడం మొదలు పెట్టారు. జైల్లో ఉరికంబానికి ఎక్కాల్సిన రోజు చేరువవుతున్నా ఆ విషయం లెక్క చేయకుండా చివరి క్షణం వరకు అధ్యయనం, రచన కొనసాగించారు. ఉరికంబం దగ్గరికి తీసుకెళ్లడానికి పోలీసు వచ్చినప్పుడు ఆయన లెనిన్ రచన 'స్టేట్ అండ్ రెవల్యూషన్' చదువుతున్నారు.

టెర్రరిజాన్ని ఆయన సమర్థించలేదు. "విప్లవం అంటే బాంబులు, తుపాకుల సంస్కృతి కాదు. విప్లవం అంటే మా అర్థం పరిస్థితుల్లో మార్పు తేవడం. అది ఒక న్యాయమైన ప్రణాళికపై ఆధారపడి జరగాలి" అంటూ భగత్‌సింగ్ వివరించారు. తన ప్రారంభ దినాల్లో హింస పట్ల, టెర్రరిజం పట్ల విశ్వాసం ఉన్నా అధ్యయనం, పరిశీలనల వల్ల శాస్త్రీయ ఆలోచన వైపు వచ్చారు. "బహుశా విప్లవకారునిగా జీవితం ప్రారంభించిన తొలి రోజులను మినహాయిస్తే ఎన్నడూ నేను టెర్రరిస్టును కాను. టెర్రరిస్టు చర్యల వల్ల మనం ఏదీ సాధించలేమని నాకు దృఢమైన నమ్మకం ఏర్పడింది' అని పేర్కొన్నారు. యువతను, కార్మికులను రైతులను పెద్ద ఎత్తున సమీకరించి పోరాడటం ఎంత ముఖ్యమో అర్థం చేసుకొన్నారు. కార్మికులను స్వాతంత్ర్యోద్యమంలోకి సమీకరించరాదన్న గాంధీజీ ఆలోచనను భగత్‌సింగ్ తూర్పార బట్టారు.

విశ్వమానవ సౌభ్రాతృత్వం ఏర్పడాలని కోరుకుంటూ 1924 లోనే ఆయన ఒక ప్రామాణిక వ్యాసం ప్రచురించారు. అప్పటికి ఆయన వయస్సు 17 ఏళ్ల మాత్రమే. ఆ వ్యాసంలో 'మానవులందరూ ఒకటే. మనుషుల్లో పరాయివాడు అనే మాట ఉండని సమాజం కావాల'న్నాడు. ఆ భావనలోనే భగత్‌సింగ్ గొప్పతనమేమిటో తెలుస్తుంది. ఇరుగు పొరుగును కూడా పరాయివారిగా చూపెట్టే పనిలో నిమగ్నమై ఉన్న నేటి రాజకీయ వాదులు భగత్ ఆశయాలకు పూర్తిగా వ్యతిరేకులు నలుపు-తెలుపు, నాగరికులు-అనాగరికులు, పాలకులు-పాలితులు, ధనిక-పేద, సవర్ణుడు-అంటరాని వాడు వంటి పదాలు ఉనికిలో ఉండరాదన్నారు భగత్‌సింగ్. "సమానత్వం, సమాన వాటా కోసం మనం ఆందోళన చేయాలి. అలాంటి ప్రపంచ ఏర్పాటును వ్యతిరేకించే వారిని శిక్షించాలి." అని ఘంటాపథంగా చెప్పారు.

లాహోర్‌లో 1926లో నౌజవాన్ భారత సభ స్థాపన ద్వారా భగత్‌సింగ్ తన ఆలోచనలకు నిర్మాణ రూపం ఇచ్చారు. రహస్య విప్లవకారులకు ఆనాడు అదొక బహిరంగ వేదిక. సంకుచిత మత రాజకీయాల ప్రభావం సభపై పడకుండా ఆయన జాగ్రత్త పడ్డాడు. 1925లో ఆర్.ఎస్.ఎస్ ఏర్పడింది. ముస్లిం మతతత్వం కూడా ఆ సమయంలో విస్తరిస్తోంది. బ్రిటిష్ ఎత్తుగడల వల్ల ఆనాడు ప్రజల్లో మత ప్రాతిపదికన లోతైన చీలిక ఏర్పడుతోంది. ఆర్.ఎస్.ఎస్ ముస్లిం సంస్థల ధోరణి ఆ ఎత్తుగడకు అనుకూలంగా ఉండింది. ఆ నేపథ్యంలో నౌజవాన్ భారత్ సభ ప్రణాళికలో భగత్ సింగ్ 'మతపర మూఢాచారాలు, మతోన్మాదం మనకు అడ్డుగోడలుగా నిరూపణ అయ్యాయి. కనుక మనం ఆ మత భావనలను వదిలిపెట్టాలి. స్వేచ్ఛాయుత ఆలోచనలకు అడ్డుపడేదల్లా నశించాల్సిందే' అని పేర్కొన్నారు. ఆనాటి పత్రికల పాత్రను కూడా భగత్‌సింగ్ దుయ్యబట్టారు. జర్నలిస్టులు ఆ కర్తవ్యాలను ఎలా ఉల్లంఘిస్తున్నారో ఎత్తి చూపారు. "పత్రికల నిజమైన కర్తవ్యం ప్రజలను చైతన్య పరచడం, వారి ఆలోచనలను పరిశుభ్రం చేయడం. ప్రజలను, దేశాన్నీ సంకుచిత వాదనల నుండి పత్రికలు కాపాడాలి. ఉమ్మడి జాతీయతను సృష్టించాలి. కాని దానికి బదులు అవి అజ్ఞానంతో ఒంటెత్తువాదాన్ని, దురభిమానాలను బోధించడమే తమ కర్తవ్యం అన్నట్లు వ్యవహరిస్తున్నాయి. ప్రజల మెదళ్లను మతతత్వంతో నింపుతూ అవి మన సమ్మిళిత సంస్కృతిని, ఉమ్మడి వారసత్వాన్ని విధ్వంసం చేస్తున్నాయి" అని మండిపడ్డారు.

బ్రిటిష్ ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రజా వ్యతిరేక బిల్లులను ప్రవేశ పెట్టే రోజును ఎంచుకొని 1929 ఏప్రిల్ 8న పార్లమెంట్లోకి భగత్‌సింగ్ పొగ బాంబులు విసిరారు. ఆ రోజును ఎంచుకోవడంలోనూ హెచ్.ఆర్.ఎస్.ఎ సైద్ధాంతిక నిబద్ధత మనకు కనిపిస్తుంది. వలస ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాగుతున్న పోరాటాలను అణచడానికే బ్రిటిష్ ప్రభుత్వం వాణిజ్య వివాదాల బిల్లును, ప్రజా భద్రత పేర మరి కొన్ని బిల్లులను తీసుకొచ్చింది. వాటిని ప్రవేశ పెడ్తుండగా భటుకేశ్వర్ దత్‌తో కలిసి భగత్‌సింగ్ పార్లమెంట్‌లోకి పొగబాంబులు విసిరారు. ఆ చర్యపై భగత్‌సింగ్ ఇలా చెప్పారు. "బ్రిటిష్ సామ్రాజ్యవాదంలో న్యాయానికి చోటు లేదు. బానిసలకు ఊపిరి తీసుకొనే స్వేచ్ఛను కూడా వారు ఇవ్వరు. ప్రజలను అణిచేయాలని, దోచుకోవాలని, హతమార్చాలని చూస్తుంటారు. అంతకంతకు అణిచివేత చట్టాలను తెస్తారు. ప్రజల అసమ్మతి గళాలను విన్పించనివ్వరు. ఈ స్థితిలో త్యాగం మాత్రమే మనల్ని ఈ అణచివేత నుండి రక్షించగలదు. మనం మన అసెంబ్లీలోని భారతీయ, విదేశీ సభ్యుల కళ్లు తెరిపిద్దాం." అన్నారు.

"వేళ్ల మీద లెక్కపెట్టగల కొందరు దోపిడీదార్లు తమ స్వార్థం కోసం ఇక్కడి ప్రజలను దోచుకుంటున్నారు. ఆ దోపిడీ ముగిసే దాకా భారత దేశంలో పోరాటం దీర్ఘకాలం సాగాలి. వారు బ్రిటిష్ పెట్టుబడుదార్లా లేక భారతీయులు కూడా వారితో షరీకై ఉన్నారా? లేక దోపిడీదార్లంతా భారతీయులేనా? అన్న ప్రశ్నలతో మనకు సంబంధం లేదు. దోపిడీ ఎక్కుడున్నా పోరాడాల్సిందే అంటూ ఆనాటి భారతీయ పెట్టుబడిదార్ల దోపిడీకి వ్యతిరేకంగా కూడా పోరాడాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు.

భగత్‌సింగ్ 1907 సెప్టెంబర్ 28న నేడు పాకిస్తాన్‌లో ఉన్న లాహోర్ సమీపంలోని ఒక గ్రామంలో జన్మించారు. 1930 మార్చి 23న భగత్‌సింగ్‌ను ఆయన సహచరులు సుఖదేవ్, రాజ్‌గురులతో పాటు బ్రిటిష్ వలస ప్రభుత్వం ఉరి తీసి హత్య చేసింది. ఆయనను ఉరి తీశారని తెలిసిన వెంటనే ఆసేతు హిమాచలం అట్టుడికి పోయింది, ఎర్రబడింది. లాహోర్‌కు ఎంతో దూరంలో ఉన్న మద్రాసులోనూ ప్రజలు కోపావేశాలతో తమంతట తాముగా ఇళ్ల నుండి బయటకు వచ్చి నిరసన ప్రదర్శనలు చేశారు. ఆ విప్లవకారుడు 23 ఏళ్లే బతికినా తన రచనలతో, తన ఆచరణతో, త్యాగంతో ఎంతో వారసత్వ సంపదను భావితరాలకు వదలి వెళ్లారు.

/ వ్యాసకర్త 'ప్రజాశక్తి' పూర్వ సంపాదకులు,
సెల్ : 9989718311 /

విశ్లేషణ

సనాతన ధర్మం అంటే ఏమిటి?

"ఉజ్వలమైన", "సనాతన" సంప్రదాయం అనే ముసుగు తొడుగుతూ కుల వ్యవస్థను బలోపేతం చేసే ప్రయత్నాన్ని నారాయణ గురు, సహోదరన్ అయ్యప్పన్, పెరియార్, అంబేద్కర్ సాహసోపేతంగా తిరస్కరించారు. "సనాతన ధర్మం" అంటే అమానవీయమైన, సంఘ వ్యతిరేకమైన కుల వ్యవస్థను కొత్త అలంకారంతో తీసుకురావడం, కొనసాగించడం, బలోపేతం చేయడం కన్న మరేమీ కాదు.

డా॥ టి.ఎస్.శ్యాం కుమార్

"సనాతన ధర్మాన్ని వ్యతిరేకించడం కుదరదు, దాన్ని డెంగూ, మలేరియాల్లాగ నిర్మూలించవలసిందే" అని ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్య హిందుత్వ శక్తులను తీవ్రంగా కలచివేసింది. స్టాలిన్ వ్యాఖ్యలకు వాళ్లు హిందువుల ఊచకోతకు పిలుపుగా అర్థం చెపుతున్నారు.

మరి అసలు సనాతన ధర్మం అంటే ఏమిటి?

ధర్మం అంటే జీవితమూ విశ్వమూ ఆధారపడే విలువలు, నమ్మకాలు, వ్యవస్థలు, పద్ధతులు ("ధరయతి ఇతి ధర్మా") అని అర్థం. సనాతన అంటే సంస్కృతంలో "శాశ్వతమైన" అని అర్థం. కనుక "సనాతన ధర్మం" అంటే "శాశ్వతమైన ధర్మం" లేదా ఎప్పటికీ మారని విశ్వధర్మం.

సనాతన ధర్మం అంటే మతమే అని విశ్వసించేవాళ్లు సాధికారికమైనవని నమ్మే పవిత్ర గ్రంథాల ప్రకారం శాశ్వతమైనదీ, మారనిదీ అయిన విశ్వధర్మం ఏమిటి?

ధర్మానికి వేదాలు, స్మృతులు, సదాచారం, ఆత్మతుష్టి అనే నాలుగు మౌలిక లక్షణాలున్నాయని మనువు అన్నాడు ("వేద: స్మృతి సదాచార స్వస్య చ ప్రియమాత్మన:/ఏతశ్చతుర్విదం ప్రాహు: సాక్షాద్ ధర్మస్య లక్షణమ్" మనుస్మృతి 2.12). సదాచారమంటే ఆర్యావర్తంలో (లేదా బ్రహ్మావర్తంలో) అనాదిగా ఉన్న సాంప్రదాయికమైన వర్ణాశ్రమ ధర్మాన్ని పాటించడమే అని మనుస్మృతి నిర్వచించింది. స్వధర్మమంటే వర్ణధర్మమే అని కూడ మనువు నిర్దేశించాడు ("వరం స్వధర్మే విగుణ: న పారక్య: స్వానుష్ఠిత:/పరధర్మేణ జీవన్ హి సద్య: పతతి జాతిత:" మనుస్మృతి 10.97)

భాగవత పురాణం కూడ ధర్మం అంటే వర్ణాశ్రమ ధర్మమే అని స్పష్టం చేసింది ("వర్ణాశ్రమవతాం ధర్మే నష్టే వేదపథే నృణాం" (12.2.12). విరాట్పురుషుని ఉన్నత అవయవాల నుంచి పుట్టిన వారిని గౌరవించాలని, విరాట్పురుషుని నిమ్న అవయవాల నుంచి పుట్టినవారిని నిమ్నంగా చూడాలని కూడ అది చెప్పింది ("వర్ణానామాశ్రమాణాం చ జన్మభూమ్యనుసారిణీ:/ ఆసను ప్రకృతయో నృణాం నీచైర్నీచోత్తమోత్తమ:" 11.17.15)

వర్ణాశ్రమ ధర్మం అంటే ఏమిటి?

"వర్ణాశ్రమం అంటే నాలుగు వర్ణాల వంశ పారంపర్య విధానం, దానితో పాటు, అనుమతించిన వర్ణాంతర సంబంధాల వల్ల జన్మించిన వారు (అనులోమ సంబంధాలలో జన్మించిన అంతరాలులు)" అని మనుస్మృతి చెప్పింది ("తస్మిన్ దేశే య ఆచార: పారంపర్య క్రమాగత:/వర్ణానాం సాంతరాలానాం స సదాచార ఉచ్యతే", మనుస్మృతి, 2.18)

వర్ణాశ్రమ ధర్మం ప్రతి వర్ణానికీ నిర్దిష్ట పాత్రలను, విధులను నిర్దేశించింది. మనుస్మృతి ప్రకారం బ్రాహ్మణుల స్వధర్మం అధ్యయనం, అధ్యాపనం, యాజనం (కానుకలు స్వీకరించడం), యజ్ఞం. అందుకు భిన్నంగా, శూద్రుల విధి ద్విజుల సేవ చేయడం ("ద్విజాతి శుశ్రూష"). శూద్రుడికి సంపద పోగు చేసుకునే హక్కు లేదు. విద్యాధ్యయనం చేసే హక్కు లేదు. సేవ తప్ప మరే ఇతర కార్యకలాపానికీ హక్కు లేదు. ఇక చండాలురనైతే (మన జనాభాలో అత్యధికులైన అస్పృశ్యులతో సహా), ధర్మ శాస్త్ర రచయితలు "నడిచే శ్మశానాలు" అని పరిగణించారు.

వ్యవహార మాల అనే గ్రంథం (దీనికి అనేక పాఠాంతరాలున్నాయి. నేను ప్రస్తావిస్తున్నది తిరువనంతపురం ప్రాచీన ప్రతుల గ్రంథాలయంలో ఉన్న ప్రతి) ప్రతి ఒక్క వర్ణానికీ నిర్దేశించిన వృత్తిని కొనసాగించడమే ధర్మం అని ప్రకటించింది. ప్రతి ఒక్కరూ తమ వర్ణానికి నిర్దేశించిన వృత్తిలో మాత్రమే ఉండాలని అది చెప్పింది. ఇతర వర్ణాలకు నిర్దేశించిన వృత్తిని గనుక చేసినట్టయితే ప్రళయాన్ని ఆహ్వానించినట్టే అంది ("సర్వేషామేవ వర్ణానాం ఏవం ధర్మో ధనాగమ:/విపర్యాదధర్మస్యాన్న చేదాపద్ గరీయసి"). మరి వర్ణం పుట్టుకతో మాత్రమే వస్తుంది గనుక, ఏ వర్ణంలో పుట్టారో ఆ వర్ణపు వృత్తిని కాక, మరొక వర్ణపు వృత్తిని చేపట్టడం శిక్షార్హమైన నేరమని వ్యవహార మాల చెప్పింది. బ్రాహ్మణుల లాగ జంధ్యం ధరించే శూద్రులను శిక్షించాలని అది రాజులను ఆదేశించింది ("తానూ సర్వాన్ ఖాదయేద్రాజా శూద్రంశ్చ ద్విజ లింగిన:").

గొప్ప జ్ఞానంగా ప్రశంసలు అందుకుంటున్న శంకరాచార్యుల అద్వైత సిద్ధాంతం చాతుర్వర్ణ వ్యవస్థను ఆమోదించింది. భగవంతుడే చాతుర్వర్ణాలను సృష్టించాడని భగవద్గీతలోని భగవానువాచ ("చాతుర్వర్ణ్యం మయా సృష్టం") గురించి వ్యాఖ్యానిస్తూ, గీతా భాష్యంలో శంకరాచార్యులు రుగ్వేదంలోని పురుష సూక్తం సరైనదేనన్నాడు. పురుష సూక్తంలో విరాట్ పురుషుడి వేరువేరు అవయవాల నుంచి భగవంతుడు నాలుగు వర్ణాలను సృష్టించాడని, "బ్రాహ్మణులను ముఖం నుంచి సృష్టించాడ"ని, మిగిలిన వారందరికీ మానవుల కన్న తక్కువ స్థాయి ఉందని చెప్పారు ("చత్వార్ ఏవ వర్ణా: చాతుర్వర్ణ్యం మయా ఈశ్వరేణ సృష్టం ఉత్పాదితం బ్రాహ్మణో స్య ముఖమాసీద్ ఇత్యాది శృతే:"). అలాగే శంకరాచార్యులు రచించిన బృహదారణ్యక ఉపనిషద్ శంకర భాష్యంలో వర్ణాశ్రమ విభజనను ఆమోదించి, "బ్రహ్మ" అనే మాటకు "బ్రాహ్మణ కులాభిమాన రక్షణకు మూలం" అని వ్యాఖ్యానించాడు ("బ్రాహ్మణ జాత్యభిమానానాత్ బ్రహ్మేత్యభిధీయతే", 1.4.11)

ఈ ధర్మానికి హాని జరిగితే, తత్ఫలితంగా అసహ్యకరమైన సంకర, అపరిశుద్ధ జాతులు నిండిన ప్రపంచం ఏర్పడుతుందని అర్థశాస్త్రం హెచ్చరించింది("తస్యాతి క్రమే లోక: సఇంకరాదృచ్ఛిద్యేతే). వర్ణాల మధ్య నిషేధించబడిన అంతర్వివాహాలు, అంతస్సంబంధాలు ఏర్పడితే వాటి ద్వారా వర్ణ సంకరం జరుగుతుందని, తద్వారా వర్ణ ధర్మానికి హాని వాటిల్లుతుందని మనువు అన్నాడు ("వ్యభిచారేణ వర్ణానామవేద్య వేదనేన చ/ స్వకర్మణాం చ త్యాగేన జాయంతే వర్ణ సయింకరా:"). వర్ణాల మధ్య అంతస్సంపర్కం జరిగితే, వర్ణ పారిశుధ్యానికి హాని జరిగి, దేశస్తులతో సహా దేశమే అంతరించిపోతుందని మనువు అన్నాడు ("యత్ర త్వేతే పరిధ్వంసా జాయంతే వర్ణ దుష్కా: / రాష్ట్రికై: సహ తద్రాష్ట్రంత్ర క్షిప్రమేవ వినశ్యతి", మనుస్మృతి, 10.16).

భగవద్గీతలో అర్జునుడు కూడ కుల ధర్మాన్ని ఉల్లంఘించే వివాహాలు జరగడం వల్ల కులం అంతరించిపోతుందని విచారిస్తాడు (గీత, 1.40). వర్ణాశ్రమ ధర్మానికి హాని జరిగి, అది ధ్వంసమైపోయే పరిస్థితుల్లో భగవాన్ వాసుదేవుడు అవతారం ఎత్తి వర్ణాశ్రమ ధర్మాన్ని పరిరక్షిస్తాడని భాగవత పురాణం చెప్తుంది ("తావహత్యై కలేరంతే వాసుదేవాను శిక్షితౌ/ వర్ణాశ్రమయుతం ధర్మం పూర్వవత్రథాయిష్యతే", 12.3.38).

అందువల్ల ధర్మం అంటే ఏమిటో ధర్మ శాస్త్రాలు, పురాణాలు వాచ్యంగా నిర్వచించిన, వ్యాఖ్యానించిన ప్రకారం నిస్సందేహంగా సనాతన ధర్మం అంటే వర్ణాశ్రమ ధర్మం అని మాత్రమే. వర్ణాశ్రమ సాంఘిక ధర్మాన్నీ, ప్రాపంచిక దృక్పథాన్నీ శాశ్వతంగా పరిరక్షించవలసిన విధి గురించే అవి చెప్పాయి.

"ధర్మం" ముసుగులో వాస్తవంగా సాగుతున్నది కుల వ్యవస్థను ప్రోత్సహించడమే అని నారాయణ గురు శిష్యుడు, సుప్రసిద్ధ సాంఘిక సంస్కర్త, ఆలోచనాపరుడు 'సహోదరన్' అయ్యప్పన్ 1950 జనవరిలో కేరళలోని శివగిరిలో ఒక ఉపన్యాసంలో ప్రత్యేకంగా హెచ్చరించాడు. ఆయన రాసిన పరివర్తనం అనే కవిత్వంలో "సనాతన ధర్మం", "వర్ణాశ్రమ" ధర్మం అనే పేర్లతో సాగేది వాస్తవంగా బ్రాహ్మణులు నిర్మించిన మతమేననీ, అది సవర్ణులు కాని వారందరినీ తక్కువగా చూసే ఆలోచన అనీ రాశాడు. మహాత్మా గాంధీ 1934లో కేరళ పర్యటనకు వచ్చినప్పుడు సహోదరన్ ఆయనకు ఒక విజ్ఞాపన పత్రం ఇచ్చాడు. అందులో ఆయన వర్ణాశ్రమ ధర్మం అనబడే "క్రూర" ధర్మం భారత ప్రజానీకాన్ని అభాగ్యులుగా మారుస్తున్నదని అన్నాడు. అలాగే, "హేతుబద్ధతను తిరస్కరించే, నైతికను తోసివేసే వేదాలను, శాస్త్రాలను డైనమైట్ పెట్టి పేల్చివేయాలి" అని డా॥బి.ఆర్.అంబేద్కర్ రాశారు. ఎందుకంటే వేదాలు, ధర్మశాస్త్రాలు వర్ణాశ్రమ ధర్మపు కుల హింసతో కూడిన నిచ్చెన మెట్ల సామాజిక వ్యవస్థను పరిరక్షించే పునాది ప్రవచనాలు అని ఆయన అన్నారు.

"ఉజ్వలమైన", "సనాతన" సంప్రదాయం అనే ముసుగు తొడుగుతూ కుల వ్యవస్థను బలోపేతం చేసే ప్రయత్నాన్ని నారాయణ గురు, సహోదరన్ అయ్యప్పన్, పెరియార్, అంబేద్కర్ సాహసోపేతంగా తిరస్కరించారు. బ్రాహ్మణ భావజాలం సాగించిన హింసాత్మక దాడులను కూడ ఎదిరించి తన లక్షలాది అనుచరులతో బౌద్ధం స్వీకరించిన అంబేద్కర్ సనాతన ధర్మాన్ని పూర్తిగా నిరాకరించారు.

ఇవాళ "సనాతన ధర్మం" అంటే ఏమిటో అర్థం చేసుకోవడంలో అంబేద్కర్ మన దారిదీపం కావాలి. "సనాతన ధర్మం" అంటే అమానవీయమైన, సంఘ వ్యతిరేకమైన కుల వ్యవస్థను కొత్త అలంకారంతో తీసుకురావడం, కొనసాగించడం, బలోపేతం చేయడం కన్న మరేమీ కాదు.

(డా॥టి.ఎస్.శ్యాం కుమార్ కేరళలో, కాలడి లోని శ్రీ శంకరాచార్య సంస్కృత విశ్వవిద్యాలయం నుంచి సంస్కృత సాహిత్యంలో డాక్టరేట్ పొందారు. ఆయన 'సుప్రభాతం' అనే మలయాళ పత్రికలో రాసిన ఈ వ్యాసపు ఇంగ్లిష్ అనువాదాన్ని 'ది వైర్ డాట్ ఇన్' 2023 సెప్టెంబర్ 6న ప్రచురించింది.)

కవిత్వం

మీరే హీరో

మీ జీవితాలకు
మీరే హీరోలని మరవొద్దు
ఎవరిదైనా కానీండి
అది సినిమా అని
వ్యాపారమని గుర్తించండి
డబ్బే అక్కడ మూలసూత్రమని
తెలుసుకొని మసలండి
ఓ యువతా భావి నవతా
మీకేమి కావాలో చూసుకొండి
థియేటర్లలో గొడవలు కాదు
మీరు చేయవలసింది
ఉద్యోగాలకై చదువులకై
మంచి జీవితాలకై
మంచి అలవాట్లకై
పోటీ పడండి
మెరుగైన భావి జీవితాలకై
నాయకుల్ని నిలదీయండి
వ్యవస్థను ప్రశ్నించండి
శ్రీశ్రీ మహాకవి చెప్పిన
ముందు యుగం దూతలు
మీరేనని నిరూపించండి.

- జంధ్యాల రఘుబాబు
సెల్ : 9849753298

పాపం రైతు బతుకు

అసలే కరువుతో
అరువు సొమ్ము
బరువు చేటు
రైతు బతుకు
దళారీల పాలు
పంటలపై పెంచుకున్న
ఆశలు అడియాసలు
నమ్ముకున్న
పంట నట్టేట ముంచింది
ఒకవైపు అతివృష్టి
మరో వైపు అనావృష్టి
ఏమిటో ఈ పరిస్థితి
పాపం కర్షక లోకం
అడుగడుగునా ఆటంకాలతో
జీవనం కొనసాగాల్సిందే
రైతన్నకు ఏది విముక్తి?

- ఎల్. ప్రఫుల్ల చంద్ర
సెల్ : 6300546700

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@ gmail.com

భద్రతా మండలిలో భారత్ సభ్యత్వానికి బ్రిటన్ మద్దతు

న్యూయార్క్: ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం కల్పించాలన్న డిమాండ్‌కు బ్రిటన్ మద్దతు ప్రకటించింది. ఫ్రాన్స్, అమెరికా ఇంతకు ముందే ప్రకటించాయి. భద్రతా మండలిలోకి భారత్, బ్రెజిల్, జపాన్, జర్మనీలను శాశ్వత సభ్య దేశాలుగా చేర్చుకోవాలని బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ కోరారు. ఐరాసకు అనుబంధంగా ఏర్పడిన భద్రతా మండలిలో 75 ఏళ్లుగా అయిదు దేశాలు మాత్రమే వీటో హక్కు కలిగిన సభ్య దేశాలుగా ఉన్నాయి. శాశ్వతేతర సభ్య దేశాలుగా మరో పది దేశాలు ఉన్నాయి. ఇవి రొటేషన్ పద్ధతిలో ప్రతి రెండేళ్లకొకసారి మారుతుంటాయి. శాశ్వత సభ్య దేశాల్లో అమెరికా, బ్రిటన్, రష్యా , ఫ్రాన్స్, చైనా ఉన్నాయి.

కర్ణాటక సిఎం సిద్ధరామయ్యపై ఎఫ్ఐఆర్ నమోదు

మైసూరు : కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యపై మైసూరు లోకాయుక్త పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ముఖ్యమంత్రి భార్యకు మైసూరు పట్టణాభివృద్ధి సంస్థ (ముడా) అక్రమంగా సైట్‌లను కేటాయించిందంటూ ఓ సామాజిక కార్యకర్త చేసిన ఫిర్యాదు ఆధారంగా ఈ కేసు నమోదైంది.

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ గా పేర్కొనబడింది)
బహిరంగ ప్రకటన
మా ఖాతాదారులు మరియు ప్రజలకు తెలియజేయునది ఏమనగా 11-16-62, రాఘవ కాంప్లెక్స్, తాలూకా కార్యాలయం ఎదురు, స్టేషన్ రోడ్డు, రేపల్లె, ఆంధ్రప్రదేశ్-522265 వద్ద ఉన్న మా **రేపల్లె శాఖను**, 31 డిసెంబరు, 2024 నుండి ఒకటవ అంతస్తు, 5-9-77, కృష్ణా థియేటర్ ఎదురు, మెయిన్ రోడ్డు, రేపల్లె, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522265 వద్దకు మార్చబడుతుంది.
ఖాతాదారులను అభ్యర్ధించేది ఏమనగా వారి అవసరాల కొరకు మా కొత్త శాఖ ఆవరణను సంప్రదించగలరు.
రీజినల్ బిజినెస్ హెడ్

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ గా పేర్కొనబడింది)
బహిరంగ ప్రకటన
మా ఖాతాదారులు మరియు ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఒకటవ అంతస్తు, 26-11-3/1, బందరు రోడ్డు, దుర్గా మహల్ ప్రక్కన, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520010 వద్ద ఉన్న మా **విజయవాడ-4 శాఖను**, 31 డిసెంబరు, 2024 నుండి ఒకటవ అంతస్తు, 56-11-3/1, గోల్డెన్ టవర్స్, బందరు రోడ్డు, పటమట, విజయవాడ, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-520010 వద్దకు మార్చబడుతుంది.
ఖాతాదారులను అభ్యర్ధించేది ఏమనగా వారి అవసరాల కొరకు మా కొత్త శాఖ ఆవరణను సంప్రదించగలరు.
రీజినల్ బిజినెస్ హెడ్

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ గా పేర్కొనబడింది)
బహిరంగ ప్రకటన
మా ఖాతాదారులు మరియు ప్రజలకు తెలియజేయునది ఏమనగా డో.నం.6-838/3, గ్రౌండ్ ఫ్లోర్, ఉమా గోపాల్ కాంప్లెక్స్, కొదాడ్ రోడ్డు, జగ్గయ్యపేట, ఆంధ్రప్రదేశ్-521175 వద్ద ఉన్న మా **జగ్గయ్యపేట-1 శాఖను**, 31 డిసెంబరు, 2024 నుండి గ్రౌండ్ ఫ్లోర్, నం.6-837/ఎ, షేర్‌మొహ్మద్‌పేట, జగ్గయ్యపేట, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521175 వద్దకు మార్చబడుతుంది.
ఖాతాదారులను అభ్యర్ధించేది ఏమనగా వారి అవసరాల కొరకు మా కొత్త శాఖ ఆవరణను సంప్రదించగలరు.
రీజినల్ బిజినెస్ హెడ్

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ గా పేర్కొనబడింది)
బహిరంగ ప్రకటన
మా ఖాతాదారులు మరియు ప్రజలకు తెలియజేయునది ఏమనగా డో.నం.25/300, ఎస్‌బిఐ అప్‌స్టైర్, బజారు శాఖ, బుట్టాయిపేట, మచిలీపట్నం, ఆంధ్రప్రదేశ్-521001 వద్ద ఉన్న మా **మచిలీపట్నం-1 శాఖను**, 31 డిసెంబరు, 2024 నుండి ఒకటవ అంతస్తు, 25/301 మరియు 302, కొజ్జిల్లిపేట, ఫ్రెంచ్‌పేట, మచిలీపట్నం, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521001 వద్దకు మార్చబడుతుంది.
ఖాతాదారులను అభ్యర్ధించేది ఏమనగా వారి అవసరాల కొరకు మా కొత్త శాఖ ఆవరణను సంప్రదించగలరు.
రీజినల్ బిజినెస్ హెడ్

ప్రజాస్వామ్య రక్షణకు పోరాడిన యోధుడు

- దేశానికి ఏచూరి చేసిన సేవలు మరువలేనివి
- మహారాష్ట్రలో ఘన నివాళి

శుక్రవారం ముంబయిలో జరిగిన సంతాప సభలో ప్రసంగిస్తున్న శరద్ పవార్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ప్రజాస్వామ్యం పరిరక్షణ కోసం సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అవిశ్రాంత పోరాటం చేశారని వివిధ పార్టీల నేతలు పేర్కొన్నారు. దేశానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. సీతారాం ఏచూరి సంతాప సభను మహారాష్ట్రలోని మహా వికాస్ అఘాడి (ఇండియా బ్లాక్) ముంబయిలో నారిమన్ పాయింట్‌లోని వైబి చవాన్ ఆడిటోరియంలో నిర్వహించింది. సిపిఎం మహారాష్ట్ర రాష్ట్ర కమిటీ నిర్మించిన పది నిమిషాల డాక్యుమెంటరీతో సీతారాం జీవితం, రచనలను ప్రదర్శించి ఆయనకు హృదయపూర్వక నివాళితో సమావేశం ప్రారంభమైంది. నాయకులంతా సీతారాం ఏచూరి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, నివాళి అర్పించారు. అనంతరం జరిగిన సభలో మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, ఎన్‌సిపి అధినేత శరద్ పవార్ మాట్లాడుతూ.. యుపిఎ సంకీర్ణ ప్రభుత్వంలో సీతారాం ఏచూరి కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగ సంస్థలు ముప్పు పొంచి ఉన్నాయని, మోడీ పాలన ఎక్కువ కాలం కొనసాగితే సామాన్యులు మరింత నష్టపోతారని అన్నారు. అందువల్ల ప్రతిపక్షాన్ని ఏకం చేయాలన్నదే ఏచూరి వైఖరని, దాని వల్లే ఇండియా బ్లాక్ 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఉనికిలోకి వచ్చిందని గుర్తు చేశారు. అందువల్ల, ఈ రోజు నిర్ణయాత్మకంగా పాత్ర పోషించాల్సిన సమయంలో ఏచూరి నిష్క్రమణ బాధాకరమని శరద్ పవార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఏచూరి ఎప్పుడూ మృదువుగా, స్నేహపూర్వకంగా ఉండేవారని అన్నారు. ఏచూరి మంచి స్నేహితుడని, చాలా సన్నిహితంగా ఉండేవారని గుర్తు చేసుకున్నారు.

సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు అశోక్ ధావలే మాట్లాడుతూ.. ఎస్‌ఎఫ్‌ఐతో ప్రారంభమై 45 ఏళ్లుగా ఏచూరితో తనకున్న అనుబంధాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు.ఏచూరి మహారాష్ట్రలోని ప్రతి జిల్లానూ సందర్శించారని, అనేక సమావేశాల్లో ప్రసంగించారని అన్నారు. సిపిఎం పొటిట్ బ్యూరో సభ్యులు నీలోత్పల్ బసు మాట్లాడుతూ.. దేశంలోని పెచ్చురిల్లుతున్న బిజెపి హిందూత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో అగ్రగామిగా నిలిచారని తెలిపారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు నానా పటోలే మాట్లాడుతూ.. ఏచూరి మహోన్నతమైన వ్యక్తి అని, ఆయన ప్రజాస్వామ్యం పరిరక్షణ కోసం చివరి వరకు గొంతెత్తారని అన్నారు. పేదలు, బడుగు బలహీన తరగతుల పక్షానే నిలబడిన గొప్ప నేత అని అన్నారు.

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సుభాష్ లాండే మాట్లాడుతూ.. 30 ఏళ్ల క్రితం ఏచూరి తనను శ్రీలంక కామ్రేడ్ అనూరా దిసానాయకేకి పరిచయం చేశారని గుర్తు చేసుకున్నారు.

శివసేన ఎంపి అరవింద్ సావంత్ మాట్లాడుతూ.. ఎంపిగా ఏచూరితో తనకు అనుబంధం ఉందని, ప్రతిపక్ష పార్టీల తరపున ప్రకటనలు రూపొందించడంలో ఆయనకు మరెవ్వరూ సాటి రారని అన్నారు. పిడబ్ల్యుపి ప్రధాన కార్యదర్శి జయంత్ పాటిల్ మాట్లాడుతూ.. రాయ్‌గఢ్ జిల్లాలో ప్రత్యేక ఆర్థిక మండలికి వ్యతిరేకంగా జరిగిన ఆందోళనకు ఏచూరి మద్దతునిచ్చారని గుర్తు చేసుకున్నారు.

ఏచూరితో తను 12 ఇంటర్వ్యూలు చేశానని తీస్తా సెతల్వాద్ గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ ఎంపిలు హుస్సేన్ దల్వాయ్, కుమార్ కేత్కర్, ప్రముఖ దళిత రచయిత అర్జున్ డాంగ్లే, మార్క్సిస్ట్ మేధావి ఆనంద్ తెల్తుంబ్డే, మహాత్మా గాంధీ ముని మనవడు తుషార్ గాంధీ, చిత్ర నిర్మాత సయీద్ మీర్జా, థియేటర్ డైరెక్టర్ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు. ఈ సభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ఉదయ్ నార్కర్ అధ్యక్షత వహించారు.

ఏచూరి కుటుంబాన్ని పరామర్శించిన స్టాలిన్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఇటీవల మరణించిన సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి కుటుంబాన్ని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ పరామర్శించారు. శుక్రవారం నాడిక్కడ వసంత్ కుంజ్‌లో సీతారాం ఏచూరి నివాసంలో ఆయన కుటుంబ సభ్యులను కలుసుకుని, ఏచూరి చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సీతారాం ఏచూరి సతీమణి సీమాచిస్తీ, కుమార్తె అఖిలా ఏచూరి, కుమారుడు దినేష్‌లను స్టాలిన్ పరామర్శించారు. వారితో కాసేపు మాట్లాడి ఏచూరి మరణానికి తన సంతాపాన్ని తెలుపుతూ, కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. ముఖ్యమంత్రి స్టాలిన్ వెంట డిఎంకె ఎంపిలు టిఆర్ బాలు, తిరుచ్చి శివ, కనిమొళి ఉన్నారు. సీతారాం ఏచూరి మరణించినప్పుడు స్టాలిన్ విదేశాల్లో ఉండటంతో మంత్రులు, ఎంపిల బృందాన్ని ఏచూరి భౌతికకాయానికి నివాళి అర్పించేందుకు పంపించారు. విదేశాల నుంచి తిరిగి వచ్చిన స్టాలిన్ మూడు రోజుల క్రితం చెన్నైలో జరిగిన ఏచూరి సంతాప సభలో పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ | విజయవాడ భారతినగర్ బ్రాంచ్, ఫోన్: 9573656361, 8331015694

వాహనము వేలం/అమ్మకం

కారు వివరములు	రిజర్వు ధర
TAYOTA YARIS 1.5VX (CVT) 2019 MODEL VEHICLE REG. NO: AP 39 D8 759, ENG. NO. 2NRX301620 CHASSIS NO. MBJB23F3407001819-0418	రూ. 5,50,000/- ధరావత్తు: రూ.55,000/-

ఋణగ్రహీత: శిఖాకొల్లి శ్రీనివాసు, తండ్రి: ఎస్. శేషారావు, డి.నెం.1 4 74, విజయవాడ-520012

- వాహనం తనిఖీ కొరకు తేది 14.10.2024 బ్యాంక్ పనిదినములలో సంప్రదించవలెను.
- **వేలము తేదీ, సమయము: 15.10.2024 ఉ॥ 10:30 గం॥లకు** (టెండర్లు తేది **14.10.2024, సా॥5:00** గం॥ల వరకు స్వీకరించబడును). ● వేలం వేయు ప్రదేశము: కెనరా బ్యాంక్, భారతినగర్ బ్రాంచ్, విజయవాడ. ● ధరావత్తు డ్రాఫ్ట్: "కెనరా బ్యాంక్, భారతినగర్, విజయవాడ" పేరున తీయవలెను. లేనిచో "కెనరా బ్యాంక్, భారతినగర్, విజయవాడ" **A/c No.209272434, IFSC Code: CNRB0002985** ద్వారా జమచేయవచ్చును. ● **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే"** పద్ధతిలో విక్రయించబడును.
- బ్యాంక్ సంతృప్తి మేరకు కె.వై.సి. డాక్యుమెంట్ తప్పనిసరిగా సమర్పించవలెను.
- వేలం రద్దు చేయుటకు / వాయిదా వేయుటకు బ్యాంక్ వారికి సర్వ హక్కులు కలవు.

తేది:27-09-2024 సం/- అధీకృత అధికారి

సిపిఎం పొలిట్ బ్యూరో భేటీ

- సీతారాం ఏచూరికి ఘన నివాళి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

సిపిఎం పొలిట్ బ్యూరో శుక్రవారం ఇక్కడి ఎకెజి భవన్‌లో సమావేశమైంది. ఈ సందర్భంగా సెప్టెంబర్ 12న కన్నుమూసిన పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి పొలిట్‌బ్యూరో సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. శనివారం కూడా సమావేశం కొనసాగుతుంది. అంతర్జాతీయ, జాతీయ అంశాలపై చర్చించనున్నారు. ఏచూరి మరణానంతరం పొలిట్‌బ్యూరో సమావేశమవ్వడం ఇదే తొలిసారి. ఈ సమావేశంలో పొలిట్ బ్యూరో సభ్యులు ప్రకాశ్ కరత్, మాణిక్ సర్కార్, పినరయి విజయన్, బృందాకరత్, బివి రాఘవులు, సూర్యకాంత్ మిశ్రా, సుభాషిణి అలీ, ఎమ్‌డి సలీం, ఎంఎ బేబి, తపన్ సేన్, జి రామకృష్ణ, ఎ విజయరాఘవన్, నిలోత్పల్ బసు, అశోక్ దావలే, రామచంద్రడోమ్, గోవిందన్ మాస్టర్ పాల్గొన్నారు.

ప్రభుత్వాన్ని విమర్శిస్తే అవార్డుల జాబితా నుండి తొలగిస్తారా ?

- శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డులపై కేంద్రానికి విద్యావేత్తల బృందం రెండో లేఖ

న్యూఢిల్లీ : నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని విమర్శించిన ఇద్దరు శాస్త్రవేత్తలను ప్రతిష్టాత్మకమైన శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డుల తుది జాబితాలో మినహాయించడంపై విద్యావేత్తల బృందం కేంద్ర శాస్త్ర సాంకేతిక సలహాదారు (పిఎస్ఎ) అజయ్ సూద్‌కు రెండో లేఖ రాసింది. ఈ అవార్డులకు ఎంపిక చేయడంలో విద్యా సంబంధమైన అంశాలను కాకుండా ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకోవడమనే పద్ధతి భారత శాస్త్రీయ రంగానికి అనారోగ్యకరమైన పరిణామమని వారు ఆ లేఖలో పేర్కొన్నారు.

అవార్డుల జాబితాలో ఇద్దరు విద్యావేత్తల పేర్ల తొలగింపు అంశంపై శాస్త్రవేత్తలకు అజయ్ సూద్ సమాధానమిచ్చిన వారం రోజుల తర్వాత మరో విద్యా వేత్తల బృందం ఆయనకు ఈ నెల 24న లేఖ రాసింది. ఈ రెండో లేఖపై 176మంది సంతకాలు చేశారు. వీరిలో చాలామంది శాస్త్రీయ రంగానికి చెందినవారే. కొద్దిమంది విద్యావేత్తలు మాత్రం భిన్న నేపథ్యాలను కలిగివున్నారు.

పార్లమెంటరీ కమిటీల్లో రాష్ట్ర ఎంపీలకు చోటు

- రెండు కమిటీలకు ఛైర్మన్లుగా శ్రీనివాసుల రెడ్డి, సిఎం రమేష్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంటరీ కమిటీల్లో రాష్ట్రానికి చెందిన ఎంపిలకు చోటు లభించింది. గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల కమిటీ ఛైర్మన్‌గా మాగుంట శ్రీనివాసులు రెడ్డి (టిడిపి), రైల్వే కమిటీ ఛైర్మన్‌గా సిఎం రమేష్ (బిజెపి)ను నియమించారు. ఈ మేరకు లోక్‌సభ సెక్రటరీ జనరల్ ఉత్పల్ కుమార్ సింగ్ బులెటిన్ విడుదల చేశారు. కాగా, రవాణా, పర్యాటకం, సాంస్కృతికం కమిటీ ఛైర్మన్‌గా ఉన్న వైసిపి ఎంపి వి విజయసాయి రెడ్డి, ఇప్పుడు ఆ కమిటీలో సభ్యుడి స్థానానికి పరిమితమయ్యారు.

కమిటీ సభ్యులుగా రాష్ట్ర ఎంపిలు

పార్లమెంటరీ కమిటీల్లో 15 మంది టిడిపి ఎంపిలకు, 11 మంది వైసిపి ఎంపిలకు, మూడు కమిటీల్లో జనసేన ఎంపిలకు, రెండు కమిటీల్లో బిజెపి ఎంపిలకు, ఒక కమిటీలో నామినేటెడ్ ఎంపికి స్థానం దక్కింది.

తిరుమల వెళితే జగన్ డిక్లరేషన్ ఇవ్వాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

కూడా కల్తీ ఉందనే కదా! లేదని మీరు ఎలా చెబుతారు?' అని జగన్‌మోహన్‌రెడ్డి నుద్దేశించి చంద్రబాబు ప్రశ్నించారు. 'ఇఓ చెప్పలేదు. నివేదికలు లేవు' అంటూ అబద్ధాలు చెబుతున్నారని అన్నారు. టెండర్లు పిలవడానికి ఎందుకు కండీషన్లు ఎందుకు మార్చారన్నారు. ట్రేడర్లను మార్చి నాసిరకం నెయ్యి సరఫరా చేశారని అన్నారు. అనుమానం వస్తే టెస్టుకు పంపించొచ్చని కాంట్రాక్టులో ఉందని, దాన్ని ఓవో చేశారని అన్నారు. జగన్ వ్యాఖ్యలు ఎన్‌డిడిబి రిపోర్టునూ తప్పుబట్టే విధంగా ఉందని పేర్కొన్నారు. రిపోర్టును బయటపెట్టకపోతే తాము తప్పుచేసిన వారిగా మిగిలిపోతామని, అందువల్లే బయట పెట్టామని చెప్పారు. ప్రతి ఏడాది ఆగస్టు 15 తరువాత పవిత్రోత్సవాలు చేస్తారని, ఈ ఏడాది శాంతియాగం కూడా చేశారని తెలిపారు. గతంలో రామతీర్థం, అంతర్వేది రథం తగులబెట్టినా, దుర్గగుడిలో సింహాలు పొయ్యినా వైసిపి ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని అన్నారు. జగన్‌కు, ఆయన పార్టీకి రాజకీయ పార్టీకి ఉండాల్సిన హుందాతనం లేదని చెప్పారు. టిటిడిలో ప్రపంచస్థాయి నాణ్యత పరీక్షా కేంద్రాన్ని పెడతామని అన్నారు. బోర్డులో బిజెపి సభ్యులు ఉన్నారని చెబుతున్నారని, వారేమైనా అవినీతి, అక్రమాలు చేసుకునేందుకు అనుమతి ఇచ్చారా అని ప్రశ్నించారు. తెలిసో తెలియక తప్పు జరిగితే విచారం వ్యక్తం చేయొచ్చని, అది కూడా చేయకుండా ఎదురుదాడి చేస్తున్నారని తెలిపారు. రాజకీయ ముసుగులో నేరస్తులు వస్తే జరిగే ఘోరాలు ఇలాగే ఉంటాయన్నారు.

టిటిడి హైజాక్‌కు కేంద్రం కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

మతోన్మాద విస్తరణకు అవకాశం ఇవ్వకూడదన్నారు.

రైతు ఆదాయం పెరిగితేనే దేశాభివృద్ధి

మోడీ ప్రభుత్వ విధానాలు రైతులను చిదిమేస్తున్నాయని వి.శ్రీనివాసరావు తెలిపారు. కంగనా రనౌత్ మాటలు బిజెపి నాయకులకు రైతులపైగల ద్వేషానికి నిదర్శనమన్నారు. దేశం అభివృద్ధి చెందుతోందంటూ మోడీ చెబుతున్న మాటలు పచ్చి అబద్ధాలని తెలిపారు. రైతు సంపద ఎక్కడ పెరిగిందని ప్రశ్నించారు. దేశ సంపద కొద్దిమంది చేతుల్లోకి వెళ్తోందన్నారు. గిట్టుబాటు ధర చట్టం చేసి అమలు చేస్తానని చెప్పిన మోడీ... రైతులను మోసం చేశారని వివరించారు. కార్పొరేట్ల కోసం రైతులకు గిట్టుబాటు ధర లేకుండా చేస్తున్నారన్నారు. గిట్టుబాటు ధర చట్టం చేసి దానిని అమలు చేయని వారిపై కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. అప్పుడే రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. రైతుల ఆదాయం పెరిగితేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. 30 ఏళ్ల క్రితం వ్యవసాయ రంగంలో 62 శాతం మంది ఉండేవారని, ఇప్పుడు అది 50 శాతానికి పడిపోయిందని తెలిపారు. రాష్ట్రంలో ఈ పదేళ్లలో నాలుగున్నర లక్షల ఎకరాల వ్యవసాయ భూమి తగ్గిపోయిందన్నారు. ఇది అభివృద్ధా? వినాశనమా? అని ప్రశ్నించారు. సహకార, పంచాయతీ వ్యవస్థలను కేంద్రం తమ చేతుల్లో పెట్టుకుంటోందని, రైతులు తమ హక్కుల కోసం పోరాడితే కేసులు పెడుతోందని తెలిపారు.

లెబనాన్‌పై దాడులు ఉధృతం

బీరుట్ : హిజ్బుల్లా లక్ష్యాలే ప్రధానంగా ఇజ్రాయిల్ ఆర్మీ విరుచుకుపడుతోంది. గత 24గంటల్లో లెబనాన్‌వ్యాప్తంగా ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో 92మంది మరణించారని లెబనాన్ ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. దక్షిణ లెబనాన్‌లో పలు పట్టణాలపై జరిగిన దాడుల్లో 40మంది మరణించగా, తూర్పు ప్రాంతంలో రెండు చోట్ల కొనసాగిన దాడుల్లో 48మంది మరణించారు. మొత్తంగా 153మంది గాయపడ్డారు. కాగా, ఈ దాడుల్లో హిజ్బుల్లా డ్రోన్ యూనిట్ చీఫ్ చనిపోయాడని ఇజ్రాయిల్ మిలటరీ ప్రకటించింది. బీరుట్‌లోని దక్షిణ శివార్లలో జరిపిన దాడుల్లో తాము పెట్టుకున్న లక్ష్యం నెరవేరిందని తెలిపింది. హిజ్బుల్లా కూడా ఈ విషయాన్ని ధృవీకరించింది. జన సాంద్రత అధికంగా కలిగిన ప్రాంతాల్లో హిజ్బుల్లా కమాండర్లను లక్ష్యంగా చేసుకుని ఇలా దాడి చేయడం ఈ వారంలో ఇది నాల్గవసారి. 10 అంతస్తుల నివాస భవంతిపై మూడు క్షిపణులతో ఆర్మీ దాడి చేసిందని లెబనాన్ అధికార వార్తా సంస్థ తెలిపింది. హిజ్బుల్లా లాంచర్లను కూడా ధ్వంసం చేశామని పేర్కొంది.

హిజ్బుల్లాతో కాల్పుల విరమణ కుదుర్చుకోవాలని వస్తున్న విజ్ఞప్తులను ఇజ్రాయిల్ తోసిపుచ్చింది. వరుసగా బాంబు దాడులతో బీభత్సాన్ని సృష్టిస్తోంది. గత సోమవారం నుండి ఇప్పటివరకు లెబనాన్‌లో 700మందికి పైగా ఈ దాడుల్లో మరణించారు. దశాబ్దాల కాలంలో ఎన్నడూ చూడని రీతిలో లెబనాన్ రక్తపాతాన్ని చవిచూస్తోందని ఐక్యరాజ్య సమితి మానవతా వ్యవహారాల సమన్వయకర్త ఇమ్రాన్ రిజా వ్యాఖ్యానించారు. ఈ పరిస్థితులు ఇంకా క్షీణించే ప్రమాదముందని హెచ్చరించారు. ఇదొక ఉపద్రవంలా లెబనాన్ ప్రజల మీద పడిందని పేర్కొన్నారు. రోజు రోజుకు పరిస్థితులు అదుపు తప్పుతుండడంతో సురక్షిత ప్రాంతాలను వెతుక్కుంటూ లెబనాన్‌ను వీడుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. గత 72గంటల్లో సిరియాకు 30వేల మందికి పైగా వలస వెళ్ళారని ఐక్యరాజ్య సమితి వర్గాలు తెలిపాయి. 446 స్కూళ్ళు, యూనివర్శిటీలు, ఇతర సంస్థలు నిరాశ్రయులకు ఆశ్రయాలిచ్చే కేంద్రాలుగా మారాయన్నారు. లెబనాన్‌లో భూతల దాడులకు సిద్ధమయ్యేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. లెబనాన్ సరిహద్దు పొడవునా ఇజ్రాయిల్ బలగాలు మోహరించబడ్డాయి.

పాలస్తీనాను వీడి వెళ్ళేది లేదు

- ఇజ్రాయిల్‌పై ఆంక్షలు విధించండి
- ఐరాస నుండి బహిష్కరించండి
- ఐరాస జనరల్ అసెంబ్లీ సమావేశాల్లో పాలస్తీనా అధ్యక్షుడు అబ్బాస్

ఐక్యరాజ్య సమితి : "పాలస్తీనా మా మాతృభూమి, మేం ఆ ప్రాంతాన్ని వీడి వెళ్ళం. వెళ్ళాల్సిన వారు ఎవరైనా వున్నారు అంటే, వారు దురాక్రమణకు పాల్పడినవారే." అని పాలస్తీనా అధ్యక్షుడు మహ్మద్ అబ్బాస్ స్పష్టం చేశారు. గురువారం ఆయన ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 79 వ వార్షిక సమావేశాల్లో ప్రసంగించారు. ఈ విషయంలో ఆయనకు పలు దేశాల నేతలు తమ మద్దతు పునరుద్ఘాటించారు. ఇజ్రాయిల్ పూర్తి స్థాయి యుద్ధానికి దిగుతూ పాలస్తీనియన్లను ఊచకోత కోస్తోందని ఆయన విమర్శించారు. గాజాలో అమాయకులైన పౌరులను చంపలేదని ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు అనడాన్ని ఆయన తోసిపుచ్చారు. అలా అయితే 15వేల మందికి పైగా చిన్నారులను పొట్టనబెట్టుకున్నారు, మరి వారెవరు? అని ప్రశ్నించారు. "ఈ నేరాలు ఆపండి, ఇప్పుడే ఆపాలి. మహిళలను, చిన్నారులను చంపడాన్ని మానాలి. ఊచకోతకు స్వస్తి పలకాలి. ఇజ్రాయిల్‌కు ఆయుధాలు పంపించడం ఆపాలి. ఇవన్నీ కొనసాగించడం ఇకపై కుదరదు. ఈనాడు మా ప్రజలకు జరుగుతున్నదానికి యావత్ ప్రపంచం బాధ్యత వహించాలి." అని అబ్బాస్ స్పష్టం చేశారు. ఇజ్రాయిల్‌పై ఆంక్షలు విధించాలని, ఐక్యరాజ్య సమితి నుండి బహిష్కరించాలని అబ్బాస్ అంతర్జాతీయ సమాజాన్ని కోరారు. ఈ ప్రపంచ సంస్థలో భాగస్వామి కావడానికి ఇజ్రాయిల్‌కు అర్హత లేదని అన్నారు. ఈ అంశంపై యుఎన్‌జిఎకు పిటిషన్‌ను అందచేయనున్నట్లు చెప్పారు. ప్రజాస్వామ్య దేశంగా చెప్పుకునే అమెరికా ఇప్పటికి మూడుసార్లు భద్రతా మండలిలో కాల్పుల విరమణ ముసాయిదా తీర్మానాలను అడ్డుకోవడం విచారకరమని అన్నారు. వీటో అధికారంతో తీర్మానాలను వీగిపోయేలా చేస్తూ, మరోపక్క ఇజ్రాయిల్‌కు ఆయుధాలు సరఫరా చేస్తూ అమెరికా, ఇజ్రాయిల్ చర్యలను సమర్థిస్తోందన్నారు.

ఆక్రమి వెస్ట్ బ్యాంక్‌లో ప్రస్తుతం ఆరులక్షల మందికి పైగా సెటిలర్లు వున్నారన్నారు. అంతర్జాతీయ న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలు అమలు కావాలని కోరుతున్నామన్నారు.

12 సూత్రాలతో దార్శనికత

గాజాలో ఇజ్రాయిల్ దాడులనంతర పరిస్థితులను చక్కదిద్దడానికి అబ్బాస్ 12 సూత్రాలను ప్రతిపాదించారు.

గాజాలో శాశ్వత కాల్పుల విరమణ, హింసకు పూర్తిగా స్వస్తి చెప్పడంతో పాటూ రెండు దేశాలు ఏర్పాటు పరిష్కారాన్ని అమలు చేసేందుకు ఏడాదిలోగా అంతర్జాతీయ శాంతి మహాసభను నిర్వహించాలని ప్రతిపాదించారు. అలాగే ఇరు దేశాల్లో ప్రజల రక్షణ కోసం అంతర్జాతీయ శాంతి పరిరక్షక బలగాలను ఏర్పాటు చేయాలన్నారు. తాము ప్రతిపాదించిన 12 సూత్రాలను అంతర్జాతీయ సమాజం సమీక్షించవచ్చని, అవసరమైతే సవరణలు చేయవచ్చని అబ్బాస్ సూచించారు.

పాలస్తీనాలో శాశ్వత శాంతిని పునరుద్ధరించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని గాంబియా అధ్యక్షుడు అడమా బారో కోరారు.

HDFC BANK
We understand your world
హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ లిమిటెడ్
హెడ్ ఆఫీస్ : హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ ప్యారెల్ (వెస్ట్), ముంబాయి, మహారాష్ట్ర-400013.
బ్రాంచ్ ఆఫీస్ : హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ లిమిటెడ్., 50-96-5, ప్లాట్ నెం.75, సీతమ్మధార, పాత ఎస్.బి.హెచ్ ఎదురుగా, విశాఖపట్నం-530013.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు) (రూల్ 8(1))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 ప్రకారం **హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్,** రిజిష్టర్డ్ కార్యాలయం బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబాయి-400013 మరియు కార్యాలయం / రీజనల్ కార్యాలయం **హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్,** # 50-96-5, ప్లాట్ నెం.175, సీతమ్మధార, పాత ఎస్.బి.హెచ్ ఎదురుగా, విశాఖపట్నం-530013, ఆంధ్రప్రదేశ్ ప్రాతినిధ్యం వహిస్తున్న అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క 3వ నిబంధనతో చదివే 13(12)వ విభాగము క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ డిమాండ్ నోటీసు ఇవ్వడమైనది. సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోపు నోటీసులో తెలిపిన ఋణం **తేది.30.04.2023 నాటికి రూ.1,03,88,957/- (అక్షరాల ఒక కోటి మూడు లక్షల ఎనభై ఎనిమిది వేల తొమ్మిది వందల యాభై ఏడు రూపాయలు మాత్రమే)** మరియు వడ్డీతో సహా చెల్లించమని కోరుతూ ఋణగ్రహీతలు : **1) మెస్సర్స్ రామయ్య గ్రోసరీ (ఋణగ్రహీత), ప్రాతినిధ్యం వహిస్తున్నవారు మేనేజింగ్ పార్ట్‌నర్ శ్రీమతి కరుటూరి శ్రీ లక్ష్మీ,** డోర్ నెం.17-11-11, కరుటూరి వీధి, రెవెన్యూ వార్డు నెం.6, తణుకు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534111. **2) శ్రీ కరుటూరి బులి రామయ్య చౌదరి (హామీదారు), తండ్రి. శ్రీ బద్రి నారాయణ,** డోర్ నెం.17-11-11, కరుటూరి వీధి, రెవెన్యూ వార్డు నెం.6, తణుకు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534111. **3) శ్రీ కరుటూరి బద్రి నారాయణ (హామీదారు), తండ్రి. శ్రీ కరుటూరి రామయ్య,** ఇ.నెం.10-8-2, ప్రగతి నగర్, తణుకు, ఆంధ్రప్రదేశ్-534111. **4) శ్రీమతి శ్రీ లక్ష్మి కరుటూరి (మేనేజింగ్ పార్ట్‌నర్), భర్త. కరుటూరి బద్రి నారాయణ,** డోర్ నెం.17-11-11, కరుటూరి వీధి, రెవెన్యూ వార్డు నెం.6, తణుకు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534111. **5) శ్రీ మొహమ్మద్ షాజార్ రహమాన్ (పార్ట్‌నర్), తండ్రి. మొహమ్మద్ అటుర్ రహమాన్,** ఫ్లాట్ నెం.301, శ్రీ సాయి విల్లా, మేడసాని వెంకయ్య వీధి, తాడిగడప, పెనమలూరు, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521137. **6) శ్రీ రవితేజ కరుటూరి (పార్ట్‌నర్), తండ్రి. కరుటూరి బద్రి నారాయణ,** డోర్ నెం. 17-11-11, కరుటూరి వీధి, రెవెన్యూ వార్డు నెం.6, తణుకు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534111. **7) శ్రీమతి దివ్య శ్రీ నర్పిన (పార్ట్‌నర్), భర్త. కరుటూరి బులి రామయ్య చౌదరి,** డోర్ నెం.17-11-11, కరుటూరి వీధి, రెవెన్యూ వార్డు నెం.6, తణుకు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534111 వారిని కోరుతూ **తేది.12.05.2024 న డిమాండ్ నోటీసు** జారీచేసినారు.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీత, హామీదారులు(లు) మరియు తనఖాదారు(లు) విఫలమైనందున సదరు రూల్స్ యొక్క రూల్ "8"తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన ఆస్తులను దిగువ సంతకందారు **హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ లిమిటెడ్.,** వారు **తేది.25.09.2024 న స్వాధీనం** చేసుకొన్నారని ఋణగ్రహీత, హామీదారులు(లు) మరియు తనఖాదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఈ ఆస్తులతో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలు జరిపిన పక్షంలో అవి **హెచ్.డి.ఎఫ్.సి.బ్యాంక్ లిమిటెడ్** యొక్క ఛార్జీకి పైన తెలిపిన బకాయి మొత్తానికి దానిపై వర్తించు భవిష్య వడ్డీతో సహా లోబడి ఉంటాయని ఋణగ్రహీత, హామీదారులు(లు) మరియు తనఖాదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

ఆస్తులను తిరిగి పొందుటకు మరియు గడువు లభ్యతపై ఋణగ్రహీత/హామీదారులు(లు)/తనఖాదారు(లు) సదరు చట్టంలోని సెక్షన్ 13లో సబ్ సెక్షన్ (8)లో నిబంధనలను గమనించగలరు.

స్థిరాస్తుల వివరాలు

ప॥గో॥ జిల్లా-534111, తణుకు మున్సిపాలిటీ & మండలం, తణుకు-వేమవరం, Ex.ఎమ్.ఎల్.ఎ చిట్టూరి బాపినీడు ఇంటి దగ్గర, కరుటూరి రామయ్య వీధి, వార్డు నెం.6 లోని ఆర్.ఎస్.నెం.26/1, డి.నెం.17-11-11 నందు విస్తీర్ణం 1993.77 చ॥అ॥లు లేదా 221.53 చ॥గ॥లులోని భూమి **శ్రీ కరుటూరి బద్రి నారాయణ గారి** పేరున ఉన్న ఆస్తి. **(దస్తావేజు నెం.2337/1999 తేది.09.07.1999, ఎస్.ఆర్.ఓ తణుకు) దస్తావేజు ప్రకారం హద్దులు : ఉత్తరం :** కరుటూరి వెంకటేశ్వర్లు యొక్క భూమి, **దక్షిణం :** నల్లా సుబ్బారావు యొక్క భూమి, **తూర్పు :** కరుటూరి వెంకటేశ్వర్లు యొక్క ఈ నెంబరులోని భూమి, **పడమర :** కరుటూరి వెంకట రత్తమ్మ యొక్క ఈ నెంబరులోని భూమి. **భౌతికంగా ప్రకారం హద్దులు : ఉత్తరం :** 40' వెడల్పు గల బి.టి.రోడ్డు - 39'.50, **దక్షిణం :** ఇతరుల స్థలం - 38'.70, **తూర్పు :** ఇతరుల స్థలం - 51'.00, **పడమర :** ప్లాట్ నెం.7, ఇతరుల స్థలం - 51'.00. అవుట్ స్థలం, **పడమర :** ప్లాట్ నెం.2, **పడమర :** రోడ్డు.

తేది : 25.09.2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్

భారత ప్రభుత్వం
సమాచార మంత్రిత్వశాఖ
టెలికమ్యూనికేషన్ శాఖ
సంచార్ భవన్, 20, అశోక రోడ్, న్యూ ఢిల్లీ-110 001

ది డిజిటల్ కమ్యూనికేషన్స్ కమిషన్, సమాచార మంత్రిత్వ మంత్రిత్వశాఖ, టెలికమ్యూనికేషన్ శాఖ లో మెంబర్ (టెక్నాలజీ) ఉద్యోగం కొరకు ప్రకటన

సమాచార మంత్రిత్వశాఖ, టెలికమ్యూనికేషన్స్ శాఖలో డిజిటల్ కమ్యూనికేషన్స్ కమిషన్ లో మెంబర్ (టెక్నాలజీ) యొక్క ఒక (1) ఉద్యోగం కొరకు, కేంద్ర ప్రభుత్వ లేదా రాష్ట్ర ప్రభుత్వ లేదా కేంద్ర పాలిత ప్రాంతం లేదా చట్టబద్ధ బాడీలు లేదా పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్ లేదా ఆటనామస్ బాడీలు లేదా గుర్తింపు పొందిన రిసర్చ్ ఇన్‌స్టిట్యూట్స్‌ల అధికారుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి, పే లెవల్ లో పే& అలవెన్సెస్- 17 పే మాట్రిక్స్‌లో (రూ.2,25,000/-). సమాచార మంత్రిత్వశాఖ, టెలికమ్యూనికేషన్స్ శాఖ, డిజిటల్ కమ్యూనికేషన్స్ కమిషన్, మెంబర్ (టెక్నాలజీ) గ్రూప్ 'ఎ' పోస్టు రిక్రూట్‌మెంట్ రూల్స్, 2024తో అనుసరించి నియామకం చేయబడుతుంది. అర్హత షరతులు, అవసరమైన విద్యార్హతలు, అనుభవం మరియు దరఖాస్తు ఫార్మేట్ కొరకు వెకెన్సీ మెమో క్రింద మా వెబ్‌సైట్ www.dot.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.

2. గత 10 సం॥ల వ్యవధిలో విజిలెన్స్ క్లియరెన్స్, ఇంటిగ్రిటీ సర్టిఫికేట్, మేజర్/మైనర్ చూపు నివేదికతోపాటు నిర్ణీత నమూనాలో దరఖాస్తులు మరియు గత 5(ఐదు) సం॥ల కొరకు అవసరమైన పూర్తి ఏసిఆర్/ఏపిఏఆర్ ను ఎంప్లాయిమెంట్ న్యూస్‌లో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 45 రోజుల్లోగా, సెక్రటరీ (టెలికం), డిపార్టుమెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్, రూమ్ నం.417, 4వ అంతస్తు, సంచాలన్ భవన్, 20 అశోక రోడ్, న్యూ ఢిల్లీ-110001 వారికి చేరుకొనునట్లుగా సదరు కాడెర్ కంట్రోలింగ్ అథారిటీస్ ద్వారా పంపవలెను. దీనికి అదనంగా, దరఖాస్తు కాపీని, సదరు ముగింపు తేదీకి ముందు చేరుకొనునట్లుగా ఇమెయిల్: sumish.82@gov.in ద్వారా పంపవలెను కూడా.

(సుమిష్)
భారత ప్రభుత్వకు సెక్రటరీ
డిపార్టుమెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్
రూమ్ నం.417, 4వ అంతస్తు,
సంచాలన్ భవన్, అశోకా రోడ్, న్యూఢిల్లీ-110001
టెలి నం.: 2303 6210
ఇ-మెయిల్: sumish.82@gov.in

cbc 06201/11/0010/2024

మీకోసం

ఫ్రిజ్ శుభ్రం చేయడానికి బైకార్బొనేట్ సోడా వాటర్‌ని ఉపయోగిస్తే చెడు వాసనలు పూర్తిగా పోతాయి.

జీవన సౌరభం

నిద్రలో వచ్చే కలలు ఎప్పుడూ నిజం కావు. ఏ కల కోసం నిద్ర వదులుకుంటామో అవే నిజమౌతాయి.

మాట్లాడే మాయా పెన్సిల్



చింటూ చాలా అల్లరి పిల్లవాడు. చదువులో తప్ప స్కూల్లో మిగతా అన్ని విషయాల్లో చురుగ్గా ఉండేవాడు. ఓ రోజు స్కూల్లో పరీక్షల టైం టేబుల్ ఇచ్చారు. చింటూకు గుండెలో రాయి పడింది. చదువుపై ఆసక్తి లేకపోవడంతో పరీక్షలు ఎలా రాయాలి? అన్న బెంగ పట్టుకుంది. పరీక్షలు బాగా రాయకపోతే నాన్న మందలిస్తారని భయం. 'ఈసారి ఎలాగైనా నాన్నతో దెబ్బలు తినకుండా పరీక్షలు రాయాలి' అనుకుంటూ శ్రద్ధగా చదవడం మొదలుపెట్టాడు. మరుసటి రోజు ఉదయాన్నే లేచి, పరీక్షలు రాయడానికి స్కూల్‌కి బయలు దేరాడు. స్కూల్‌కి వెళ్ళేదారిలో ఒక పుస్తకాల షాపులో పెన్సిల్ కొన్నాడు. దానిని పట్టుకుని స్కూల్‌కి వెళుతుండగా చేతిలో ఉన్న పెన్సిల్ 'హాయ్ చింటూ' అని పిలిచింది. చింటూ భయపడి పెన్సిల్ కింద పడేసాడు. 'భయపడకు చింటూ... నేను మాట్లాడే మాయా పెన్సిల్‌ని! నీ నేస్తాన్ని. నేను నీకు సహాయం చేయగలను. ఏం కావాలన్నా ఇవ్వగలను' అని పెన్సిల్ చెప్పింది. చింటూ సంతోషంగా పెన్సిల్‌ని చేతిలోకి తీసుకుని 'నిజంగా సహాయం చేయగలవా?' అని అడిగాడు. 'చెప్పు చింటూ నీకేం సహాయం కావాలి' అని అడిగింది పెన్సిల్.

'నాకు పరీక్షలంటే చాలా భయం. నేనేమీ చదవకుండానే పరీక్ష రాయడానికి వెళుతున్నాను. నాకు పరీక్షలు రాయడంలో సహాయం చేస్తావా?' అని అడిగాడు. అప్పుడు పెన్సిల్ 'తప్పకుండా చేస్తా' అని చెప్పింది. చింటూ సంతోషంతో స్కూల్‌కి చేరుకున్నాడు. పరీక్ష రోజు, చింటూ ప్రశ్న చదువుతుంటే, పెన్సిల్ జవాబులన్నీ రాసింది. ఎప్పుడూ లేనట్లుగా పరీక్ష బాగా రాశానని చింటూ చాలా సంతోషపడ్డాడు. స్కూల్ నుండి ఇంటికి వెళ్లి ఆరోజు రాత్రి, పెన్సిల్‌ని తన పక్కనే పెట్టుకుని పడుకున్నాడు.

ఉదయం కాగానే చింటూ వాళ్ళమ్మ వచ్చి నిద్రలేపింది. చింటూ బద్ధకంగా లేచి 'ఏంటమ్మా పరీక్ష అయిపోయింది కదా? అప్పుడే ఎందుకు లేపావు. కాసేపు పడుకుంటా' అని పడుకో బోతుంటే, వాళ్ళమ్మ 'పరీక్ష ఎప్పుడయింది? లేచి త్వరగా రెడీ అవు. ఈరోజే పరీక్ష ఉంది కదా!' అని చెప్పి వంటగదికి వెళ్ళింది. చింటూ కంగారుగా లేచి పక్కలో పెన్సిల్‌ని వెదికాడు. అది అక్కడ లేదు. పెన్సిల్ బాక్సుతెరిచి 'హాయ్ నేస్తమా' అని పిలిచాడు. పెన్సిల్ నుండి ఎటువంటి సమాధానం రాలేదు. మళ్ళీ పిలిచాడు అయినా ఎటువంటి జవాబు రాకపోవడంతో తనకి జరిగినదంతా కల అని అర్థమయింది. 'అయినా పరీక్ష రాయాలంటే బాగా చదివితే చాలు.. మాట్లాడే పెన్సిల్ అవసరం లేదు..' అని చిన్నగా నవ్వుకుంటూ స్కూల్‌కి బయల్దేరాడు.

– పుల్లట సంతోష్,
కవిటి, శ్రీకాకుళం జిల్లా,
89782 33949.

నేను గీసిన బొమ్మ

టి.శైలజ,
8వ తరగతి,
అరవింద హైస్కూలు,
కుంచనపల్లి, గుంటూరు.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

వినూత్నంగా.. వివిధ కళల సమాహారంగా ...

శాస్త్రీయ, జానపద నృత్యంతో చిందేశారు. సంప్రదాయ నృత్యంతో సొబగులు చూపారు. దేశభక్తి గీతాలతో ప్రేక్షకులు మురిసేలా చేశారు. సంప్రదాయ నృత్యాలతో పాటు వెస్టన్ డ్యాన్సులతో అదరగొట్టారు. పలు సినీ గీతాలకు చేసిన నృత్యాలు అందరితో స్టెప్పులేయించాయి. మధ్య మధ్యలో చేసిన స్కిట్లు కడుపుబ్బా నవ్వించాయి. ఎవ్వరికి వారే సరికొత్తగా కళాత్మకంగా తమ ప్రతిభతో సత్తా చాటారు. వివిధ వేషధారణలో సందేశాత్మకంగా నృత్యాలను చేస్తూ ఉర్రూతలూగించారు. దేశ విశిష్టతలు తెలియజేస్తూ దేశభక్తి గీతాలు ఆలపించారు. అభ్యుదయ గేయాలు ఆలోచింపజేశాయి. ఇదంతా విజయవాడ ఎంబి విజ్ఞానకేంద్రంలో జరిగిన దసరా సంబరాల సందడి!

యువతీ యువకుల్లో సృజనాత్మకతను పెంచి వారికి సమాజం పట్ల అవగాహన పెంపొందించే లక్ష్యంతో విజయవాడలోని మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె) ఆధ్వర్యంలో దసరా సాంస్కృతికోత్సవాలు కొనసాగుతున్నాయి. 'చెడును దునుమాడుదాం..మంచిని పెంచుదాం' అనే లక్ష్యంతో ఎంబివికె, స్టెప్ ఎ హెచ్ ఫర్ ఈక్వాలిటీ (సేఫ్), స్పృహాప్తి ఆర్గనైజేషన్, ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్, జన శిక్షణా సంస్థాన్, భారత మహిళా మండలి, ఇన్నర్ వీల్ –దివాస్ ఆధ్వర్యంలో ఈ సంబరాలు జరుగుతున్నాయి. దసరా సాంస్కృతిక ఉత్సవాల్లో భాగంగా పలు కళా ప్రదర్శనలు, శాస్త్రీయ జానపద నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

భిన్నత్వంలో ఏకత్వంతో అలరాలుతున్న దేశ ప్రజలను ఉన్నత స్థాయిలో నిలబెడుతోంది సాంస్కృతిక వైభవమే. ప్రాచీన కాలం నుంచి నేటికీ అదే వారసత్వాన్ని కొనసాగిస్తున్నాం. సమాజంలో అసమానతలు పోవాలంటే సమానత్వం సాధించాలి. అది అన్ని రంగాల్లో సాధించాల్సి వుంది. జన జీవనాడిని కదిపే, కదిలించే సాంస్కృతిక రంగంపైన కూడా ప్రభుత్వాలు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుర్తుచేస్తూ సాగుతున్న ఈ సంబరాలు ఆద్యంతం ఆకట్టుకుంటున్నాయి. జూనియర్స్ (7 నుంచి 10 తరగతులు), సీనియర్స్ (కాలేజీ విద్యార్థులు), సూపర్ సీనియర్స్ (యువతీ యువకులు, స్త్రీ, పురుషులు) కేటగిరీల్లో సాంస్కృతిక పోటీలు అత్యంత హృద్యంగా సాగాయి. మహిళల సమస్యలైన వివక్షత, సమానత్వం, వరకట్నం, హింస (లైంగిక వేధింపులు, అత్యాచారాలు, హత్యలు, అక్రమ రవాణా, అసభ్య, అశ్లీల సాహిత్యం, చిత్రాలు, పోర్నోగ్రఫీ), సాంఘిక సమస్యలైన అవినీతి, మాదక ద్రవ్యాలు, మద్యం, శాస్త్రీయ దృక్పథం కోసం మూఢ నమ్మకాలు, మూఢాచారాలను విడిచిపెట్టాలనీ, మతసామరస్యం, దేశ ఐక్యత, పర్యావరణం తదితర అంశాలపై యువతీ యువకులు చక్కటి ప్రతిభ కనబర్చారు.

సమానత్వ స్ఫూర్తితో ...

ప్రతిభ ఒక్కొక్కరిలో ఒక్కోలా ఉంటుంది. పాఠశాల, కళాశాలల్లోని విద్యార్థుల్లోని ప్రతిభను బాహ్య ప్రపంచానికి తెలియజేయటానికి దోహదపడేవి ఇలాంటి కళా ఉత్సవాలే.. ఇలాంటి వేడుకల్లో విద్యార్థినీ విద్యార్థులు చూపించే నైపుణ్యత, నటనా శైలీ అబ్బురమనాల్సిందే. సంప్రదాయ, వెస్టన్ డ్యాన్సలతోపాటుగా విచిత్ర వేషధారణ, కళా ప్రదర్శనలు, వ్యక్తిగత, సోలో పోటీలు వంటివాటితో పాటుగా కళలు ప్రదర్శిస్తూ విద్యార్థినీ విద్యార్థులు అతిథులతో శబాష్ అని పించుకుంటున్నారు. సంప్రదాయ వస్త్రధారణ ప్రదర్శనలు చేశారు. ప్రాచీన కూచిపూడి నృత్యాలు అలరిస్తున్నారు. ప్రతి అంశంలోనూ చక్కని అంగిక, వాచికాభినయాలు ప్రదర్శిస్తూ ప్రేక్షకులకు తన్మయత్వం కలిగేలా ప్రదర్శనలు ఇస్తుండటం అభినందనీయం. పల్లె జీవనం, సంస్కృతి, ఆహార, ఆచార వ్యవహారాలతోపాటుగా పండుగల సందర్భంగా పల్లె సీమల్లో కనిపించే కళారూపాల ప్రదర్శనలు ఆద్యంతం ఆకట్టుకుంటాయి. మహిషాసుర మర్దిని, భామాకలాపం, దశావతారం తదితర నృత్యాంశాలు ఆకట్టుకుంటున్నాయి. తమ హాస్యోక్తులతో ప్రేక్షకులను నవ్వించే అంశాలు కూడా అనేకం సాక్షాత్కరించాయి. సినిమాల్లో నాటి నుంచి నేటి వరకూ కొనసాగుతున్న ట్రెండ్స్‌పైనా పాటలు, కుర్రకారుని హుషారెత్తించే డ్యాన్సులు కొనసాగాయి.

ధూం..ధాంగా...

గురువారంనాడు ఉదయం కావూరి సత్యవతి 'మాలచ్చిమి' ఏకపాత్రాభినయం ఆసక్తిగా సాగింది. అనంతరం శాస్త్రీయ, వెస్టన్ డ్యాన్సులు, అభ్యుదయ, దేశభక్తి, జానపద పోటీలు జరిగాయి. శుక్రవారం ఉదయం మథర్ థెరిస్సా నర్సింగ్ కళాశాల విద్యార్థినుల ఓనం కళారూపం చూడముచ్చటగా సాగింది. కావూరి సత్యవతి బృందం ద్వారా 'వనితా వైభవం' సాహిత్యరూపకం, అనూహ్య నాయుడు నాట్యతరంగణి కూచికూడి కళాశాల నృత్యప్రదర్శనలు ఆసక్తిగా సాగాయి. లఘునాటికలు, స్పాట్ స్కిట్లు, వక్తృత్వ పోటీలు, వ్యక్తిగత పరిచయం, ముఖాభినయం, వ్యక్తిత్వ పోటీ, వాద ప్రతివాదన, వక్తృత్వం పోటీలు సాగాయి. ఈ ఉత్సవాలను ఎపి ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ పి ఉమామహేశ్వరి ప్రారంభించి మాట్లాడారు. దసరా సాంస్కృతికోత్సవాల నిర్వహణ కమిటీ సభ్యులు కె.స్వరూపరాణి, సిద్ధార్థ మహిళా కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ టి విజయలక్ష్మి మాట్లాడారు. సిద్ధార్థ ఫార్మశీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునీత, దసరా సాంస్కృతికోత్సవాల నిర్వహణ కమిటీ సభ్యులు, ప్రముఖ రచయిత్రి కావూరి సత్యవతి, కామేశ్వరి, ఎ పూర్ణిమ, పి.వాణి, ఉత్సవాల కమిటీ నిర్వాహకులు అరసవిల్లి సంధ్యారాణి, పి.విజయ తదితరులు పాల్గొన్నారు. సంస్కృతి, సంప్రదాయాలకు భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుర్తుచేశారు. విద్యార్థినీ విద్యార్థులు, యువతీ యువకులు ఇలా సాంస్కృతోత్సవాల్లో పాల్గొంటే సృజనాత్మకత పెరుగుతుందని అన్నారు.

– యడవల్లి శ్రీనివాసరావు

సమైక్య భావన పెంచేందుకు ...



పండుగల విశిష్టతలను, మన సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయాలన్న ఉద్దేశంతోనే ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నాం. పండుగల సమయాల్లో యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలనే థీమ్‌తో ఈ ఉత్సవాలను ఏటేటా నిర్వహిస్తున్నాం. సంక్రాంతి, దసరా, దీపావళి, వినాయక చవితి తదితర పండుగల సమయాల్లో సమైక్యత భావాన్ని పెంపొందించటానికి కృషిచేస్తున్నాం. మతతత్వానికి వ్యతిరేకంగా సర్వమత సమ్మేళనాలుగా పండుగల సమయాల్లో ఇలాంటి ఉత్సవాలు నిర్వహిస్తున్నాం.

–కె.స్వరూపారాణి, దసరా సాంస్కృతికోత్సవాల నిర్వహణ కమిటీ సభ్యులు (ఎంబివికె)
–జి.జ్యోత్స్న, సేఫ్ అధ్యక్షులు

పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా

- 15 రోజుల్లో పాలసీ
- పర్యాటక దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాశక్తి–అమరావతి బ్యూరో

కళాకారులను అభినందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి కందుల దుర్గేశ్

పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించి రాయితీలు అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. పరిశ్రమలకు కల్పించే అన్ని రాయితీలు టూరిజంలో కల్పిస్తామన్నారు. పర్యాటక పాలసీని 15 రోజుల్లో పూర్తిచేయాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ భవిష్యత్ పర్యాటక రంగానిదే అని అన్నారు. వ్యవసాయం తరువాత ఉపాధి ఎక్కువగా పర్యాటక రంగంలో ఉంటుందని, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం పొందవచ్చని చెప్పారు. రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి అయ్యేందుకు అనేక వనరులు ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో సముద్ర విమానాలను ప్రవేశపెడతామని, ప్రకాశం బ్యారేజ్ నుంచి శ్రీశైలం వంటి ప్రాంతాలకు ట్రిప్‌లు ఉంటాయని తెలిపారు. పర్యాటక రంగంపై మార్కెటింగ్ చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. బీచ్ టూరిజాన్ని అభివృద్ధి చేసి ఫెస్టివల్స్ ఏర్పాటు చేస్తే రాష్ట్రానికి ఆదాయం వస్తుందన్నారు. హోటళ్లు రాత్రి 12 గంటల వరకు తెరిచి ఉండేలా అనుమతి ఇస్తామని వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో వారసత్వంగా వచ్చిన అందమైన లోగిళ్లను అద్దెకిచ్చే పరిస్థితులు కల్పించి ఆదాయం వచ్చేలా చేస్తామన్నారు. పర్యాటకం ద్వారా ఉపాధి కల్పనలో కనీసం 20శాతం ఉద్యోగాలు కల్పించేలా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని చెప్పారు. పర్యాటక శాఖమంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల కృషితో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పారు. పర్యాటక అభివృద్ధి సంస్థ నూకసాని బాలాజీ, పర్యాటక శాఖ కార్యదర్శి వినయ్ చంద్, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్ రావు, వసంత కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 3 నుంచి దసరా సెలవులు

- నవంబర్ 14న మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్
- విద్యాశాఖ మంత్రి లోకేష్

ప్రజాశక్తి–అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని పాఠశాలలకు అక్టోబర్ 3 నుంచి దసరా సెలవులు ఇవ్వాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిర్ణయం తీసుకున్నారు. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం అక్టోబర్ 4 నుంచి ప్రారంభం కావాల్సిన సెలవులను ఒక రోజు ముందుగానే ప్రకటించారు. అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి సెలవు కూడా ఉంది. దీంతో రెండవ తేది నుండి వరుస సెలవులు రానున్నాయి. పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్యపై ఉండవల్లిలోని తన నివాసంలో శుక్రవారం విడివిడిగా సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, మెరుగైన ఫలితాల కోసం నవంబర్ 14న రాష్ట్రవ్యాప్తంగా మెగా పేరెంట్–టీచర్స్ సమావేశాలు నిర్వహించి ఫీడ్ బ్యాక్ తీసుకుంటామని లోకేష్ అన్నారు. వరదలు కారణంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించలేకపోయామని అన్నారు. నవంబర్ 11వ తేదిన జాతీయ విద్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పాఠశాల విద్య కోనశశిధర్, కమిషనర్ విజయరామరాజు, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ బి శ్రీనివాసరావు

వచ్చే ఏడాది ఇంటర్‌లో ఎన్‌సిఇఆర్‌టి బుక్స్

మరో సమీక్షలో వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎన్‌సిఇఆర్‌టి పాఠ్యపుస్తకాలను ప్రవేశపెట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఇంటర్ విద్యలో సమూల మార్పులు తీసుకురానున్నట్లు తెలిపారు. ఇంటర్ ప్రశ్నాపత్రాల్లో మార్పులు తీసుకురానున్నట్లు తెలిపారు. ప్రైవేట్ జూనియర్ కళాశాలలు అనుసరిస్తున్న విధానాలు, ప్రభుత్వ కళాశాలల పనితీరును అధికారులు వివరించారు. జెఈఈ, నీట్, ఈఎపిసెట్ వంటి పోటీ పరీక్షల శిక్షణ కోసం విద్యార్థులకు సామర్థ్య పరీక్షలు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృతికా శుక్లా తదితరులు పాల్గొన్నారు.

రూపాయి పతనం

- మార్కెట్లూ డీలా

ముంబయి : అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఒత్తిడికి గురి అవుతోంది. శుక్రవారం అమెరికా డాలర్‌తో రూపాయి మారకం విలువ నాలుగు పైసలు పతనమై 84.70 స్థాయికి దిగజారింది. అంతర్జాతీయంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, భారత మార్కెట్లలో నష్టాలు, అమెరికన్ కరెన్సీకి పెరిగిన డిమాండ్ తదితర పరిణామాలు రూపాయి విలువ తగ్గుదలకు కారణమయ్యాయి. భారతీయ ఈక్విటీ మార్కెట్ల పతనం, విదేశీ నిధులు తరలిపోవడం ప్రభావం చూపాయని ఫారెక్స్ వ్యాపారులు తెలిపారు. వారాంతంలో ఇంటర్ బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్‌లో రూపాయి విలువ 83.64 వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో గరిష్ఠ స్థాయి 83.62 నుంచి 83.71 కనిష్ఠ స్థాయిని తాకింది. రూపాయి విలువ పడిపోవడంతో దిగుమతులు భారం కావడంతో పాటు విదేశీ అప్పులపై అధికంగా చెల్లింపులు చేయాల్సి వస్తుంది. ఇది దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ఒత్తిడిని పెంచుతుంది.

ఈ ఏడాది 7 శాతం లోపు వృద్ధి

- సిఇఎ నాగేశ్వర్ అంచనా

న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024–25)లో భారత వృద్ధి రేటు 6.5–7 శాతం మధ్య చోటు చేసుకోవచ్చని కేంద్ర ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు (సిఇఎ) వి అనంత నాగేశ్వరన్ అన్నారు. శుక్రవారం ఆయన బెంగాల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (బిసిసిఐ) నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రపంచ పరిస్థితులను బట్టి పరిశీలిస్తే ఇది మెరుగైన వృద్ధి రేటేనని పేర్కొన్నారు. కరోనా అనంతరం ప్రపంచ వాణిజ్యం మందగించడంతో మధ్యకాలిక అనిశ్చితులను ఎదుర్కొంటుండగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ద్రవ్య విధానాల వల్ల ఆర్థిక వ్యవస్థ స్థిరపడిందన్నారు. దేశీయ ఆర్థిక మార్కెట్లు, బ్యాంకింగ్ వ్యవస్థ ఆరోగ్యంగా ఉన్నందున దేశ కరెంట్ ఖాతా బ్యాలెన్స్‌కు వచ్చిన ఇబ్బందేమీ లేదన్నారు.

పకడ్బందీగా నూతన అబ్కారీ పాలసీ

- ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనరు నిషాంత్ కుమార్

ప్రజాశక్తి–అమరావతి బ్యూరో

వచ్చే నెల నుంచి అమలులోకి రానున్న నూతన ఎక్సైజ్ పాలసీ అమలుకు రాష్ట్ర వ్యాప్తంగా అబ్కారీ శాఖ సంసిద్ధంగా ఉండాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ కమిషనరు నిషాంత్ కుమార్ ఆదేశించారు. ఇందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, యంత్రాంగాన్ని సిద్ధం చేసుకోవాలని సూచించారు. శుక్రవారం కమిషనరేట్ నుండి ఐఎంఎల్ డిపోలు, రిటైల్ అవుట్ లెట్ల బాధ్యులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రస్తుతమున్న దేశీయ తయారీ విదేశీ మద్యం డిపోలు, రిటైల్ అవుట్‌లెట్ల పనితీరును అడిగి తెలుసుకున్నారు. సమీక్షలో భాగంగా డిపోలు, ప్రభుత్వ రిటైల్ అవుట్‌లెట్లలో నిల్వలను ఎప్పటికప్పుడు అంచనా వేయాలని నిషాంత్ కుమార్ సూచించారు. ప్రభుత్వానికి నష్టం వచ్చే విధంగా షాపులను నిర్దేశించిన సమయానికంటే ముందుగా మూసివేయటాన్ని అంగీకరించబోమని, తప్పనిసరిగా సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు. ప్రతి షాపులోనూ తగినంత మేర నిల్వలు ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్లు తమ పరిధిలోని స్టేషన్‌లను సందర్శించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసులు, ప్రస్తుతం విచారణలో ఉన్న కేసులను పరిశీలించి నివేదించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సబార్డినేట్ కార్యాలయాల్లో త్రైమాసిక, అర్ధవార్షిక, వార్షిక తనిఖీలు నిర్వహించాలన్నారు. దిగువ స్థాయి సిబ్బందికి సంబంధించి అవసరమైన బదిలీలను నిర్వహించాలన్నారు. ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లు, పిఒఎస్ మెషిన్‌లు, నగదు భద్రతా బీరువాలు, రిఫ్రిజిరేటర్లు, ఇతర పరికరాలకు సంబంధించి జాబితాలు సిద్ధం చేయాలని, ఆయా ప్రాంతాల స్టేషన్ హౌస్ ఆఫీసర్లు ఈ విషయంలో బాధ్యత తీసుకోవాలని సూచించారు.

సెమీస్‌కు త్రీసా-గాయత్రి

క్వార్టర్స్‌లో ఓడిన శ్రీకాంత్

మకావు: మకావు బ్యాడ్మింటన్ టోర్నీ పురుషుల సింగిల్స్‌లో కిదాంబి శ్రీకాంత్ క్వార్టర్‌ఫైనల్లో ఓటమిపాలవ్వగా.. మహిళల డబుల్స్‌లో త్రీసా–గాయత్రి జంట సెమీస్‌కు చేరింది. శుక్రవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్లో కిదాంబి శ్రీకాంత్ 16–21, 12–21తో అంగస్ కెఎల్ ఎన్‌జి(హాంకాంగ్) చేతిలో వరుససెట్లలో ఓటమిపాలయ్యాడు. ఈ టోర్నమెంట్‌లో సింగిల్స్ విభాగంలో క్వార్టర్ ఫైనల్‌కు చేరిన ఏకైక షట్లర్ కిదాంబి శ్రీకాంత్ మాత్రమే. ఇక మహిళల డబుల్స్‌లో త్రీసా జోలీ–గాయత్రి గోపీచంద్ జంట సంచలనం నమోదు చేసింది. క్వార్టర్‌ఫైనల్లో వీరు 21–12, 21–17తో చైనీస్ తైపీకి చెందిన వై.హుసు–లిన్‌ల జంటను చిత్తుచేశారు. సెమీస్‌లో త్రీసా–గాయత్రి జంట చైనీస్ తైపీకే చెందిన హియాస్–హంగ్‌లతో తలపడనున్నారు.

బ్రాడ్‌మన్ రికార్డు సమం చేసిన కమిందు మెండీస్

గాలే: శ్రీలంక యువ బ్యాటర్ కమిందు మెండిస్(184) న్యూజిలాండ్‌పై రెండో టెస్ట్‌లోనూ సెంచరీ కొట్టి రికార్డు పుటల్లోకెక్కాడు. 147ఏళ్ల క్రికెట్ చరిత్రలో దిగ్గజాలకు సాధ్యంకాని ఓ రికార్డును తన పేర లిఖించుకున్నాడు. ఏడో స్థానంలో బ్యాటింగ్ వచ్చిన బ్యాటర్‌తో కలిసి రెండు ఇన్నింగ్స్‌ల్లో శతకాలు బాదిన తొలి క్రికెటర్‌గా చరిత్రపుటల్లోకెక్కాడు. అలాగే కేవలం 13 ఇన్నింగ్స్‌లోనే వెయ్యి పరుగులు కొట్టి వెటరన్ డాన్ బ్రాడ్‌మన్ రికార్డును సమం చేశాడు. ఈ క్రమంలో 1949 తర్వాత తక్కువ ఇన్నింగ్స్‌ల్లోనే ఈ ఘనత సొంతం చేసుకున్న క్రికెటర్‌గా కమిందు చరిత్ర సృష్టించాడు. ఈ ఏడాది ఐదో సెంచరీతో ఇంగ్లండ్ లెజెండ్ జో రూట్‌ను వెనక్కి నెట్టేశాడు. దీంతో రెండో టెస్టులో శ్రీలంక జట్టు తొలి ఇన్నింగ్స్‌ను 5వికెట్ల నష్టానికి 602పరుగుల వద్ద డిక్లేర్ చేసింది.

అదరగొట్టిన ఆకాశ్ దీప్

- తొలిరోజు ఆటకు వర్షం అడ్డంకి
- బంగ్లాదేశ్ 107/3

కాన్పూర్: బంగ్లాదేశ్‌తో ప్రారంభమైన రెండో, చివరి టెస్ట్‌లో మరోసారి పేసర్ ఆకాశ్‌దీప్ బౌలింగ్‌లో మెరిసాడు. తొలిరోజు కేవలం 35 ఓవర్లు మాత్రమే సాగిన ఆట.. వర్షంతో వల్ల ఆట నిలిచిపోయింది. టాస్ గెలిచిన కెప్టెన్ రోహిత్ శర్మ బౌలింగ్ ఎంచుకోగా.. బంగ్లాదేశ్ మూడు వికెట్ల నష్టానికి 107 పరుగులు చేసింది. మోమినుల్ హక్(40), ముష్ఫికర్ రహీమ్(6) క్రీజ్‌లో ఉన్నారు. భారత బౌలర్ ఆకాశ్ దీప్ రెండు వికెట్లతో సత్తా చాటగా.. తొలిటెస్ట్ స్టార్ అశ్విన్‌కు ఒక వికెట్ దక్కాయి. లంచ్ తర్వాత కూడా మరోసారి వర్షం వల్ల ఆటకు బ్రేక్‌పడింది. ఇక మధ్యాహ్నం తర్వాత ఆటకు వాతావరణం అనుకూలించకపోవడంతో.. తొలి రోజు ఆటను నిలిపివేశారు. బంగ్లా జట్టులో ఇస్లామ్(24), కెప్టెన్ నజ్ముల్(31) బ్యాటింగ్‌లో రాణించారు.

జైస్వాల్ సూపర్ క్యాచ్...

తొలి టెస్టులో అద్భుత క్యాచ్‌తో అలరించిన యువ ఆటగాడు యశస్వి జైస్వాల్.. రెండో టెస్టులోనూ మరో అద్భుతమైన క్యాచ్ అందుకున్నాడు. ఆకాశ్ దీప్ బౌలింగ్‌లో జాకిర్ ఇచ్చిన క్యాచ్‌ను స్లిప్స్‌లో ఉన్న జైస్వాల్ అద్భుతంగా పట్టేశాడు. టీవీ రిప్లేలో పలుమార్లు క్యాచ్‌ను పరిశీలించిన అంపైర్ ఆ నిర్ణయాన్ని వెల్లడించాల్సి వచ్చింది. ఆ బంతి నేరుగా జైస్వాల్ చేతుల్లో పడినట్లు తేలింది. దీంతో జాకిర్‌ను ఔట్‌గా ప్రకటించారు. ఓపెనర్ జాకిర్ 24 బంతులు ఎదుర్కొని ఖాతా తెరవకుండానే పెవిలియన్‌కు చేరాడు.

స్కోర్‌బోర్డు...

బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్: జాకిర్ హసన్ (సి)జైస్వాల్ (బి)ఆకాశ్‌దీప్ 0, షాద్మన్ ఇస్లామ్ (ఎల్‌బి)ఆకాశ్‌దీప్ 24, మోమినుల్ హక్ (బ్యాటింగ్) 40, నజ్ముల్ హొసైన్ (ఎల్‌బి)అశ్విన్ 31, ముష్ఫికర్ రహీమ్ (బ్యాటింగ్) 6, అదనం 6. (35 ఓవర్లలో 3వికెట్ల నష్టానికి) 107పరుగులు. **వికెట్ల పతనం:** 1/26, 2/29, 3/80 **బౌలింగ్:** బుమ్రా 9-4-19-0, సిరాజ్ 7-0-27-0, అశ్విన్ 9-0-22-1, ఆకాశ్ దీప్ 10-4-34-2.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68